


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :97 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ శనివారం- 28 - నవంబర్- 2025

## నయా భారత్‌' ఎవరికీ తలవంచదు

## ఉడుపిలో ప్రధాని మోదీ

- ఉడుపిలో మోదీ రోడ్ షో
- శ్రీ కృష్ణ మఠం సందర్శించిన ప్రధాని




2

ఢిల్లి : నయా భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, దేశ పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఉగ్రదాడుల తర్వాత, ఎలాంటి ప్రతీకారం తీర్చుకోకుండా నిర్లిప్తంగా ఉండేవని విమర్శించారు. "ఆపరేషన్? సుదర్శన్? చక్ర" దేశానికి 'భద్రత వలయాన్ని' అందిస్తుందని, ఎవరైనా శత్రువులు భారత్?పై దాడి చేయడానికి ప్రయత్నిస్తే, వారిని సర్వనాశనం చేస్తుందని అన్నారు. కర్ణాటకలోని ఉడిపిలో జరిగిన లక్ష కంఠ గీత పారాయణ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది ఎర్రకోట నుంచి చేసిన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో, ప్రధాని మోదీ 'సుదర్శన చక్ర మిషన్'?ను ప్రకటించారు. రానున్న దశాబ్దకాలంలో భారత జాతీయ భద్రతను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ మిషన్?ను ప్రారంభించామని స్పష్టం చేశారు. కాగా, ఉడిపిలో జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, "శ్రీకృష్ణుడు యుద్ధభూమిలో గీతా ప్రబోధం చేశాడు. శాంతి, సత్యాన్ని పునరుద్ధరించడానికి దుర్మార్గులైన శత్రువులను అంతం చేయడం ముఖ్యమని భగవద్గీత మనకు బోధిస్తుంది. ఇది జాతీయ భద్రత విధానానికి చెందిన సారాంశం. మనం వసుదైవ కుటుంబం అని నమ్ముతాం.

## గాలి కాలుష్యంపై మోదీ మౌనం ఎందుకు?'

## పార్లమెంట్‌లో చర్చకు రాహుల్ డిమాండ్



2

- గాలి కాలుష్యంపై పార్లమెంట్‌లో చర్చించాలని రాహుల్ గాంధీ డిమాండ్

ఢిల్లి : పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఢిల్లీ సహా దేశవ్యాప్తంగా పలు నగరాల్లో నెలకొన్న గాలి కాలుష్యంపై చర్చించాలని లోక్?సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. గాలి కాలుష్యంపై కేంద్రానికి ఎలాంటి అప్రమత్తత, ప్రణాళిక, జవాబుదారీతనం లేదని ఆరోపించారు. ఇలాంటి హెల్త్? ఎమర్జెన్సీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. డిసెంబర్? 1న పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కొంత మంది తల్లులతో మాట్లాడిన వీడియోను రాహుల్ గాంధీ ఎక్స్? వేదికగా పోస్ట్ చేశారు. "నేను కలిసిన ప్రతీ తల్లీ ఒకటే మాట చెబుతోంది.

## డిసెంబర్ 4న భారత్‌కు పుతిన్

# రెండు రోజులు ఇండియాలోనే!

- పుతిన్ భారత్ పర్యటన ఖరారు
- వచ్చే నెలలో హస్తినకు రష్యా అధ్యక్షుడు



ఢిల్లి : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన ఖరారు అయ్యింది. డిసెంబర్ 4, 5 తేదీల్లో పుతిన్ భారత్?లో పర్యటించనున్నట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పుతిన్ 23వ ఇండియారష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. పుతిన్ భారత పర్యటన రెండు దేశాల మధ్య ఉన్న ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేస్తుందని ఎంఈఏ పేర్కొంది. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అదనపు సుంకాలు అమలు చేస్తోన్న సమయంలో పుతిన్ రాక ప్రాధాన్యం సంతరించుకుంది.

### ఇరుదేశాల మధ్య పలు ఒప్పందాలు జరిగే అవకాశం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు ఆయన మన దేశంలో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మోదీ-పుతిన్ ద్వైపాక్షికంగా భేటీ కానున్నారు. ఆయన గౌరవార్థం భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. పుతిన్ పర్యటనలో భాగంగా ఇరుదేశాల మధ్య పలు ఒప్పందాలు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. రష్యా ఆర్థిక వ్యవస్థకు భవన నిర్మాణం, మిగతా..2లో

## నేటితో మెట్రోకు 8 ఏళ్లు..

## 80 కోట్ల మంది ప్రయాణం



- హైదరాబాద్ మెట్రో రైలు విజయవంతంగా ఏడేళ్లు పూర్తి
- ప్రయాణికుల్లో 51 శాతానికి పైగా ఉద్యోగులేనని సర్వేలో వెల్లడి
- రూ.43,848 కోట్లతో రెండో దశ విస్తరణకు ప్రభుత్వ ప్రణాళికలు

హైదరాబాద్: నగరవాసులకు వేగవంతమైన, సురక్షితమైన ప్రయాణాన్ని అందిస్తున్న హైదరాబాద్ మిగతా..2లో

## గ్రామ పంచాయతీ ఎన్నికలు..

# రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన ఖరారు

- డిసెంబర్ 1 నుంచి ఒక్కో జిల్లాలో ఒక్కోరోజు పర్యటించనున్న ముఖ్యమంత్రి
- డిసెంబర్ 1 నుంచి 6వ తేదీ వరకు ముఖ్యమంత్రి పర్యటన
- మక్తల్, కొత్తగూడెం, హుస్నాబాద్, నర్సంపేట, దేవరకొండలలో పర్యటన



వివరాలు 2లో..

హైదరాబాద్: తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన ఖరారైంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి ఆయన ఒక్కో రోజు ఒక్కో జిల్లాలో పర్యటించనున్నారు. డిసెంబర్ 1 నుంచి 6వ తేదీ వరకు ఆయన పర్యటన కొనసాగనుంది. డిసెంబర్ 1న మహబూబ్ నగర్ జిల్లాలోని మక్తల్, డిసెంబర్ 2న ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, డిసెంబర్ 3న కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్, డిసెంబర్ 4న ఆదిలాబాద్, డిసెంబర్ 5న నర్సంపేట, డిసెంబర్ 6న నల్గొండ జిల్లాలోని దేవరకొండ ప్రాంతాల్లో

## హైటెక్ సిటీతో పోటీపడే విధంగా

# రైల్వే స్టేషన్ అభివృద్ధి

- హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన కిషన్ రెడ్డి
- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వచ్చే ఏడాది పూర్తవుతాయని వెల్లడి
- నగరంలోని అన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని వెల్లడి



హైదరాబాద్: హైటెక్ సిటీతో పోటీపడే విధంగా రైల్వే స్టేషన్‌లను అభివృద్ధి చేస్తున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు ఆయన హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వచ్చే ఏడాది పూర్తవుతాయని వెల్లడించారు. హైదరాబాద్ నగరంలోని అన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. హైటెక్ సిటీతో పోటీ పడే విధంగా ఇక్కడి స్టేషన్‌ల నిర్మాణాలు ఉంటాయని ఆయన అన్నారు. రూ. 35 కోట్లతో రెండు విడతలుగా పనులు జరుగుతున్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. 2026 ఫిబ్రవరి లోపు తొలి విడత పూర్తవుతుందని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా 16 ప్రత్యేక రైళ్లను నగరంలో ఆపుతామని తెలిపారు.

## థాయ్‌లాండ్‌ను ముంచెత్తిన వరదలు... 145 మంది మృతి

- థాయ్‌లాండ్‌లో వరద విలయం
- సోంగ్‌ఖ్లా ప్రావిన్స్‌లో అత్యధికంగా 110 మంది మృతి
- 36 లక్షల మంది ప్రజలు ప్రభావితం
- భారీ వర్షాలతో మునిగిపోయిన హ్యాట్ యాయ్ నగరం



ఢిల్లి : దక్షిణ థాయ్‌లాండ్‌లో సంభవించిన తీవ్ర వరదలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ జల ప్రళయంలో మరణించిన వారి సంఖ్య 145కి చేరినట్లు అధికారులు శుక్రవారం వెల్లడించారు. అసోసియేటెడ్ ప్రెస్ కథనం ప్రకారం, కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా 12 దక్షిణ ప్రావిన్సుల్లోని 12 లక్షల కుటుంబాలకు చెందిన సుమారు 36 లక్షల మంది ప్రజలు తీవ్రంగా ప్రభావితమయ్యారు. వరద నీరు నెమ్మదిగా తగ్గుముఖం పడుతుండటంతో మిగతా..2లో

## కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్‌ను ఉపయోగించుకున్నారని ఆరోపణ

- ఉద్యమం సమయంలో కేసీఆర్ చేసిన దీక్ష ఒక నాటకమని విమర్శ
- విద్యార్థుల త్యాగాల వల్ల తెలంగాణ వచ్చిందన్న మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఉద్యమం సమయంలో కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్‌ను సొంత రాజకీయ ప్రయోజనాలకు వాడుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు దీక్షా దివస్ పేరుతో మరోసారి సెంటిమెంట్ రాజేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ చేసిన దీక్ష ఒక నాటకమని ఆయన విమర్శించారు. మూడు రోజులకే దీక్షను ముగించి కేసీఆర్ పలాయనం చిత్తగించారని, దీంతో విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. విద్యార్థుల నిరసనల కారణంగానే మిగతా..2లో

## గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేయాలని చూసిందన్న లోకేశ్



- 15 బ్యాంకులు, బీమా సంస్థల కార్యాలయాల శంకుస్థాపనపై మంత్రి హర్షం
- అమరావతిలో పనులు జెట్ స్పీడ్‌లో జరుగుతున్నాయని వ్యాఖ్య
- కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌పై ప్రశంసలు కురిపించిన లోకేశ్

అమరావతి : రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులు తిరిగి ఊపందుకున్నాయని, కూటమి ప్రభుత్వం మిగతా..2లో

## రైతులకు ఇబ్బందులు లేకుండా

# బ్యాంకులు బాధ్యత తీసుకోవాలి

- అమరావతిలో బ్యాంకులు, బీమా సంస్థల కార్యాలయాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసిన నిర్మలా సీతారామన్
- రైతులకు ఇబ్బందులు లేకుండా బ్యాంకులు బాధ్యత తీసుకోవాలని ఆదేశం




వివరాలు 2లో..

అమరావతి : దేశానికి పౌష్టికాహారం అందించే రైతులకు అంతకుమించి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే బాధ్యత బ్యాంకులపై ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అమరావతిలో బ్యాంకులు, బీమా సంస్థల కార్యాలయాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ అమరావతిలో ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పాటు చేసి సరిపెట్టకుండా రాజధాని నిర్మాణానికి భూములు త్యాగం చేసిన రైతులకు ఇబ్బందులు లేకుండా బ్యాంకులు బాధ్యత తీసుకోవాలని ఆమె దిశానిర్దేశం చేశారు. ఏడాదిన్నరలో ఏపీ ఫ్యూచరిస్టిక్ కేపిటల్ నగరం అవుతుందని ఆకాంక్షించారు. విభజిత ఆంధ్రప్రదేశ్?కు ఎంత వేగంగా సాయం చేయాలో చేయండి అని తనకు ప్రధాని నరేంద్ర మోడీ నిర్దేశించినట్లు

## పవన్ కల్యాణ్ రాజోలు పర్యటనలో

## అపరిచిత వ్యక్తి కదలికలు



- ★ పవన్ కల్యాణ్ రాజోలు పర్యటనలో కలకలం
- ★ ఆయన సమీపంలో అనుమానాస్పదంగా సంచరించిన వ్యక్తి
- ★ సదరు వ్యక్తి వైసీపీ కార్యకర్తగా గుర్తింపు
- ★ అతనిపై కోనసీమ ఎస్పీకి ఫిర్యాదు చేసిన డీసీఎం కార్యాలయం

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాజోలు పర్యటనలో భద్రతాపరమైన ఆందోళన మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

# థాయ్‌లాండ్‌ను ముంచెత్తిన వరదలు...
# 145 మంది మృతి

సహాయక చర్యలు ముమ్మరం చేసినట్లు విపత్తు నివారణ శాఖ తెలిపింది. ప్రభుత్వ అధికార ప్రతినిధి సిరిపాంగ్ అంగ్‌కాసాకుల్కియాట్ మాట్లాడుతూ... ఎనిమిది ప్రావిన్సుల్లో 145 మంది మరణించగా, ఒక్క సోంగ్‌ఖ్లా ప్రావిన్స్‌లోనే 110 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ముఖ్యంగా, ఆ ప్రాంతంలోని అతిపెద్ద నగరమైన హ్యాట్ యాయ్‌లో వరద తగ్గాక, శిథిలాల కింద చిక్కుకున్న మరిన్ని మృతదేహాలను సహాయక బృందాలు వెలికితీస్తున్నాయి. పరిస్థితి తీవ్రత దృష్ట్యా ప్రధాని అనుతిన్ చార్న్‌విరాకుల్ సోంగ్‌ఖ్లాలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఇది మునుపెన్నడూ చూడని విపత్తు అని ఆయన అభివర్ణించారు. స్థానిక ఆసుపత్రులపై భారం తగ్గించడానికి హ్యాట్ యాయ్ హాస్పిటల్ కోసం ప్రత్యేకంగా ఎనిమిది ఫీల్డ్ ఆసుపత్రులను ఏర్పాటు చేశారు. అత్యవసర వైద్యం అవసరమైన 20 మంది రోగులను గురువారం హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. హ్యాట్ యాయ్ జిల్లాలో ఏర్పాటు చేసిన 16 పునరావాస కేంద్రాలకు 16,000 మందికి పైగా ప్రజలను తరలించినట్లు అధికారులు తెలిపారు. గతవారం కేవలం మూడు రోజుల్లోనే హ్యాట్ యాయ్, దాని పరిసర ప్రాంతాల్లో 630 మిల్లీమీటర్ల (25 అంగుళాలు) రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. వరదల కారణంగా రోడ్లు కొట్టుకుపోవడం, విద్యుత్ స్తంభాలు నేలకూలడం, వాహనాలు ఒకదానిపై ఒకటి పేరుకుపోవడం వంటి దృశ్యాలు కనిపిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో విద్యుత్, నీటి సరఫరా, కమ్యూనికేషన్ వ్యవస్థలు పూర్తిగా స్తంభించాయి. ఒకప్పుడు మార్కెట్లు, స్ట్రీట్ ఫుడ్‌తో పర్యాటకులను ఆకర్షించే హ్యాట్ యాయ్ నగరం ఇప్పుడు పూర్తిగా బురదమయంగా మారింది. ఇళ్లు, వ్యాపార సముదాయాల్లో పేరుకుపోయిన బురదను, శిథిలాలను తొలగించేందుకు స్థానికులు శ్రమిస్తున్నారు.

## పవన్ కల్యాణ్ రాజోలు పర్యటనలో
# అపరిచిత వ్యక్తి కదలికలు

కలిగించే సంఘటన చోటుచేసుకుంది. ఈ నెల 26న ఆయన నియోజకవర్గంలో పర్యటిస్తున్న సమయంలో, ఓ అపరిచిత వ్యక్తి ఆయనకు అత్యంత సమీపంలో అనుమానాస్పదంగా సంచరించడం కలకలం రేపింది. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి కార్యాలయం తీవ్రంగా పరిగణించి, అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి, సమగ్ర విచారణ చేపట్టాలని కోరింది. వివరాల్లోకి వెళితే, నవంబర్ 26న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాజోలు నియోజకవర్గంలోని శంకరగుప్తం డ్రెయిన్ కారణంగా నష్టపోయిన కొబ్బరి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో, అధికారులతో ఆయన మాట్లాడుతున్న సమయంలో ఓ వ్యక్తి ఆయనకు చాలా దగ్గరగా ఉంటూ అనుమానాస్పదంగా తిరిగాడు. ఆ తర్వాత జరిగిన ఇతర కార్యక్రమాల్లోనూ అతని కదలికలు అసాధారణంగా ఉన్నట్లు భద్రతా సిబ్బంది గుర్తించారు. ఈ ఘటనపై ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం, సదరు వ్యక్తి రాజోలు నియోజకవర్గానికి చెందిన వైసీపీ కార్యకర్తగా తెలిసింది. అతని వ్యవహార శైలి, నిరంతరం ఉప ముఖ్యమంత్రికి సమీపంలోనే ఉండేందుకు ప్రయత్నించడం వంటి అంశాలు పలు అనుమానాలకు తావిచ్చాయి. దీంతో ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు వెంటనే స్పందించారు. ఈ విషయాన్ని కోనసీమ జిల్లా ఎస్పీకి అధికారికంగా తెలియజేశారు. ఆ వ్యక్తి కదలికలపైనా, అతనికి కార్యక్రమ పాస్ ఎలా లభించిందనే దానిపైనా తమకున్న సందేహాలను వివరించారు. ఉన్నత స్థాయి భద్రత ఉండే ఉప ముఖ్యమంత్రి కార్యక్రమానికి అతను ఎలా ప్రవేశించాడనే కోణంలో లోతైన విచారణ జరపాలని కోరారు. ఈ ఫిర్యాదుతో జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. సదరు వ్యక్తి ఎవరు, అతని నేపథ్యం ఏంటి, అతని ఉద్దేశం ఏమిటనే దానిపై విచారణ ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు.

## గత ప్రభుత్వం అమరావతిని
# నాశనం చేయాలని చూసిందన్న లోకేశ్

అధికారంలోకి వచ్చాక నిర్మాణాలు జెట్ స్పీడ్‌లో సాగుతున్నాయని ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శుక్రవారం అమరావతిలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో 15 బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. రూ.1334 కోట్ల పెట్టుబడితో ఈ సంస్థలు తమ కార్యాలయాలను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. "దేవతల రాజధాని అమరావతిని దెయ్యాలు విధ్వంసం చేయాలని చూశాయి. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడి ఈ ప్రాంతాన్ని నాశనం చేయాలని ప్రయత్నించారు" అని ఆయన ఆరోపించారు. ఒక్క వ్యక్తి కోసం రూ.450 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నారని విమర్శించారు. రైతులు మాత్రం 'ఒకే రాష్ట్రం–ఒకే రాజధాని' నినాదంతో పోరాడారని, ఎన్ని ఇబ్బందులు పెట్టినా 'జై అమరావతి' అంటూ ముందుకు సాగారని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన ఈ రాజధానిని ఆపడం ఎవరి ఇంట్లో లైట్ స్విచ్ కాదని లోకేశ్ వ్యాఖ్యానించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అందిస్తున్న సహకారానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆమె నిరాడంబరతకు హ్యాట్సాఫ్ చెబుతూ, మంగళగిరి చేనేత వస్త్రాలను ధరించి వాటికి ప్రచారం కల్పించారని ప్రశంసించారు. పోలవరం, అమరావతి నిర్మాణానికి నిధులు ఇవ్వడంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఆదుకోవడంలో విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రావడంలో ఆమె కీలక పాత్ర పోషించారని వివరించారు. రాజధానిలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఏర్పాటు చేయనున్న ఈ 'బ్యాంక్ స్ట్రీట్' నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆర్థిక లావాదేవీలు జరుగుతాయని లోకేశ్ తెలిపారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు..
# రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన ఖరారు

ఆయన పర్యటన సాగుతుంది. తెలంగాణలో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. ఎన్నికల కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం నెలకొంది. మూడు దఫాలుగా ఎన్నికలు జరగనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. మొదటి దశ నామినేషన్లు నవంబర్ 27న ప్రారంభం కాగా పోలింగ్ డిసెంబర్ 11వ తేదీన జరగనుంది. రెండవ దశ నామినేషన్లు నవంబర్ 30న, మూడవ దశ నామినేషన్లు డిసెంబర్ 3న ప్రారంభం కానుండగా, రెండో దశ పోలింగ్ డిసెంబర్ 14న, మూడో దశ పోలింగ్ 17న జరగనుంది.

## నేటితో మెట్రోకు 8 ఏళ్లు..
# 80 కోట్ల మంది ప్రయాణం

మెట్రో రైలు ఏడేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని నేటితో ఎనిమిదో సంవత్సరంలోకి అడుగుపెడుతోంది. ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెడుతూ, లక్షలాది మందిని గమ్యస్థానాలకు చేర్చడంలో కీలకపాత్ర పోషిస్తున్న మెట్రో, ఇప్పుడు రెండో దశ విస్తరణకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం నగరంలో 69.2 కిలోమీటర్ల మేర మూడు కారిడార్లలో మెట్రో సేవలు అందిస్తోంది. నిత్యం సుమారు 4.80 లక్షల మంది ప్రయాణిస్తుండగా, వీరిలో 51.5 శాతం మంది ఉద్యోగులే ఉన్నట్లు ఇటీవల నిర్వహించిన ఒక సర్వేలో తేలింది. త్వరగా గమ్యస్థానాలకు చేరుకునేందుకు 30.3 శాతం మంది, విద్యార్థులు 6.1 శాతం మంది మెట్రోను ఆశ్రయిస్తున్నారు. 2017 నవంబర్ 29న ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు సుమారు 80.21 కోట్ల మంది మెట్రోలో ప్రయాణించినట్లు అంచనా. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీ ఎక్కువగా ఉంటోంది. 2012లో పబ్లిక్–ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో రూ.14,132 కోట్ల వ్యయంతో మెట్రో ప్రాజెక్టును ప్రారంభించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రెండో దశ విస్తరణపై దృష్టి సారించింది. మొత్తం ఎనిమిది కారిడార్లలో 163 కిలోమీటర్ల మేర కొత్త లైన్లను రూ.43,848 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించాలని ప్రతిపాదించింది. ఇందుకు సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులు (డీపీఆర్) కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. 2026 మార్చి నాటికి వీటికి అనుమతులు లభించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. రెండో దశ పూర్తయితే మహానగర రవాణా వ్యవస్థలో మెట్రో మరింత కీలకం కానుంది.

## కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్‌ను
# ఉపయోగించుకున్నారని ఆరోపణ



కేసీఆర్ తన దీక్షను కొనసాగించారని ఆయన వివరించారు. కేవలం కేసీఆర్ వల్లే తెలంగాణ రాలేదని, విద్యార్థుల ఆందోళనలు, కాంగ్రెస్ పార్టీ కృషి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న పేదలు, విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీలు ఎంతోమంది ఆత్మార్పణం చేసుకున్నారని ఆయన అన్నారు. వారి త్యాగాల ఫలితంగా తెలంగాణ వస్తే, కేసీఆర్ కుటుంబం మాత్రం పదేళ్ల రాష్ట్రాన్ని దోచుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా బ్యాంకులు బాధ్యత తీసుకోవాలి

మొదటి పేజి తరువాయి

సీతారాం వెల్లడించారు. ఆహార భద్రత కోసం ఆలోచిస్తున్న ఆంధ్రప్రదేశ్?కు మౌలిక సదుపాయాలు కల్పించి సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. భవిష్యత్తు రాజధాని అమరావతి నిర్మాణం తన భుజాలపై మోస్తున్న సీఎం చంద్రబాబుని చూసి అంతా గర్వపడాలని నిర్మలా సీతారామన్ తెలిపారు. అనుకున్నట్లే అమరావతి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆస్ట్రో ఫిజిక్స్ వంటి అత్యాధునిక సైన్స్?ను అందిపుచ్చుకునే రాజధానిగా అమరావతి అవతరిస్తోందని ఆమె కొనియాడారు. ఐఐఏతో చేసుకున్న ఒప్పందం భవిష్యత్ రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దుతుందన్నారు. కుటుంబంలో 3, 4 తరాలు ఒకప్పుడు బెనారస్ వెళ్లి సైన్స్ చదవాల్సి వచ్చేదని గుర్తు చేశారు. శంకుస్థాపన కంటే ఎంఓయూలు ఆకట్టుకున్నాయి: ప్యూర్ సైన్స్ విషయంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్?తో ఎంఓయూ తనను చాలా ఇంప్రెస్ చేసిందన్నారు. భారతదేశంలో చాలా




ప్లానిటోరియంలు ఉన్నాయని కాని అమరావతిలో వచ్చేది రియల్ టైంలో కనిపిస్తుందని తెలిపారు. ఈ బ్యాంకుల శంకుస్థాపన కంటే ఎక్కువ ఈ ఎంఓయూ ఆకట్టుకుందని వెల్లడించారు. స్కూలు పిల్లలతో టూర్?కు టిబెట్ వెళ్తే అక్కడ ఉన్న బుద్దిస్ట్?లు నాగార్జునుడి రసాయనశాస్త్రం గురించి మాట్లాడుకుంటున్నారని ఇది ఏపీ సైన్స్ పరిజ్ఞానం సత్తా అని అన్నారు. పండ్లు, కూరగాయల హబ్?గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేదుకు బ్యాంకులు సహకరించాలని కేంద్రమంత్రి సూచించారు. ఆహార అనుబంధ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు బ్యాంకర్లు తోడ్పాటు ఇవ్వాలన్నారు. భూ త్యాగాలు చేసిన రైతులకు ఎలాంటి బ్యాంకింగ్ ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు కృషి చేయాలని సూచించారు. బ్యాంకుల ఏర్పాటు ద్వారా ఎన్నో సమస్యలు వేగంగా పరిష్కారం అయ్యే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లుగా బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. రాజధాని నిర్మాణం అంటే సామాన్యం కాదు: రాజధాని నిర్మాణ పనులు మళ్లీ ప్రారంభించడం ఒక యజ్ఞం లాంటిదని నిర్మలాసీతారామన్ అన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం నూతన రాజధాని నిర్మాణం అంటే సామాన్యం కాదని తెలిపారు. ఒకే చోట ప్రభుత్వరంగ బ్యాంకులు, బీమా కంపెనీలు ఉండటం చాలా అరుదు అని చెప్పారు. భవిష్యత్‌లో రాజధాని నిర్మాణమంటే అమరావతిని స్ఫూర్తిగా తీసుకుంటారని అన్నారు. రైతుల పంట రవాణాకు ప్రత్యేక రైళ్లు వెళ్తున్నాయని మహారాష్ట్ర నుంచి అరటికాయలు, తమిళనాడు నుంచి కొబ్బరి రవాణా అవుతున్నాయని తెలిపారు. కూరగాయలు, పండ్లకు ఏపీని హబ్‌గా చేసి, ఉత్పత్తుల రవాణాకు సీఎం ఆలోచిస్తున్నారని అందుకు బ్యాంకులు సహకరించాలని నిర్మలా సీతారామన్ సూచిచారు.

# నయా భారత్' ఎవరికీ తలవంచదు: ఉడుపిలో ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : నయా భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, దేశ పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఉగ్రదాడుల తర్వాత, ఎలాంటి ప్రతీకారం తీర్చుకోకుండా నిర్లిప్తంగా ఉండేవని విమర్శించారు. "ఆపరేషన్? సుదర్శన్? చక్ర" దేశానికి 'భద్రత వలయాన్ని' అందిస్తుందని, ఎవరైనా శత్రువులు భారత్?పై దాడి చేయడానికి ప్రయత్నిస్తే, వారిని సర్వనాశనం చేస్తుందని అన్నారు. కర్ణాటకలోని ఉడిపిలో జరిగిన లక్ష కంఠ గీత పారాయణ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది ఎర్రకోట నుంచి చేసిన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో, ప్రధాని మోదీ 'సుదర్శన చక్ర మిషన్'?ను ప్రకటించారు. రానున్న దశాబ్దకాలంలో భారత జాతీయ భద్రతను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ మిషన్?ను ప్రారంభించామని స్పష్టం చేశారు. కాగా, ఉడిపిలో జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, "శ్రీకృష్ణుడు యుద్ధభూమిలో గీతా ప్రబోధం చేశాడు. శాంతి, సత్యాన్ని పునరుద్ధరించడానికి దుర్మార్గులైన శత్రువులను అంతం చేయడం ముఖ్యమని భగవద్గీత మనకు బోధిస్తుంది. ఇది జాతీయ భద్రత విధానానికి చెందిన సారాంశం. మనం వసుదైవ కుటుంబం అని నమ్ముతాం. 'ధర్మో రక్షతి రక్షితః' అనే మంత్రాన్ని పఠిస్తాం. అందుకే ఎర్రకోట నుంచి మేము శ్రీకృష్ణుని సందేశంతో మిషన్ సుదర్శన చక్రను ప్రకటించాం. దీని ద్వారా శత్రువులు మన దేశంలో చొరబడకుండా భద్రతా వలయాన్ని నిర్మించాం. ఒకవేళ శత్రువు దాడి చేయడానికి ధైర్యం చేస్తే, మన సుదర్శన చక్రం వారిని నాశనం చేస్తుంది" అని అన్నారు. పాక్ ముష్కరులు పహల్గాం దాడి చేసిన తర్వాత, ప్రతీకారం తీర్చుకోవాలనే దృఢ సంకల్పంతో మన దేశం ఆపరేషన్? సిందూర్ చేపట్టిందని మోదీ పేర్కొన్నారు. "పహల్గాం ఉగ్రదాడిలో మన కర్ణాటకకు చెందిన సోదరులు, సోదరీమణులు బాధితులయ్యారు. మునుపటి ప్రభుత్వాలు ఉగ్రదాడుల తర్వాత ఎలాంటి ప్రతీకార దాడులు చేయలేదు. కానీ ఇది సరికొత్త భారతదేశం. శాంతిని ఎలా స్థాపించాలో, దానిని ఎలా కాపాడాలో మాకు తెలుసు. అందుకే మా ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దీనిని దేశం మొత్తం చూసింది" అని మోదీ పేర్కొన్నారు. పాక్? ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్?లోని పహల్గాంలోకి చొరబడి హిందూ పురుషులే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. ఈ ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మరణించారు. దీనితో భారత్? మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాక్?, పీవోకేల్లోని ఉగ్రస్థావరాను మట్టుబెట్టి, అనేక మంది ముష్కరులను హతమార్చిన విషయం



తెలిసిందే. ఇక, కర్ణాటకలో చేపట్టిన లక్ష కంఠ గీత పారాయణ కార్యక్రమంలో విద్యార్థులు, సాధువులు, పండితులు, వివిధ రంగాలకు చెందిన పౌరులు సహా లక్ష మందికి పైగా పాల్గొన్నారు. వీరందరూ భగవద్గీతను పారాయణం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కృష్ణమందిరి ముందున్న సువర్ణ తీర్థ మండపాన్ని ప్రారంభించారు. పవిత్రమైన కనకన కిండి (కిటికీ ) కోసం బంగారు కవచాన్ని అంకితం చేశారు. వాస్తవానికి ఈ కిటికీ ద్వారానే కనకదాసు నేరుగా శ్రీకృష్ణుని దివ్యదర్శనం చూశాడని భక్తులు నమ్మకం.

# గాలి కాలుష్యంపై మోదీ మౌనం ఎందుకు?'- పార్లమెంట్‌లో చర్చకు రాహుల్ డిమాండ్

మొదటి పేజి తరువాయి



మా పిల్లలు విషపూరిత గాలిని పీలుస్తూ పెరుగుతున్నారని బాధపడుతున్నారు. దీనిపై వారంతా అలసిపోయి భయపడుతున్నారు. పిల్లలు మన ముందే ఇబ్బందులకు గురవతున్నారు. అయినా ప్రధాని మోదీ ఎలా నిశబ్దంగా ఉండగలుగుతున్నారు? అసలు ప్రభుత్వం ఎందుకు అప్రమత్త, ప్రణాళిక, జవాబుదారీతనం చూపించడం లేదు? తక్షణమే గాలి కాలుష్యంపై సమగ్రంగా పార్లమెంట్?లో చర్చించాలి. ఈ హెల్త్ ఎమర్జెన్సీని కట్టడి చేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలి. మన పిల్లలకు ఎలాంటి సాకులు, అడ్డంకులు లేకుండా స్వచ్ఛమైన గాలి అందించాలి. ప్రతి ఒక్కరు గాలి కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నారు. ఢిల్లీలో ఉంటున్న నిరుపేద వ్యక్తి నుంచి ధనికుల వరకు అందరూ దీని బారిన పడుతున్నారు. నేను కూడా మీరు పీల్చే గాలినే పీలుస్తున్నాను. నా మేనకోడలు, మేనల్లుడు కూడా ఇదే గాలిని పీలుస్తూ పెరిగారు. దీని నుంచి మీరు తప్పించుకునేందుకు మరో మార్గం లేదు.ఢిల్లీలో కాలుష్యానికి దాని వల్ల ప్రయోజనం పొందే వారు ఉండడమే కారణం. సరిగ్గా చెప్పాలంటే వారు మీకంటే చాలా శక్తమంతమైనవారు. ఈ శక్తితో రాజకీయాలను ప్రభావితం చేస్తారు. ఢిల్లీలో కాలుష్యానికి 500 నుంచి 1000 పరిశ్రమలు కారణం అనుకుంటే వారందరికి రాజకీయ శక్తి అండగా ఉంది. అదే సాధారణ ప్రజలు వీటిని పట్టించుకోలేరు అదే సమస్య."

**రాహుల్ గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత**

గాలి కాలుష్యం కారణంగా దేశంలో ఐదేళ్ల లోపు వయసున్న పిల్లలు రోజూ 500 మంది మరణిస్తున్నారని రాహుల్ గాంధీతో సమావేశం సందర్భంగా ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఇంకా దీనిని హెల్త్? ఎమర్జెన్సీగా భావించడం లేదని ఆందోళన వ్యక్తం చేసారు. ఇంత జరుగుతున్నా ఇప్పటికీ కనీసం హెల్త్ అడ్వైజరీ కూడా కేంద్రం జారీ చేయలేదని మరో మహిళ ఆరోపించారు. ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంటుందని ఆమె ప్రశ్నించారు. ఇప్పుడు చర్యలు తీసుకోకపోతే వచ్చే 10 ఏళ్లలో ఇదో పెద్ద బాంబులా మారుతుందని అన్నారు. మరోవైపు పార్లమెంట్?లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు నవంబర్? 30న సాయంత్రం 5 గంటలకు కాంగ్రెస్? కీలక సమావేశాన్ని ఏర్పాటు చేయనుంది. 10 జన్?పథ్?లో ఉన్న సోనియా గాంధీ నివాసంలో ఈ సమావేశం జరగనుంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు శీతాకాల సమావేశాల వరకు జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు శనివారం వెల్లడించారు.

# డిసెంబర్ 4న భారత్‌కు పుతిన్- రెండు రోజులు ఇండియాలోనే!

మొదటి పేజి తరువాయి

ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్, జౌళి రంగాల్లో నిపుణుల కొరత ఏర్పడింది. ఈ క్రమంలో 70వేల మందికి పైగా భారతీయ కార్మికులు, నిపుణులకు రష్యాలో ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు రెండు దేశాలు ఒప్పందం కుదుర్చుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. "రష్యా అధ్యక్షుడు పుతిన్? భారత పర్యటన ఇరుదేశాలకు ముఖ్యమైంది. రష్యా- భారత్? సంబంధాలపై కీలకమైన వ్యూహాత్మక భాగస్వామ్యంతో పాటు రాజకీయ, వాణిజ్య, శాస్త్రసాంకేతిక, సాంస్కృతిక రంగాల అభివృద్ధిపై సమగ్రంపై చర్చించనున్నారు. ఇంకా వీటితో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యలపైన చర్చించనున్నారు. అన్ని కీలక అంశాలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బృందంతో పుతిన్? చర్చలు జరపనున్నారు."



**రష్యా అధికార మీడియా**

**2021 తర్వాత భారత్?కు ఇప్పుడే**

2021 తర్వాత పుతిన్ భారత్‌కు మళ్లీ ఇప్పుడే వస్తున్నారు. గతేడాది ప్రధాని మోదీ, పుతిన్ రెండుసార్లు భేటీ అయ్యారు. 2024 జులైలో ఇరుదేశాల శిఖరాగ్ర సమావేశంలో భాగంగా ప్రధాని మోదీ రష్యాకు వెళ్లారు. ఆ సందర్భంలో ప్రధాని మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోస్టల్' అందుకున్నారు. అదే ఏడాది అక్టోబర్‌లో బ్రిక్స్ సదస్సు సందర్భంగా రష్యాలోని కజాన్‌లో వీరిద్దరూ మరోసారి సమావేశమయ్యారు. ఇక, ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో పుతిన్–మోదీ భేటీ అయి పలు అంశాలపై చర్చించారు. అంతకుముందు కొద్ది రోజుల క్రితం జరిగిన షాంఘై సహకార సంస్థ దేశాధినేతల మండలి సమావేశంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ భేటీ అయ్యారు. అటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పుతిన్ సన్నిహితుడు నికోలాయ్ పాత్రుషేవ్ కూడా సమావేశమయ్యారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న వీరిద్దరూ ఇరుదేశాల ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసే మార్గాలపై ఆ సమయంలో చర్చించారు.

# ఆంధ్ర పాలకుల కథ- తెలంగాణ వ్యథ-18

ఆంధ రాష్ట్రంలో తెలంగాణను కలిపిన తర్వాత సుమారు పన్నెండేండ్ల పాటు సాగిన అన్యాయాలు, అక్రమాలు, అణచివేతలు, నిధుల దోపిడీల గురించి నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దృష్టికి తెలంగాణవాదులు తీసుకువెళ్లారు. కానీ, ఆమె పట్టించుకోకపోవడంతో, ఆ తర్వాతి సంవత్సరాల్లోనూ దోపిడీలు, అణచివేతలు, అన్యాయాలు నిరాటంకంగా కొనసాగాయి. 1969 నుంచి 2000 దాకా ఎంత నిధుల మళ్లింపు జరిగిందో, తర్వాత కాలంలో అంతకు రెట్టింపు జరిగింది. ప్రభుత్వ గణాంకాలే అందుకు సాక్ష్యం. హైదరాబాద్ ఆదాయం, ఈ నగరానికి పెట్టిన ఖర్చులను గమనిస్తే ఆంధ్ర పాలకులు ఈ సుందర నగరాన్ని ఎంత నిర్లక్ష్యం చేశారో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ నిధుల దోపిడీ గురించిన గణాంకాలను ఈ వ్యాసంలో పొందుపరిచాను. అవి చూస్తే, 2003–2007 మధ్యలో ఆంధ్రకు, రాయలసీమకు ఎన్ని కోట్ల రూపాయలను తరలించారో మనకు తెలుస్తుంది. నాలుగు సంవత్సరాల్లో దాదాపు రూ.30 వేల కోట్లకు పైగా దోపిడీ చేయగలిగిన రాజకీయ బకాసురులు యాభై రెండున్నరేండ్ల పాలనలో ఈ లెక్కన దాదాపు రూ.20 లక్షల కోట్ల తెలంగాణ నిధులు మాయం చేసి ఉంటారని అంచనా. ఆ రోజుల్లో తెలంగాణ, హైదరాబాద్ ఆదాయంలోంచి ఈ ప్రాంతంలో అప్పటికే మొదలుపెట్టిన ప్రాజెక్టులను పూర్తి చేసి ఉంటే, బహుశా ఈ రోజుకీ ఉమ్మడి రాష్ట్రం ఉండేదేమో! దురాశ దుఃఖమునకు చేటు! పైగా హైదరాబాద్‌ను తామే కట్టామని, ప్రపంచ పటంలో నిలిపామని గొంతు చించుకుంటూ, గుండెలు బాదుకునే వాళ్లకి ఈ లెక్కలు సరిపోతాయా నిజాలేమిటో గ్రహించడానికి? నిజానికి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్ కొలమానాల్లో భాష అనేది లేదు. భౌగోళిక, చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాలు, వాటి కంటే ముఖ్యంగా ఆర్థికాంశాలు కీలకమైనవి. 1953 నాటికి 120 కోట్ల రూపాయల వార్షికాదాయం ఉన్న తెలంగాణను 22 కోట్ల ఆదాయమున్న ఆంధ్ర రాష్ట్రంలో కలిపితే, తెలంగాణ ప్రాంతం ఆర్థిక దోపిడీకి గురవుతుందని ఊహించిన ఫజల్ అలీ ఈ సంపన్న రాష్ట్రాన్ని ప్రత్యేకంగానే ఉంచాలని, ఆంధ్రతో కలపవద్దని సిఫారసు చేశారు. ఆయన అనుమానాలే నిజమయ్యాయి. ఆవురావురుమంటున్న వాడు కంచంలోని అన్నమంతా తినేశాడు! ఇప్పుడు తెలుస్తోంది ఎవరి సొమ్ము ఎవరు మింగారో. నాలుగేండ్లలో ఆంధ్ర, రాయలసీమ ఆదాయం కేవలం రూ.17,270 కోట్లు, వారి ఖర్చు మాత్రం రూ.25,794 కోట్లు. హైదరాబాద్‌ను కలుపుకొని తెలంగాణ జిల్లాల ఆదాయం రూ.54,751 కోట్లు. అయితే, ఇక్కడ వెచ్చించిన ఖర్చు మాత్రం 27,059 కోట్లు. అంటే ఏటా సుమారు సగం తెలంగాణ నిధులు వలస పాలకుల దోపిడీకి గురయ్యాయి. నిజానికి తెలంగాణ జిల్లాల మీద ఖర్చు పెట్టామని ఆంధ్ర పాలకులు చూపించిన లెక్కల్లో కూడా నిజం లేదు. వారు అంత డబ్బు ఈ ప్రాంతానికి వెచ్చిస్తే అర్ధ శతాబ్దం పాటు మొత్తం 9 జిల్లాలు ఎందుకు వెనుకబడి ఉండిపోయాయి? ఈ ఆదాయం కాక, కేంద్ర నిధులు ఈ వెనుకబడ్డ జిల్లాల పేరు చెప్పి తెచ్చుకున్నవి కూడా ఆంధ్ర పాలకుల అక్రమ, అవినీతి సొమ్ముగా మారిపోయింది. వారి 58 ఏండ్ల పాలనలో ప్రతి సంవత్సరం కూడా రాష్ట్ర ఉమ్మడి ఆదాయంలో తెలంగాణ జిల్లాలు, హైదరాబాద్ కలిపి 75.95–76.72 శాతమైతే, ఆంధ్ర, రాయలసీమ వారి ఆదాయం 23.28–25.65 శాతం మాత్రమే ఉండింది. ఈ లెక్కలన్నీ ప్రభుత్వ అధికారిక గణాంకాలే! ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలి, వారు ఈ ఆరు దశాబ్దాల్లో ఎంత దోపిడీకి గురై, వెనుకవేయబడ్డారో! నిజానికి ఈ తరలించిన తెలంగాణ నిధులు ఆంధ్ర, రాయలసీమ సామాన్య జనాల అభివృద్ధికి ఉపయోగపడినా తెలంగాణ ప్రజలు సంతోషించేవారు. ఆంధ్ర ప్రాంతంలో ఇన్ని కోట్లతో ఒక చక్కటి నగరం, పరిశుభ్రత, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మించగలిగేవారు ఆంధ్ర పాలకులు. కానీ, వారికి ఆ ప్రాంతం మీద, అక్కడి సామాన్య ప్రజల మీద ఏ మాత్రం అభిమానం లేదనీ, పూర్తి స్వార్థపరత్వంతో వారిని నిర్లక్ష్యం చేశారనీ 1953 నుంచే రుజువైంది. ఈ నాటికీ బీహార్ ప్రజల లాగా ఆంధ్ర ప్రజలు హైదరాబాద్‌కు కూలీకి వస్తారంటే, ఆ నాయకులు సిగ్గుతో తలదించుకోవాలి. 11 సంవత్సరాల్లో తమ రాష్ట్రానికి ఒక చిన్న రాజధాని కట్టలేని దద్దమ్మలు వారి నాయకులు! పైగా 1591లో అన్ని హంగులతో నిర్మింపబడిన అద్భుత నగరం హైదరాబాద్ వారి వల్ల



అభివృద్ధి చెందిందని గప్పాలు కొడతారు. భూ కబ్జాలు చేసి వారి వ్యాపారాలు- స్కూళ్లు, కాలేజీలు, హోటళ్లు, హాస్పిటళ్లు స్థాపించుకొని స్థానికులను దోచుకున్నారు తప్ప హైదరాబాద్‌కు వారు అర్ధ శతాబ్ది పాలనలో ఒరగబెట్టిందేమీ లేదు. సంపద పోగేసుకొని, వనరులు దోచుకొని, హైదరాబాద్ ఆదాయంలో ఈ నగరం కోసం వెచ్చించిన ఖర్చు పైన టేబుల్‌లో చూశాం కదా! మరి, ఒక నగరాన్ని ఇంత అభివృద్ధి చేయగలిగిన సమర్థులైతే 1953లో కర్నూలును ఎందుకు రాజధానిగా మలచలేదు? 2014లో 29 పల్లెలలో 34 వేల ఎకరాల వ్యవసాయం నాశనం చేసి గొప్ప రాజధాని అమరావతిని నిర్మిస్తామని చెప్పిన మాటేమైంది? ఆ ప్రాంతం ఇంకా మీటర్ల లోతు నీళ్లల్లో ఎందుకు ఉంది? ఆంధ్ర ప్రజలారా, ఆలోచించండి. ఇంక తెలంగాణ నిధులు నిశ్శబ్దంగా ఆంధ్రకు తరలిపోయాయి కాబట్టి, సామాన్య జనాలకు వాటి గురించి తెలియలేదు. విద్యావంతులైన యువతకు గట్టిగా తగిలిన దెబ్బ ఉద్యోగాల విషయంలో. గుంటూరులో ఒక్క తమిళుడికి ఉద్యోగం ఇచ్చారన్న నెపంతో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం ప్రారంభించిన ఆంధ్ర నేతలు, తాము మాత్రం తెలంగాణలో వేల ఉద్యోగాల దోపిడీకి పాల్పడ్డారు. పరీక్షల నిర్వహణలోనూ, మార్కులు వేయడంలోనూ వివక్ష చూపించి, అత్యధిక ఉద్యోగాల్లో ఆంధ్ర వారిని నియమించారు. వారి నిరసనలను చూసి 1985లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 610 జీవో విడుదల చేసి గిర్‌గ్లానీ అనే ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఒక కమిషన్‌ను నియమించారు.

## కృష్ణ మండలంలోనీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్ ఎస్ ఐ ఎంపిడిఓ




**అక్షర విజేత కృష్ణ :** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తహసిల్దార్ శ్రీనివాసులు ఎస్ఐ నవీద్,ఇంచార్జి ఎంపీడీవో విజయలక్ష్మి కలిసి మండల పరిధిలోని గ్రామలలోనీ వివిధ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్రాథమిక సౌకర్యాలు, తాగునీరు, విద్యుత్, బ్యారికేడ్లు, మరుగుదొడ్లు, శానిటేషన్ వంటి ఏర్పాట్లను ఆయన సమీక్షించారు.అదే విధంగా, పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోవకుండా పోలీసు భద్రతా చర్యలు, చుట్టుపక్కల నిఘా, క్రమశిక్షణపై ప్రత్యేక సూచనలు చేశారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటిస్తూ, ప్రజలు భయపడకుండా, స్వేచ్ఛగా తమ ఓటును హక్కును వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేసింది అని తెలిపారు.

## భూక్యా హనుమా ను పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్





**అక్షర విజేత ఖమ్మం:-** కుసుమంచి మండలం లాల్ సింగ్ తండా గ్రామానికి చెందిన భూక్య హనుమ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఖమ్మం లోని ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఆసుపత్రి కి వెళ్లి వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ల ధ్వారా తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా డాక్టర్లని కోరిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, అలాగే వారికి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారీ, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కేసిరెడ్డి సురేష్ రెడ్డి, భద్ర చారీ పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా నర్సాపూర్ రాయరావు చెరువు



**అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి :** చుట్టుపచ్చటి కొండలు నడుమ గొలుసు కట్టు విధానంలో కాకతీయుల కాలంలో నిర్మించిన నర్సాపూర్ రాయరావు చెరువు పకృతి అందాలకు పెట్టింది పేరు. ఇది నాణనికి ఒకవైపు. మరోవైపు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని చెప్పొచ్చు. మందుబాబులకు మంచి వేదికగా మారింది. చెరువుకట్ట వెడల్పులో భాగంగా కట్టను వెడల్పు చేసిన తర్వాత పచ్చదనం, చెరువు కట్ట గట్టిదనం కోసం చెట్లను నాటడం జరిగింది. దీంతో పకృతిరమణీయత బాగానేఉన్నా అసాంఘికకార్యకలాపాలకు అడ్డంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. అంతేగాక ఇక్కడ ఎవరి పని వారిఅన్నట్టు ఉండటంతో మందుబాబులకు మంచి అడ్డంగా మారింది. ఇది ఇలా ఉండగా చెరువు ఎక్కువ లోతు ఉండటం అంతే విస్తీర్ణంతో ఉండడంతో కుటుంబ కలహాలతో, మరే ఇతరత్ర కారణాలతోనో జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్యలకు చేసుకోవడానికి కూడా ఇది ఒక స్పాట్ గా మారిందని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి కాదు. అలా ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకోవడానికి ప్రయత్నిస్తే స్థానిక పోలీసులు కూడా ఎంతోమందిని కాపాడి కౌన్సిలింగ్ ఇచ్చిన సంఘటనలు ఉన్నాయి. చెరువులో దూకి చనిపోయిన వారూ ఉన్నారు. అంతేగాక ఇటీవల కట్ట లోపలికి వెళ్ళే గేటు వద్దనే ఒక హత్య జరగడం కూడా తెలిసిందే. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు, పోలీసులు దృష్టి సారించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బహుజన వర్గాల అభ్యున్నత కోసం అహర్నిశకు కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నిర్వహించడం జరిగింది. భారతరత్న ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,పూలే ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధన కోసం కృషి చేయడం జరిగిందని గుర్తు చేశారు. మహనీయులు మన కోసం వారి జీవితాలను ఎస్సీ, ఎస్టీ, బీసీల బహుజనుల కోసం వారి కృషి చిరస్మరణీయం అని వారి 135 వ వర్ధంతి నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ముప్పిడి శంకర్,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు దూడపాక పున్నం, మండల నాయకులు రౌతు వెంకన్న, చిలువేరు ఉదయాకర్, ఇంజపెల్లి రవికుమార్, బండి శీను, మూల రఘు, చిలువేరు విద్యాసాగర్,బండి రంజిత్,జన్నె రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆద్యంతం... శ్రీరామ భక్తిమయం











### వేలాదిమంది భక్తులతో హెూరెత్తిన శ్రీరామ నామస్మరణ- గురు వందనం

### ధర్మం ఎక్కడ ఉంటుందో... భగవంతుడు అక్కడ ఉంటారు

### శ్రీరాముడు జగత్తుకు ఆదర్శప్రాయుడు

### శ్రీరాముడు ధర్మాన్ని- హనుమంతుడు గురు భక్తిని చాటారు

### గురువు అనేవారు మన జీవితాలకు దీప స్థంభం

### శ్రీరాముని నామములోనే నిత్య ఆనందం... ప్రతి ఒక్కరు శ్రీరామ నామస్మరణ చేయాలి

### సద్గురు స్వామి సమర్థమహారాజ్

**అక్షరవిజేత, పాపన్నపేట :** ఆద్యంతం...భక్తిమయంగా శ్రీరామ నామస్మరణ-గురు వందనం వేలాదిమంది భక్తులతో శ్రీరాం...జయరాం...జయజయరాం ...జైశ్రీరాం నినాదాలతో హెూరెత్తింది. పాపన్నపేట మండలపరిదిలోని కొత్త లింగాయపల్లిలో గురువారం రాత్రి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సభావేదికను వివిధ పుష్పాలతో విద్యుత్ కాంతులతో సుందరంగా అలంకరించారు. స్వామి సమర్త్ మహారాజ్ హంసవాహనంపై సభాస్థలికి చేరుకోగా భక్తుల హర్షద్వానాలతో ఘనస్వాగతం పలికారు. వివిధ ప్రాంతాలనుండి వేలాదిమంది హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి దుబ్బాక శ్రీశ్రీశ్రీ సద్గురు స్వామి సమర్థ మహారాజ్ హాజరై శ్రీరాముడు- హనుమాన్ భగవంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాదిమంది భక్తులు సద్గురు స్వామి సమర్థ మహారాజుకు పుష్పాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం సద్గురు స్వామి సమర్త్ మహరాజ్ భక్తులకు మార్గనిర్దేశనం చేస్తూ ప్రవచనాలు ఇస్తూ శ్రీరాముడు యావత్ జగత్తుకు ఆదర్శప్రాయుడని, ప్రతి ఒక్కరు శ్రీరామున్నీ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని, ప్రతి ఒక్కరూ శ్రీ రామనామస్మరణను స్మరించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, సమాజంలో తల్లిదండ్రిని మించిన దైవం లేదన్నారు. సమాజంలో గురువుల యొక్క స్థానం చాలా ఉన్నతమైనదని ప్రతి ఒక్కరు గురువులను గౌరవించాలని సూచించారు. ఎక్కడ ధర్మం ఉంటుందో అక్కడ భగవంతుడు ఉంటారని, వారు గురు స్వరూపులై ఈ నేల మీద ఉదయిస్తూనే ఉంటారన్నారు. అజ్ఞానమనే చీకటిని తొలి జ్ఞాన దీపమై సన్మార్గం వైపు నడిపిస్తూ ఉంటారని తెలిపారు. శ్రీరాముని నామములోనే నిత్య ఆనందం ఉంటుందన్నారు. శ్రీరాముడు ధర్మాన్ని, హనుమంతుడు గురు భక్తిని చాటారన్నారు. మన జీవితానికి గురువు దీపస్తంభం లాంటివారన్నారు. ప్రతి ఒక్కరు శ్రీరామనామస్మరణ చేస్తూ ప్రేమను పంచుతూ, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికి కోరికలు ఉంటాయని రాను రాను కోరికలు మంచి భక్తిగా రూపాంతరం చెందుతాయన్నారు. భక్తి మంచి మనస్సును ఇవ్వడం మొదలు పెడుతుందన్నారు. సమాజంలో మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, యావత్ సృష్టికి మూలం మహిళలు అని మహిళల య్నొక్క గొప్పతనాన్ని వివరించారు. జీవితం చాలా విలువైనదని ప్రతి ఒక్కరూ ప్రేమను పంచుతూ సంతోషంగా అందరితో కలిసి మెలిసి ఉండాలన్నారు. జీవితంలో తప్పు చేయనంతవరకు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదంటూ ముందుకు సాగాలని ఎప్పుడూ బయపడవద్దని, ఎప్పుడైతే భయపడుతున్నారో మరణం మీ వద్దకు వస్తుందన్నారు. నిత్యం శ్రీరామనామస్మరణ చేస్తూ గురువును పూజిస్తే సమస్యలు తీరి సకల శుభాలు కలుగుతాన్నారు. జయరాం... జయరాం... జయ జయ రాం, జైశ్రీరామ్ జైశ్రీరామ్ రాజారామ్, జయ జయ రామ జానకి రామ, శ్రీరామ్ జయరాం జయ జయ రాం, రామలక్ష్మణ జానకి- జై బోలో హనుమాన్ కి తదితర శ్రీరామ నామస్మరణలతో వేలాది భక్తుల నినాదాలలతో సభా ప్రాంగణం అంతా మారుమ్రోగింది. వేలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు విశాంత్ తదితరులు చర్యలు తీసుకున్నారు. పెద్దఎత్తున కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసిన నిర్వాహకులు విశాంత్ ను సద్గురు స్వామి సమర్త్ మహారాజ్ ప్రత్యేకంగా అభినందించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు స్వామి సమర్త్ మహారాజ్ ను దర్శించుకొని ఆశీస్సులు పొందారు.

# కేసీఆర్ ఉద్యమ పోరాటం-తరతరాలకి స్ఫూర్తి





### ఉద్యమానికి కొత్త దిశ ఇచ్చిన మహెూన్నత ఘట్టం - దీక్ష దివస్.

### తెలంగాణ ఆవిర్భావానికి స్ఫూర్తి మూలం %-% కేసీఆర్ దీక్ష దివస్

### తెలంగాణ బిల్లు కు తొలి ఓటు వేసే అదృష్టం నాకు దక్కింది - మాజీ ఎంపీ నామ.

**అక్షర విజేత ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన దీక్ష దివస్ ఉద్యమం ఈ తరం మాత్రమే కాదు, రాబోయే తరాలు కూడా స్మరించుకోవాల్సిన బాధ్యత ఉందని, ఉద్యమానికి కొత్త దిశ ఇచ్చిన మహెూన్నత ఘట్టం దీక్ష దివస్ అని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర సాధన ధ్యేయంతో ఆమరణ నిరాహార దీక్షకు దిగిన కేసీఆర్, "తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో" అంటూ నినాదంతో 29 నవంబర్ కేసీఆర్ చేపట్టిన దీక్ష దివస్, రాష్ట్ర ప్రజల కలల్ని నిజం చేసిన ప్రజా పోరాట దినంగా నిలిచిపోయిందన్నారు. దశాబ్దాలుగా అందని తెలంగాణ స్వప్నానికి కేసీఆర్ చూపిన అహింసాయుత పోరాట మార్గం తెలంగాణ రాష్ట్ర సాధన దిశగా అడుగులు వేసిందన్నారు. నిరాహార దీక్షతో కేసీఆర్ ప్రాణాలను పణంగా పెట్టి పోరాటాన్ని ముందుకు నడిపారనే విషయాన్ని ఆయన మరోసారి గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో రాత్రింబవళ్లు నాడు పోరాడిన తెలంగాణ విద్యార్థి లోకం, ఉద్యమకారులు, ఉద్యోగులు, అమరులు త్యాగాలు ఎన్నటికీ మరువలేమన్నారు. నేటి తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం, ప్రజల గౌరవ జీవనం అన్నీ ఉద్యమ ఫలితమేనని ఆయన అన్నారు. నేడు తెలంగాణను కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని, గతంలో ఎలా పోరాడామో నేడు కూడా అదే స్ఫూర్తి కొనసాగాలని ఆయన పిలుపునిచ్చారు. దీక్ష దినోత్సవం సందర్భంగా ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త ఉద్యమ చరిత్రను గుర్తుచేసుకుని, ప్రజల మధ్యకు వెళ్లి దీక్ష ప్రాముఖ్యతను వివరించాలని కోరారు. కేసీఆర్ స్ఫూర్తి, కేటీఆర్ నాయకత్వం, ఉద్యమ నాయకులు శ్రమ ఇవన్నీ కలిసి తెలంగాణను మరింత ముందుకు తీసుకెళ్తాయని నామ విశ్వాసం వ్యక్తం చేశారు. 15వ లోక్‌సభలో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినపుడు తాను ఎంపీగా ఉండి తెలంగాణ బిడ్డగా ఆ బిల్లు పై తొలి ఓటు వేసానన్నారు. దీక్ష దివస్ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జరిగే కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# 135వ వర్ధంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలేకు బహుజన నేతలు ఘననివాళి







**అక్షర విజేత ఖమ్మం:-** మహాత్మా జ్యోతిబా పూలే ఐడియాలజీ సొసైటీ ఆధ్వర్యంలో పూలే 135 వ వర్ధంతి కార్యక్రమ సభ, పూలే ప్రాంగణంలో మల్లెల లక్ష్మి పతి అధ్యక్షతన నిర్వహించడంజరిగినది, ఈ కార్యక్రమం లో పెళ్ళూరి విజయ కుమార్, సొసైటీ వ్యస్థాపక అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, బహుజన కులాల సమన్వయ కర్త, కొరిపల్లి శ్రీనివాస్, మాదిగ హక్కుల దండోరా, రాష్ట్ర అధ్యక్షులు, మంద వెంకటేశ్వర్లు మాదిగ, గుంతేటి వీరభద్రం సినియర్ దళిత నాయకులులింగాల రవికుమార్, అంబేద్కర్ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, పుచ్చకాయల వీరభద్రం బిసి సెల్ జిల్లా చైర్మన్, ప్రతిభా రెడ్డి మహిళా నాయకురాలు కాంగ్రెస్ పార్టీ, గజ్జెల్లి వెంకన్న ఆర్టీఏ డైరెక్టర్, ఖమ్మం గర్జన, దాసరి శ్రీనివాస్ మాలమహానాడు. జిల్లాఅధ్యక్షులు, మార్కం లింగయ్య గౌడ్,సద్దేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు బొట్ల సమ్మయ్య,పెరుగు వెంకట రమణ, బీసి నాయకులు పాల్గొని మాట్లాడుతూ. అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహత్మా జ్యోతిరావు పూలే గురించి తెలుసుకోవ డమంటే ఆధునిక భారతదేశ సామాజిక వ్యవస్థను తెలుసుకోవ డమే అని భారతదేశంలో మొట్టమొదటి అణగారిన వర్గాల ప్రజల కోసం పోరాడిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. నిచ్చెనమెట్లు వర్ణ కుల వ్యవస్థకు ప్రాణం పోసిన మనుస్మృతికి సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే అవిశ్రాంతంగా పోరాడిన మహనీయుడు జ్యోతి రావు పూలే మమతాను రాగాల మానవీయ సమాజ స్థాపన కోసం అహర్నిశలు కృషి చేసిన మహెూన్నత వ్యక్తి పూలే సైద్ధాంతిక, విద్యా రంగాల్లో ఉద్యమాలను నిర్మించడం వాటి కోసం సంస్థలను నెలకొల్పడం వంటివి జోతిరావు పూలే చేసిన కృషిని, ప్రభావాన్ని చాటిచెప్పేం దుకు 1888 మే 11న పూణేలో పెద్ద బహిరంగసభ జరిగింది. వేలాది మంది ప్రజల సమక్షంలో జోతిరావు పూలే మహాత్మ అనే బిరుదుతో సత్కారం పొందిన గొప్ప వ్యక్తి బాపు పొడుస్తున్న పొద్దుకు పరిచయం అవసరం లేదు. నడుస్తున్న కాలానికి వ్యాఖ్యానం అక్కర లేదు. కానీ వక్రీకరించబడ్డ చరిత్రకు పునర్ నిర్వచనం అవసరం. భారతదేశం లో ఆధిపత్య బ్రాహ్మణీయ విష సంస్కృతి వాస్తవాలను సమాధి చేసింది. అందుకే ఇతిహాసపు చీకటి కోణం అట్టడుగున పడి కన్పించని కథలన్నీ కావాలిప్పు డుమహాత్మ జ్యోతిరావు పూలేను తన గురువు అని బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రకటించిన విషయా న్నీ వెలుగులోకి రానీయలేదని అన్నారు. ఉద్దేశపూర్వకంగానే బడుగు జన మేధావుల గొప్పత నాన్నీ, నాయకుల విశిష్టతనూ, పోరాటయోధుల చరిత్రనూ కనుమరుగు చేసారని కట్టుకథలు చెప్తుంటారు. జ్యోతిరావు 1827 ఏప్రిల్ 11న పూణేలో జన్మించాడు. తల్లి చిమ్నాబాయి, తండ్రి గోవిందరావు. సమాజంలో సగభాగ మైన మహిళలు అభివృద్ధి చెంద కుండా సమాజం పురోగతి చెంద దని పూలే నమ్మాడు. అందుకే స్త్రీలు విద్యావంతులు కావాలని భావించాడు. ఇతరులకు ఆదర్శంగా ముందు తన భార్య సావిత్రిని చదివించాడు. సావిత్రిబాయిని 1846 -1847లో అహ్మదాబాద్‌లో టీచర్ ట్రైనిం గ్‌కు పంపించాడు. ఆమెతోపాటు ఫాతిమా షేక్ అనే ముస్లిం మహిళ కూడా శిక్షణ పొందిందని చదువుకునే హక్కులో అందరికీ సమానత్వం కల్పించాలని నాటి హంటర్ కమీషన్ కు వినతిపత్రం సమర్పించిన మహాత్మా పూలే. తన భార్య సావిత్రిబాయితో కలిసి 1848లో తొమ్మిది మందితో దేశంలోనే తొలి బాలికల పాఠశా లను ప్రారంభించారు. పూలే దంపతులు అనేక సంస్కరణలు చేపట్టి సామాజిక విప్లవానికి బాటలు వేసారు స్వేచ్ఛ, సమాన త్వం, ఐక్యమత్యం, మానవత్వం తో కూడిన సమసమాజాన్ని కాంక్షించాడు పూలే. శూద్రులను, అతిశూద్రులను భావదాస్యం నుంచి విముక్తుల్ని చేయాలని భావించాడు. ప్రగతిశీల భావజాల వ్యాప్తికోసం పూలే సాహిత్యాన్ని, పత్రికారంగాన్ని ఎంచుకున్నాడని గులాంగిరి తృతీయరత్న పౌరోహిత్యం బండారం సార్వజనిక సత్యధర్మం, సేద్యగాడి చెర్నకోల,హెచ్చరిక తదితర ఎన్నో గ్రంథాలు రాసి జ్యోతి రావు పూలే ప్రచురించడం జరిగిందని తెలియజేశారు. అంతేకాకుండా దీనబంధు అనే వారపత్రికను ప్రారంభించి కార్మికులు, కర్షకుల సమస్యలు, బీదల బాధలు, ఇతర సామాజిక సమస్యలెన్నో ఈ పత్రికలో అచ్చయ్యేవని సామాజిక ప్రజాస్వామ్యం సాధించటమే భారతదేశానికి ముఖ్యమని మహత్తర సందేశం ఇచ్చిన మహాత్మ జ్యోతిరావు పూలే తన గురువు అని భారత రాజ్యంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ ప్రకటించిన విషయాన్ని తెలిపారు. సమసమాజ స్థాపన కోసం నిరంతరం తపిస్తూ అనారోగ్యంతో పూలే 1890 నవంబర్ 28న మరణించాడు కుల వివక్షను ఎదిరించి బహుజనుల బతుకుల్లో వెలుగు రేఖలు ప్రసరింపజేసిన క్రాంతిజ్యోతి. వెట్టి బతుకుల్లో తొలిపొద్దు మహాత్మజ్యోతిరావు పూలే కు జోహార్లు అర్పించారు. భారతదేశ సామా జిక విప్లవోద్యమంలో, సంఘ సంస్కరణోద్యమంలో తన భర్తతో సమానంగా పోరాడిన సాహస వనిత సావిత్రిబాయికి కూడా ఈ సందర్భంగా జోహార్లు అర్పించారు. పూలే దంపతులకు ఘనంగా నివాళులు అర్పించి వారి ఆశయాలు సాధించేందుకు కృషి చేద్దామని కోరారు.ఈకార్యక్రమంలో జి.నరేందర్, విద్యావంతుల వేదికనాయకులు, లంకా వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ నాయకులు, కనకం జనార్ధన్ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, బొందయ్య,ఉపెందర్,కొమ్ము శేఖర్, పాగి వెంకన్న గాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువతలో పెరిగిన ఉత్సాహం

### వార్డు, సర్పంచ్ గా పోటీకి సిద్ధం అవుతున్న యువత
### ఎన్నిక ఏదైనా పోటీకి సై అంటున్న యువత
### గ్రామాల్లో మొదలైన దావత్ లు
### మద్దతు ఇవ్వాలంటూ సంఘాల తో చర్చలు




**అక్షరవిజేత,తరిగొప్పుల :** స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి యువత ముందుకు రావడానికి ఇటీవల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో పాటు, వారిలో సొంతంగా పెరిగిన రాజకీయ చైతన్యం కూడా ప్రధాన కారణం. నిబంధనల సడలింపు సానుకూలత ముఖ్యంగా, ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత మరియు కనీస వయస్సు 21కి తగ్గించే ప్రతిపాదన వంటివి కొత్తగా రాజకీయాల్లోకి రావాలనుకునే యువ ఆశావహులకు పెద్ద ఊతం ఇచ్చాయి. సామాజిక మాధ్యమాల ప్రభావం: సోషల్ మీడియాలో చురుకుగా ఉండే యువత, తమ ప్రాంత సమస్యలపై దృష్టి పెట్టడం ద్వారా ప్రజాభిమానం పొందడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది వారికి ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రేరణనిస్తోంది.

**ప్రజాసేవ వైపు మొగ్గు:**

ఉన్నత చదువులు చదివిన యువకులు కూడా, కేవలం ఉద్యోగాలు కాకుండా, తమ విద్య మరియు నైపుణ్యాలను ఉపయోగించి స్థానికంగా మార్పు తేవాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వస్తున్నారు. యువ ఆశావహుల వ్యూహాలు పోటీకి సిద్ధమవుతున్న యువకులు అనుసరిస్తున్న కొన్ని వ్యూహాలు:

**సమస్యలపై అవగాహన పెంచుకోవడం:**

తమ గ్రామం లేదా వార్డులోని తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వంటి ప్రాథమిక సమస్యలపై దృష్టి సారించి, వాటి పరిష్కారం కోసం ఇప్పటి నుంచే ప్రజలతో మమేకమవుతున్నారు. యువ ఓటర్లపై ఫోకస్: మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకోబోతున్న యువతను, అలాగే 18-35 ఏళ్ల వయస్సు గల ఓటర్లను ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రయత్నాలు చేస్తున్నారు.

**పార్టీ మద్దతు కోసం లాబీయింగ్:**

కొన్ని స్థానాలు పార్టీల మద్దతుతో జరుగుతాయి కాబట్టి, వారు అధికార లేదా ప్రధాన ప్రతిపక్ష పార్టీల యువజన విభాగాల ద్వారా టికెట్ కోసం నాయకులను సంప్రదిస్తున్నారు. వీపోటీ ఎక్కువగా ఉండే స్థానాలు ముఖ్యంగా ఈ స్థానాలకు యువత నుంచి పోటీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది గ్రామ పంచాయతీలు: సర్పంచ్ మరియు వార్డు సభ్యుల స్థానాలకు, ముఖ్యంగా జనరల్ కేటగిరీలో ఉన్న చోట్ల. మున్సిపల్ వార్డులు: పట్టణ ప్రాంతాల్లో, స్థానిక కార్పొరేటర్ లేదా మున్సిపల్ కౌన్సిలర్ పదవులకు యువత ఉత్సాహం స్థానిక పరిపాలనలో కొత్త ఆలోచనలు, వేగవంతమైన అభివృద్ధి మరియు జవాబుదారీతనాన్ని పెంచడానికి దోహదపడుతుంది. యువత రాజకీయ భాగస్వామ్యం ఎందుకు పెరుగుతోంది? యువత స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి ఉత్సాహం చూపడానికి కేవలం ప్రభుత్వ నిర్ణయాలే కాకుండా, లోతైన సామాజిక, ఆర్థిక కారణాలు కూడా ఉన్నాయి: సమస్యల పరిష్కారంలో నిరాశ నిరాసక్తతకు వ్యతిరేకంగా తమ ప్రాంత సమస్యలు పదే పదే ప్రస్తావించినా పరిష్కారం కాకపోవడం చూసి, 'మనం రంగంలోకి దిగితేనే మార్పు వస్తుంది' అనే ఆలోచన యువతలో బలంగా ఉంది.

**నాణ్యమైన నాయకత్వం కోసం అన్వేషణ:**

యువత తమ చుట్టూ ఉన్న పాతతరం నాయకుల పనితీరు పట్ల సంతృప్తి చెందకపోవడం, వారి కంటే మెరుగైన, అవినీతి రహిత పాలన అందించగలమనే విశ్వాసంతో ముందుకు వస్తున్నారు. ఉపాధి లేమి మరియు నిధులపై నియంత్రణ సొంత నిలదొక్కుకునే ప్రయత్నం డిగ్రీలు లేదా ఉన్నత విద్య చదివినప్పటికీ సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడంతో, స్థానిక రాజకీయ పదవులను ఒక ప్రత్యామ్నాయ కెరీర్‌గా చూస్తున్నారు.

**అభివృద్ధి నిధులపై పట్టు:**

స్థానిక సంస్థలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే అభివృద్ధి నిధులను (ముఖ్యంగా పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వంటి కార్యక్రమాల ద్వారా) సక్రమంగా వినియోగించి, తద్వారా తమకు రాజకీయంగా స్థిరత్వం లభిస్తుందని యువకులు భావిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం మరియు పారదర్శకత సమాచార వేగం సోషల్ మీడియా వేదికగా తమ పనిని, ప్రణాళికలను యువత త్వరగా ప్రజల్లోకి తీసుకెళ్లగలుగుతున్నారు. ఇది పాత తరానికి సాధ్యం కాని అంశం. జవాబుదారీతనం: యువత సాంకేతికతను ఉపయోగించి పాలనలో పారదర్శకత తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ పథకాలు, నిధుల వినియోగాన్ని మొబైల్ యాప్‌ల ద్వారా లేదా సోషల్ మీడియా ద్వారా పంచుకోవడం ద్వారా ప్రజలకు జవాబుదారీగా ఉండాలని చూస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో (మున్సిపాలిటీలు): ఐటీ, ఇంజనీరింగ్ నేపథ్యం ఉన్న యువకులు తమ వార్డుల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు (స్మార్ట్ డ్రైనేజీ, చెత్త నిర్వహణ) అందించడానికి ప్రయత్నిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో (గ్రామ పంచాయతీలు): చదువుకుని పట్టణాలకు వెళ్లిన యువకులు తిరిగి వచ్చి, తమ గ్రామాన్ని "ఆదర్శ గ్రామంగా" మార్చాలనే లక్ష్యంతో సర్పంచ్ లేదా ఉప సర్పంచ్‌గా పోటీ చేస్తున్నారు.

# ఎమ్మెల్యే జిఎంఆర్ అధ్వర్యంలో..





### కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ
### భక్తజన సంద్రంతో, అయ్యప్ప శరణుఘోషతో మారుమోగిన జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్
### భారీ సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు
### భక్త సంద్రంలో మునిచిన భజన గీతాలహరి

**పటాన్చెరు అక్షర విజేత :** స్వామియే శరణమయ్యప్ప.. హరి హరి వాసనే. శరణమయ్యప్ప అంటూ వేలాదిమంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ మార్మోగింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు అభ్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా.. దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయమానంగా తీర్చిదిద్దారు. శబరిమలై అయ్యప్ప స్వామి దేవాలయం నుండి వచ్చిన ప్రత్యేక పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పూజా కార్యక్రమాలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్విరామంగా కొనసాగాయి. ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వంగా సుందరంగా రంగురంగుల పువ్వులతో అలంకరించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం నిర్వహించారు. పదునెట్టంబడిపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వాముల పెటతుల్లి భక్తులను ఆకట్టుకుంది. అనంతరం పదునెట్టంబడిపై దీపాలు వెలిగించారు.సుమారు 10 వేల మంది భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.





# రిమ్స్ డైరెక్టర్ నీ తదితర సమస్యల పై వినతి పత్రమును అందజేశారు

### వెంటనే కొత్త టెండర్లను పిలిచి కార్మికులకు కనీసం 26 వేయిల వేతనాలు చెల్లించాలి.
### ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్.
### రిమ్స్ డైరెక్టర్ కు నోటీస్ ను అందిందిన సిర్ర దేవేందర్.





**అక్షర విజేత,ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా, ఏ ఐ టి యు సీ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్, అధ్యక్ష కార్యదర్శులు డోంగ్రే చందు, కన్నల లక్ష్మీ, ల ఆధ్వర్యంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ కి నోటీస్ ఇచ్చే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ ముఖ్యతిథి గా పాల్గొని, రిమ్స్ డైరెక్టర్ తో తమరి పరిధిలో పెండింగ్ లో ఉన్న, ఒక నెల వేతనం 4 నెలల పియాప్-ఈ ఎస్ ఐ, వెంటనే కార్మికుల ఖాతాలో రేపటి లోగ జమ చేసి, కార్మికులకు ఇబ్బందులు జరగకుండా, వచ్చే నెల 02 తారీకు లోపు ఐహెచ్ఎఫ్ఎంఎస్ ద్వారా కొత్త టెండార్లను పిలిచి రిమ్స్ మరియు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో పని చేస్తున్న, శానిటేషన్ పేసెంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులకు, రాష్ట్ర ప్రభుత్వం కనీసం 26వేయిల వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకొవలన్నారు. మీ ద్వారా ప్రభుత్వన్ని కోరుతున్నామన్నారు. అలాగే ఏ ఐ టి యు సీ గా గతంలో తమరికి ఇచ్చిన వినతిపత్రాల విదంగానే ఖాళీగా ఉన్న, లెగ్యులర్ ఆయా పోస్టులలో పేసెంట్ కేర్ కార్మికులకు ప్రమోషన్లు ఇచ్చి సీనియర్ శానిటేషన్ కార్మికులందరికి పేసెంట్ కేర్ ప్రమోషన్ లు ఇవ్వాలన్నరు. లేని పక్షంలో కార్మికులందరు వచ్చే నెల 02/12/2025 మంగళవారం నుండి రోజు ఒక గంట సెపు నిరసన కార్యక్రమం చేపట్టి, 05/12/2025 రోజు హైదరాబాద్ కోఠి లోని మెడికల్ మరియు హెల్త్ డిపార్ట్మెంట్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేస్తున్న కార్మికులందరు, విధులు బహిష్కరించి, పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టాడని సిద్దంగా ఉన్నారని తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో యూనియన్ రిమ్స్ బ్రాంచ్ అధ్యక్షా కార్యదర్శులు సంగీత, ఖాసీం, నాయకులు రాజేందర్ సింగ్, శ్రీను, పద్మ, కృపకర్, ఆరీఫ్, రాణి, అలీం, సైఫ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# ముంపు బాధితుల పునరవాస కోసం వినతి పత్రమును సమర్పించిన దేగమా గ్రామస్తులు





**అక్షర విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:** ఆదిలాబాద్ జిల్లా దేగామ గ్రామం బజార్ హత్నూర్ ప్రాజెక్టు అయిన కారణంగా ఈ గ్రామాన్ని పూర్తి ముంపు గ్రామంగా ప్రభుత్వం ప్రక టించింది.ఇదివరకు 75% ముంపు బాధితులకు పున రావాసం కల్పించినది. ఇంకా 25% ముంపు బాధితులు పునరావాసం కింద ఎటువంటి లబ్ది పొందలేదు.ఈ విషయం దేగామ ముంపు బాధితుల, పునరావాస కమిటీ ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు,తాజా మాజీ జడ్పీటీసీ మల్లెపూల నర్సయ్య అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సలహాల కమిటీ నాయకులు, మాజీ మంత్రి ఐన సముద్రాల వేణుగోపాల చారిని హైదరాబాద్లో కల్సి దేగామ ప్రాజెక్టు ముంపు బాధితుల సమస్యలు విన్నవించారు.ఆయన వెంటనే స్పందించి సంబంధిత, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ద్రుష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిశారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి దేగామ గ్రామ ముంపు బాధితులకు హామీ ఇస్తూ, వెంటనే చిన్న నీటి పారుదల శాఖ ద్వారా సర్వే వివరాలు, తదితరాలు తెలుసుకుని దేగామ గ్రామవాసులకు పూర్తి న్యాయం జరుగునట్లు శ్రద్ధ తీసుకుంటానని అన్నట్లు దేగామ పునరావాస బాధితుల సంఘం అధ్యక్షులు ఉయిక సుదర్శన్ చరవాణి ద్వారా అక్షర విజేత కు సమాచారం ఇచ్చారు.ఈ ప్రాజెక్టు 2000 సంవత్సరములో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో, పురుడు పోసుకుని ప్రాజెక్టు పూర్తి అయినది. కానీ ముంపు బాధితులకు ఇంకా పూర్తి న్యాయం జరుగలేదు. తెలంగాణ రాష్ట్రము వచ్చిన పిదప కొంతమందికి మాత్రమే లబ్ది చేకూరింది.మిగిలిన వారు దేగామకు వచ్చిన ప్రతీ నాయ కునికి వారి గోడు వెళ్ళబోసు కొన్నారు. అందులో భాగంగా చివరి అంకంగా ఇటీవల ముంపు బాధితులను రెవిన్యూ అధికారులు, పునరావాస కమిటి వారు కల్సి గుర్తించారు. ఆ పైళ్లు రెవిన్యూ అధికారులు ప్రభుత్వముకు నివేదిక ద్వారా తెల్పినప్పటికి ఇంకా పున రావాసం తాలూకు నిదులు కోసం ఆ గ్రామస్తులు ఎదురు చూస్తున్నారు.ఈ కార్యక్రమం లో ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు మల్లెపూల నర్సయ్య,దేగాం పునరావాస బాధితుల సంఘం అధ్యక్షులు ఉయిక సుదర్శన్, సభ్యులు మల్లెపూల విజయ్,కానిందే కేశవ్, పాముల లక్ష్మన్,భగత్ ఉద్దవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



**అక్షర విజేత, తాండూరు :** గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. తాండూర్ నియోజకవర్గంలో శుక్రవారం పెద్దేముల్, యాలాల్ మండలాల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ నామినేషన్ల కు సంబంధించి ప్రక్రియను క్లస్టర్ల వారిగా కేంద్రాలను పరిశీలించారు. పెద్దేముల్ మండలం మన్సాన్ పల్లి, మంబాపూర్, కందనెల్లి క్లస్టర్ లలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా యాలాల్ మండలం కోకట్ క్లస్టర్ లో నామినేషన్ల ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. అవసరానికి అనుగుణంగా సిబ్బందిని పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని ఆయన తెలిపారు. నామినేషన్ల ఫారాలను స్పష్టంగా చూసి వాటిల్లో ఏవైనా తప్పులు వుంటే సరిచేసుకునే విధంగా అభ్యర్థులకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలో పోటీ చేసే అభ్యర్థలకు వ్యయాలకు సంబంధించి బ్యాంకు ఖాతలు ఉండాలని ఆయన సూచించారు. సర్పంచ్, వార్డు మెంబర్లు నిబంధనలకు అనుగుణంగానే ఖర్చులు పెట్టాలనే విషయము అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని ఆయన అధికారులకు సూచించారు. నామినషన్ల కేంద్రాల పరిశీలనలో ఎంపీడీఓలు రతన్ సింగ్, శ్రీనిజ, రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బి ఆర్ ఎస్ లోకి భారీ చేరికలు

### కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన డాక్టర్ మెతుకు ఆనంద్







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మండలం పుల్మద్ది గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ బాలమణి, భాగ్యమ్మ, గొల్ల లక్ష్మి, వీరమణి, శ్రీవాణి, శ్రీలత, గొల్ల పాపయ్య, గొల్ల శ్రీనివాస్, ఎర్రోళ్ల బీరయ్య, తూర్పు రవీందర్, గోపాల్, తూర్పు పాపయ్య, జి.మల్లేశం, పి. శ్రీనివాస్, జి.రాజు జి. నరేష్ లు కాంగ్రెస్ పార్టీని వీడి వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు డాక్టర్ మెతుకు ఆనంద్ వారికి గులాబీ కండువా కప్పి బి ఆర్ ఎస్ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు గయాజ్, మాజీ సర్పంచ్ మాధవ రెడ్డి, నాయకులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలపై ప్రజలకు అవగాహన: ఏసీపీ రూరల్

### ముదిగొండ పోలీస్ స్టేషన్





**అక్షర విజేత ముదిగొండ :** గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా పోలీసులకు సహకరించాలని ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ముదిగొండ గ్రామ ప్రజలతో మమేకమై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ అండగా ఉంటుందని, ప్రజా రక్షణ, భద్రత పోలీసుల లక్ష్యమని అన్నారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు.

# ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలి



**అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి:** ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ నరసింహారెడ్డి, శ్రీపాద ట్రస్ట్ ఫౌండర్ శ్రీధర్ గుప్తా, శివంపేట ఎంఈఓ బుచ్చా నాయక్ లు అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని లైన్స్ క్లబ్ భవనంలో జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించగా ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా ప్రముఖ డాక్టర్ నరసింహారెడ్డి, శ్రీపాద ట్రస్ట్ ఫౌండర్ శ్రీధర్ గుప్తా, ఎంఈఓ బుచ్చా నాయక్ లు హాజరై చెకుముకి టాలెంట్ టెస్టుల ప్రశ్న పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరగతి గదిలో నేర్చుకున్న జ్ఞానాన్ని నిజజీవితంలో అన్నారు. ప్రతి విద్యార్థి ఒక సంస్థ కోసం పనిచేస్తున్న ఉద్యోగులుగా కాకుండా స్వయంగా సంస్థలు ఏర్పాటు చేసి పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మోహన్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవుల లు మాట్లాడుతూ మండల స్థాయిలో రాణించిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో చెకుముకి పోటీలు నిర్వహించడం జరిగిందనీ ఇందులో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక కన్వీనర్ చంద్రశేఖర్, రమేష్, రాజు, కిరణ్, కుమార్ శ్రీనివాస్, యోగి తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ కేంద్రం

### సందర్శించిన షాద్ నగర్ ఆర్డీవో సరిత.



**అక్షర విజేత షాద్నగర్ :** పంచాయతీ ఎన్నికలలో బాగంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ శివారులోని 44వ నెంబర్ జాతీయ రహదారిపై రాయికల్ టోల్ ప్లాజా వద్ద ప్రభుత్వం వాహనాల తనిఖీ కేంద్రాన్ని (ఎస్.ఎస్.టి) ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం వాహనాలు అతనికి కేంద్రాన్ని స్థానిక ఆర్డిఓ సరిత పరిశీలించారు. ఆమె వెంట స్థానిక తహసిల్దార్ నాగయ్య తదితరులు ఉన్నారు. అదే విదంగా రాయికల్ గ్రామంలో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలన చేయడం జరిగింది..

# అక్షరం విలువ చాటిన అరుణ కాంతి పూలే

బిసి జనసేన ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి..

ఘన నివాళులు అర్పించిన నాయకులు



**అక్షర విజేత షాద్నగర్ :** అక్షర కాంతిని నిరుపేదలకు చేరువచేసి దాని విలువను ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి జ్యోతి రావు పూలే అని బీసీ జనసేన జాతీయ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖరప్ప అన్నారు. బీసీ జనసేన ఆధ్వర్యంలో శుక్రవారం జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని మండల పరిషత్ ముందు గల ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే దంపతుల కారణంగానే అణగారిన వర్గాలు అక్షరాల వైపు కదిలారని, ప్రభుత్వం కూడా ఈ చైతన్యంతోనే ప్రభుత్వ పాఠశాలలను స్థాపించిందని పేర్కొన్నారు. ఆయన బీసీలకు ఆదర్శమని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జనసేన అధ్యక్షులు జక్కుల జలజ, స్రవంతి రాజ్, అరుణ గౌడ్, రాములు, జూపల్లి చంద్రశేఖర్, చందూలాల్ జమాల్పూర్, భాగ్యలక్ష్మి, గడ్డమీది రమేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# బండరావిపాకుల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మిద్దె రాములు అలియాస్ స్వామి

మహాత్మ జ్యోతిరావు పూలే మహానీయుడు ఆశయ సాధన తో

వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి సహకారంతో నామినేషన్ దాఖలు



**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లిబీ :** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని బండరాయిపాకుల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మిద్దె రాములు అలియాస్ స్వామి నాగపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆర్ఐకి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి ఆశయ సాధన తో అలాగే వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి సహకారంతో నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మిద్దె వీరస్వామి, గోవర్ధన్ రెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జనరల్ స్థానాల్లో బీసీల అభ్యర్థులకు ఎంతమందికి మద్దతు

ఎమ్మెల్యే ప్రకటించాలి

జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్





**అక్షర విజేత, తాండూరు :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీ అభ్యర్థులకు ఎంతమందికి మద్దతు ఇస్తున్నారో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు బహిరంగ ప్రకటన చేయాలని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు, తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాజ్ కుమార్ ఓ ప్రకటన విడుదల లో కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్లు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, రాజ్యాంగపరంగా అది అమలు కానప్పుడు పార్టీ పరంగా అయినా 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న మాటకు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. బీసీలు జనరల్ స్థానాల్లో పోటీ చేయాలని, తెలంగాణలో బీసీ వాదం బలంగా ఉన్నందున గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీ శ్రేణులు విస్తృతంగా పోటీకి దిగాలని ఆయన సూచించారు. అవసరమైతే జనరల్ స్థానాల్లో బీసీ అభ్యర్థులు పోటీ చేస్తే రాష్ట్ర బీసీ జేఏసీ నాయకుల ద్వారా ప్రచారంలో పాల్గొంటామని అన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్, బిజెపి వంటి ప్రధాన పార్టీలు కూడా జనరల్ స్థానాల్లో బీసీ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించే బాధ్యత తీసుకోవాలని రాజ్‌కుమార్ కోరారు.

# వందనం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఆవుల నాగేశ్వరరావు నామినేషన్ దాఖలు

భారీ బైక్ ర్యాలీతో బయలుదేరి నామినేషన్ దాఖలు

వందనం లో ఆవుల నాగేశ్వరావు గెలుపు నల్లేరుపై నడకే







**అక్షర విజేత ఖమ్మం:** ఖమ్మం జిల్లా చింతకాని మండలం వందనం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఆవుల నాగేశ్వరావు నామినేషన్ దాఖలు చేశారు. యూత్ కాంగ్రెస్ నాయకులు పాషా ( న్యూస్ 6) ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో వెళ్లి నామినేషన్ ధాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆవుల నాగేశ్వరరావు మాట్లాడుతూ వందనం గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. ఆవుల నాగేశ్వరావు గతంలో వందనం గ్రామ సర్పంచిగా పనిచేసిన అనుభవం సైతం ఉన్నది. మరోసారి ఆశీర్వదించాలని గ్రామ ప్రజలను కోరారు. వందనం గ్రామ ప్రజలు మరోసారి ఆవుల నాగేశ్వరరావుకే సర్పంచ్ పీఠం గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల మంగయ్య షేక్ జహూర్ పొన్నం చిన్న శంకర్ రావు పొన్నం చిన్న శంకర్ రావు మిట్టపల్లి కొండల్ రావు నాసర్ మీయా కొండా దుర్గా శంకర్ లకావత్ సత్య నారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు



**అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్ :** శాస్త్రవేత్తలుగా ఎదుగండి- రిటైడ్ ఆర్మీ నిమ్మల సంజీవరెడ్డి . ఈరోజు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు-25 ఆదిలాబాద్ లోని డైట్ కాలేజీలో నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా నిమ్మల సంజీవరెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు సైన్సును శాస్త్రీయ ఆలోచనలను అలవర్చుకున్నట్లయితే భావిశాస్త్రులుగా ఎదగడానికి తోడపడుతుందని, ఇందుకు ఈ చెకుముకి పరీక్ష అందుకు తోడ్పడుతుందని తద్వారా శాస్త్రవేత్తలుగా పెంపొందదానికి కావలసిన పరిజ్ఞానం లభిస్తుందని అని అన్నారు. డిసెంబర్ 12, 13 మరియు 14వ తేదీలలో కరీంనగర్ పట్టణంలో జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలకు ఆదిలాబాద్ జిల్లా నుండి 1).ప్రభుత్వ తెలుగు మీడియం విభాగం నుండి నుండి జెడ్పిహెచ్ఎస్ పిప్పర్వాడ విద్యార్థులు:- ఎం అంజలి, ఎం హర్షిని, ఎ .హారిణి2). ప్రభుత్వ విభాగం ఇంగ్లీష్ మీడియం నుండి పి యం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ మన్నూర్ విద్యార్థులు :-కె.ఓం బీఎం వైష్ణవిబీ పి పూనమ్ 3),గవర్నమెంట్ రెసిడెన్షియల్ కేటగిరీ నుండి మోడల్ స్కూల్ జైనథ్ విద్యార్థులు:- కే నరేందర్, జి మనీష్, కే .కృష్ణవంశీ 4). ప్రైవేట్ మేనేజ్మెంట్ విభాగం నుండి సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ అదిలాబాద్ స్కూల్ విద్యార్థులు:- వెండి విగ్నేష్, బి ఆదిత్య, జి తన్మయి ఎంపికైనారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపల్ కోల కిరణ్, డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ డి ఎస్ ఓ అరె భాస్కర్, ప్రముఖ న్యాయవాది రాథోడ్ సుభాష్ , రాష్ట్ర కార్యదర్శి నూతుల రవీందర్, జిల్లా అధ్యక్షులు దండ నాయక ఉమాకాంత్, ప్రధాన కార్యదర్శి పెంటపర్తి ఉషన్న జిల్లా నాయకులు లింగారెడ్డి, శ్రీధర్ బాబు, ఏలుగుర్తి శ్రీనివాస్, బెదుద్కర్ సంతోష్ , బాబన్న ,ప్రేమ్ కుమార్, అమిత్ నాయక్, ఆత్రం సంతోష్ మరియు మెస్రం రాజు పాల్గొన్నారు.

# ఉద్యోగ , ఉపాధ్యాయులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలి







ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు , పెన్షనర్స్ బకాయిల విడుదలకు కృషి చేస్తా :పిఆర్టియు టిఎస్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి

ఖమ్మం జిల్లాశాఖ చేపట్టిన 30 గంటల నిరాహార దీక్షను విరమింప చేసిన ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి.

**అక్షర విజేత ఖమ్మం:-** ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు , పెన్షనర్స్ బకాయిలు , పెండింగ్ డిఎ లును విడుదల చేయాలని పిఆర్సి ని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పిఆర్టియు టిఎస్ ఖమ్మం జిల్లాశాఖ చేపట్టిన 30 గంటల నిరాహార దీక్ష శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ముగియడం తో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి దీక్షలో కూర్చున్న ఉపాధ్యాయులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేసారు . జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు అధ్యక్షతన జరిగిన దీక్ష ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు అవుతున్న పృటికీ ఉద్యోగులు , ఉపాధ్యాయులకు ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడం శోచనీయమని , ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేసారు . ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు , పెన్షనర్స్ బకాయిలు , పెండింగ్ డిఏ లు విడుదల , పిఆర్సి ఏర్పాటు , సిపిఎస్ రద్దు తదితర సమస్యల పరిష్కారానికై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి వర్గ ఉప సంఘం సభ్యులను కలిసి అనేక మార్లు ప్రాతినిధ్యం చేసామని , నెలకు 700 కోట్లు చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ దిశగా నిధులు విడుదల చేయక పోవడం తో ఉద్యోగులు , ఉపాధ్యాయులు తీవ్ర నిరాశకు గురయ్యారని దాని పర్యవ స్థానమే ఖమ్మం జిల్లాశాఖ చేపట్టిన 30 గంటల నిరాహార దీక్షని పేర్కొన్నారు . దీక్ష విరమణ కార్యక్రమం లో పిఆర్టియు టిఎస్ రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస రెడ్డి , పిఆర్పిఏ రాష్ట్ర అధ్యక్ష , ప్రధానకార్యదర్శులు మోతుకూరి మధు , కే వెంకట నర్సయ్య , ఖమ్మం జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ రంగారావు , అసోసియేట్ అధ్యక్షులు విజయ్ అమృత కుమార్ , బ్రహ్మా రెడ్డి , రాష్ట్ర బాధ్యులు వెంకటేశ్వరరావు , రెబ్బా శ్రీనివాసరావు , మదార్ హుస్సేన్ , జిల్లా బాధ్యులు రత్న కుమార్ , రవికుమార్ , వినోద్ కుమార్ , కిరణ్ కుమార్ , చాంద్ బేగం మహబాద్ , కొత్తగూడెం , సూర్యాపేట జిల్లాల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు .

# చెకుముకి పోటీలో జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన రత్నాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు.!

విద్యార్థినిలను అభినందించిన ఎంఈఓ పాఠశాల సిబ్బంది విద్యార్థినిల తల్లిదండ్రులు!!





**అక్షర విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని రత్నాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు జన విజ్ఞాన వేదిక తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి పోటీలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన రత్నాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు బి,అనూష, కే పల్లవి, బి రిషిక, విద్యార్థినిలు జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారు. అందులో భాగంగా శివంపేట మండల విద్యాధికారి బుచ్చా నాయక్ విద్యార్థులను అభినందించారు. వీరితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రావు, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినిల తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

# గ్రామపంచాయతి ఎన్నికలలో మైనార్టీలకు అన్యాయం ఏఐఎంఐఎం ఆరోపణ



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ పట్టణ ఏఐఎంఐఎం అధ్యక్షుడు అబ్దుల్ ముబీన్, గ్రామపంచాయతి ఎన్నికలలో మైనార్టీలకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, రాబోయే గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు మరియు సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్ విధానంలో ముస్లిం ప్రతినిధిత్వం పూర్తిగా తగ్గిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ మరియు వార్డుల రిజర్వేషన్ను మరోసారి పునర్విమర్శించి, మైనార్టీ వర్గాలకు న్యాయం చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులను కోరారు.

# కాగజ్ నగర్లో పట్ట పగలే దొంగతనం కలకలం





**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ పట్టణంలో, వార్డు నెంబర్ 14 ద్వారకనగర్లో శుక్రవారం పట్టపగలే ఇద్దరు దొంగలు 80 ఏళ్ల వృద్ధురాలు చిలుక విరమ్మ ఇంట్లోకి చొరబడ్డారు. ఒక దొంగ వృద్ధురాలికి ముసుగు వేసి మెడలోని నగలను లాక్కోగా, మరో దొంగ బీరువాలోని నగదును అపహరించి పారిపోయాడు. వృద్ధురాలి అరుపులతో స్పందించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్

తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని

బీ ఆర్ ఎస్వీ జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు డిమాండ్ చేస్తున్నారు.



**అక్షర విజేత, తాండూరు :** తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ మీరు కూర్చునా పదవి మీకు వచ్చింది అంటే అది మా కేసీఆర్ వల్లే గుర్తు పెట్టుకోండి. ఢిల్లీ మెడలు వంచి 60 ఏళ్ల కల సహకారం చేశారు. ఆనాడు తెలంగాణ ఆవిర్భావానికి స్ఫూర్తి మూలం కేసీఆర్ దీక్ష వల్ల మరియు విద్యార్థుల నే , మరియు సకల జనుల సమ్మె లో కూడా అందరు పాల్గొన్నారు వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చింది, బీ ఆర్ ఎస్వీ జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు ఖండించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు “కేసీఆర్ సచ్చుడో తెలంగాణ తెచ్చుడో నేటికి 16 ఏండ్లు... అంటూ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా దీక్షకు దిగి, ఉద్యమానికి కొత్త ఊర్పునిచ్చిన రోజు.తెలంగాణ గతిని మార్చిన ‘దీక్షా-దివస్’

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి



## పూలమాల వేసి నివాళ్ళుఅర్పించిన రాజేంద్రనగర్ ఎమ్మార్పిఎస్ నాయకులు.పోతురాజు యాదయ్య



**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ సర్కిల్ ప్రభుత్వ కళాశాల వద్ద గల మహాత్మా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతిని పురస్కరించుకొని మహాత్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన సర్కిల్ ఎమ్మార్పీఎస్ నేతలు.ఈ సందర్భంగా జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు క్యాసారం శంకర్రావు మాదిగ,ఏంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతురాజు యాదయ్య మాదిగ, మాట్లాడుతూ. మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త సామాజిక అంశాలపై తన కలంతో గులాంగిరి రాసి మహాయుద్ధమే నడిపిన మహాత్ముడు సత్యా శోధక సమాజం ద్వారా తన సర్వస్వం సమాజ అభ్యున్నతికి దార పోసిన యుగపురుషుడు త్యాగశీలి మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. మానవాళి చేత మహాత్ముడని పిలుచుకున్న మహానీయుడు పాఠశాలలో బందిగా ఉన్న అక్షరాన్ని అందరికీ అందించిన మహోన్నతుడు మహిళా హక్కులు కూడా మానవ హక్కులేనని నినాదించి తన పోరాటంలో భార్యను భాగ స్వామ్యం చేసి సమాజం కోసమే పని చేసిన సమానత్వపు యోధుడని అన్నారు.ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ మహాత్మ ఆశయాల కోసం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాన్నగారి రాంచేందర్ మాదిగ, జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం,నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షులు మంగళవారం శ్రీనివాస్,సీనియర్ నాయకులు డా.వి. శ్రీరాములు, జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు పలుగుచెరువు మహేష్,వి.నవీన్ పోయిల మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ బండారి ప్రభుదాసు మృతి బాధాకరం



కుటుంబ సభ్యులను ఓదార్చిన క్రైస్తవ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు

## రాష్ట్ర అధ్యక్షులు: బ్రదర్ ఇరుగు సంసోను

## రాష్ట్ర కార్యదర్శి :బిషప్ దుర్గం ప్రభాకర్

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** నాగారం మండల కేంద్రం వర్ధమానుకోట గ్రామంలో తన స్వగృహం నందు పాస్టర్ బండారి ప్రభుదాసు చిత్ర పాఠానికి నివాళులు అర్పించి తన సతీమణి కుటుంబాన్ని పరామర్శించిన క్రైస్తవ రాష్ట్ర నాయకులు బ్రదర్ ఇరుగు సంసోను, చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు, క్రైస్తవ రాష్ట్ర నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ పాస్టర్ బండారి ప్రభుదాసు ఇటీవల కాలంలో ప్రమాదవషత్తు మృతి చెందిన ఘటన క్రైస్తవ సంఘాలకు తీరని లోటని, మరణ వార్త హృదయాలను కలిసివేషిందని వారికి భార్య యశోద (60) నలుగురు కుమార్తెలు యాదమ్మ, పద్మ, శాంతి, సంపూర్ణ వారు గతంలో జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షులు గా, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు గా, జిల్లా నాయకులు గా పని చేశారని మృధుస్వభావి, స్నేహాశీలి, అందరిని కలుపుకొని పోయే గొప్ప మనసున్నా వ్యక్తి అనీ అన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, చివ్వేంల మండల అధ్యక్షులు రెవ. గుగులోతు బాలాజీ నాయక్, పాల్వాయి అజయ్ తదితరులు పాల్గొన్నారు

# మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ మాదిగ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఎస్.సి, ఎస్.టి, బీసీ నాయకులు కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా పికెట్%-%లక్ష్మీనగర్ చౌరస్తాలోని డా.బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు బాబూ జాగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సునీల్ మాదిగ మాట్లాడుతూ ఎస్.సి, ఎస్.టి, బీసీ హక్కుల కోసం తాము కలిసి పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. వార్డ్%-%4 కంటోన్మెంట్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుడ్డు సత్యనారాయణ మాట్లాడుతూ, బీసీ ల జనాభా నిష్పత్తి ప్రకారం రావలసిన హక్కుల కోసం రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశంలో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించే దిశగా పనిచేస్తామని ఆనంద్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇటుక గోపి మాదిగ, దళిత యువ రత్న అవార్డు గ్రహీత సానపల్లి హరి ప్రసాద్, కోట సికందర్, వెంకట రమణ, మహేష్ అన్న, లోచారం ప్రేమ్, నవీన్, శంకర్, గోపి అన్న, కిషోర్ యాదవ్, దేవేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు అంతా సైన్స్ దే డాక్టర్ అందే సత్యం

## ఘనంగా జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబురాలు





**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :** స్థానిక సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల నందు జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు జిల్లా అధ్యక్షులు గోళ్లమూడి రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పూర్వ అధ్యక్షులు డాక్టర్ అందే సత్యం హాజరయ్యారు. వారు సంయుక్తంగా మాట్లాడుతూ రేపటి భవిష్యత్తు అంతా సైన్స్ దే అని, అంతేకాకుండా ఈనాటి విద్యార్థులు సైన్స్ పట్ల శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని శాస్త్రీయ విజ్ఞానాన్ని వారి నిత్యజీవితంలో ఉపయోగించుకోవాలని క్రమశిక్షణగా మెలిగి ఉన్నతమైన పౌరులుగా ఎదగాలని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన నాలుగు విభాగాల విద్యార్థులకు మెమెంటులతో పాటు , పుస్తక బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు శ్రవణ్ కుమార్, రాంబాబు, సూర్యనారాయణలు అతిథులుగా విచ్చేసి విద్యార్థులలో శాస్త్రీయ స్ఫూర్తిని నింపిన ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపల్ జీవి విద్యాసాగర్, జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ విజయ మోహన్, రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ జాఫర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు, గౌరవాధ్యక్షులు డివిఎన్ స్వామి, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ యాదయ్య, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు రామచంద్రయ్య, దయానంద్, జెవివి నాయకులు సోమ సురేష్ క్రాంతి కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సురేష్ చంద్రబాబు, సైదయ్య గౌడ్ రమణారెడ్డి గారు ఇతర జీవి నాయకులు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద రోగుల కోసం గాంధీ ఆసుపత్రికి పరికరాల విరాళాల వరం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** గాంధీ ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కార్పొరేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. ఇందిరా, సూపరింటెండెంట్ డా. వాణి పిలుపునిచ్చారు. ఆర్థోపెడిక్స్ విభాగం ఆపరేషన్ థియేటర్ పునర్నిర్మాణం భాగంగా, రూ.10 లక్షల విలువైన సీ-ఆర్మ్ వైద్య యంత్రాన్ని ఐడీబీఐ బ్యాంక్ సిఎస్ఆర్ హోప్ పథకం కింద విరాళంగా అందించింది. ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్ యంత్రాన్ని ప్రారంభించారు. అదే విధంగా, అర్పన్ %-% రోగి సహాయత ట్రస్ట్ ఎపోక్సీ ఫ్లోరింగ్, డోర్లు, ఎయిర్ కండీషనర్లను లక్షలాది రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేసింది. 2022%-%2025 ఆర్థో పీజీ వైద్య విద్యార్థులు ఆర్థోపెడిక్ ఫ్రాక్చర్ టేబుల్స్‌ను విరాళంగా ఇచ్చారు. దాతల సేవలను ప్రశంసిస్తూ డా. ఇందిరా, డా. వాణి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ హెచ్‌ఓడీ ప్రొఫెసర్ డా. బచ్చు శ్రీనివాస్, డా. రవి, టీజీజీడీఏ ప్రెసిడెంట్ డా. భూపేంద్ర సింగ్ రాథోడ్, డా. సునీల్, డా. రాజారామ్, ఐడీబీఐ బ్యాంక్ జీఎం సందీప్ పట్నాయక్, అధికారులు బోగెల్లి విఠల్ రావు, సర్వరాజ్ సౌదాగర్, హరికృష్ణ, అర్పన్ ట్రస్ట్ ఎండీ ప్రమల్ ఫరేఖ్, ప్రతినిధి ఫరేశ్ కే పర్మల్, గాంధీ డాక్టర్లు, ఆర్థో పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐదో వార్డులో నామినేషన్ చేసిన మైలారం శ్రీదేవి.

## స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యమని అభ్యర్థి స్పష్టం,



**అక్షర విజేత,కొత్తూరు, షాద్నగర్ :** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం గూడూరు గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఐదో వార్డులో వార్డు సభ్యురాలిగా పోటీ చేయబోయే మైలారం శ్రీదేవి శుక్రవారం నామినేషన్ పత్రాలు సమర్పించారు కుటుంబ సభ్యులు స్థానిక మహిళలు యువతతో కలిసి ఆమె నామినేషన్ వేశారు. అనంతరం మాట్లాడుతూ శ్రీదేవి వార్డులో శుద్ధి నీటి సమస్య వీధిదీపాలు కాల్వల శుభ్రత వృద్ధులకు సౌకర్యాలు వంటి అంశాలు ప్రాధాన్యంగా తీసుకుని పని చేస్తాను ప్రజల ఆశీర్వాదం తోడైతే సేవలో ముందుంటా అని తెలిపారు.

# మాజీ సీఎం మర్రి చెన్నారెడ్డి వర్ధంతి ఏర్పాట్లపై సమీక్ష



**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో:** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. మర్రి చెన్నారెడ్డి 29వ వర్ధంతి కార్యక్రమాల ఏర్పాట్లపై శుక్రవారం సాయంత్రం బేగంపేట్‌లోని బీజేపీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి, ఎన్డిఎంఏ మాజీ ఉపాధ్యక్షులు, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మర్రి శశిధర్ రెడ్డి అధ్యక్షత వహించారు. డిసెంబర్ 2న జరగనున్న వర్ధంతి కార్యక్రమాల కోసం ఆహ్వానితుల జాబితా, చెన్నారెడ్డి సమాధి ప్రాంగణంలో అలంకరణ, మరియు వివిధ ప్రాంతాల్లో నిర్వహించనున్న కార్యక్రమాల ఏర్పాట్లపై సమావేశంలో విపులంగా చర్చించారు. ఈ సమీక్షలో నెమలి ఆనంద్‌కుమార్, మహేష్‌కుమార్ ముదిరాజ్, నర్సింగ్ రావు, సర్వేశ్ యాదవ్, పి. నరేందర్, వి. దయానంద్‌రావు, ప్రవీణ్‌కుమార్ గౌడ్, యుసూఫ్, కుమార్, చంద్రపాల్ రెడ్డి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు అత్యధిక సంఖ్యలో గెలుస్తాం

## మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారు

## తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి







**అక్షర విజేత, తాండూరు :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో గెలవబోతున్నారని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు మండలం మల్కాపూర్ గ్రామ పంచాయతీ లో సంగెం కాలాన్ సర్పంచ్ అభ్యర్థిగా కామిని మీనాక్షి అనిల్ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి పైలెట్ రోహిత్ రెడ్డి హాజరై బీఆర్ఎస్ నాయకులతో కలిసి నామినేషన్ పత్రాలు ఎన్నికల అధికారికి సమర్పించారు. 420 హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రామాల్లో ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పబోతున్నారు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, రత్నాకర్, సునీల్ పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# సిద్ధార్థ నగర్ లో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్





**అక్షర విజేత ఖమ్మం:-** 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ డివిజన్ లోని సిద్ధార్థ నగర్ లో సిసి రోడ్ నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏ ఈ యాకుబ్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్యామ్, కాంట్రాక్టర్, జవాన్ నాగరాజు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన మెదక్ ఆర్డిఓ రమాదేవి

## పదిహేడు మంది సర్పంచ్ లు నామినేషన్ స్వీకరణ





**అక్షరవిజేత, పెద్ద శంకరంపేట్:** పంచాయతీ ఎన్నికల సందర్భంగా నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన మెదక్ ఆర్ డి ఓ రమాదేవి ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియను పరిశీలించి దరఖాస్తు దారులకు సంబంధిత కుల ధ్రువీకరణ పత్రాల కోసం ఇబ్బంది పడకుండా ఉండాలని ఆర్ డి ఓ రమాదేవి ఎమ్మార్వో కి చేపారు. రెండోవ రోజు పెద్ద శంకరంపేట మండలంలో సాయంత్రం వరకు 17 మంది సర్పంచ్ స్థానాలకు వార్డ్ మెంబర్ 40 స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు దరఖాస్తు చేసినట్లు పేట ఎంపీడీవో షాకీర్ అలీ తెలిపారు.. మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట్, ఉత్తులూరు. మల్కాపూర్, బూరుగుపల్లి, గ్రామాలకు రెండు చొప్పున దరఖాస్తులు వచ్చాయి, జి వెంకటాపూర్, విరోజ్ పల్లి, మక్తా లక్ష్మపూర్, జమ్లనాయక్ తండా, కె వెంకటాపూర్, కొత్తపేట, రామోజీపల్లి, చిలపల్లి, గొట్టిముక్కుల, సర్పంచ్ స్థానానికి ఒక్కొక దరఖాస్తు చొప్పున నామినేషన్ వచ్చాయని ఆయన వివరించారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఆరే రమేష్, ఎం పీ ఓ క్రాంతి కుమార్, ఈఓ ఆశాజ్ జాకీర్ హుస్సేన్ ఎన్నికల అధికారులు తదితరులు ఉన్నారు..

# కానిపర్తి గ్రామ సర్పంచ్ గా మొదటి నామినేషన్ వేసిన నరేడ్ల సీతారాం రెడ్డి...



**అక్షర విజేత, కమలపూర్ :** కమలాపూర్ మండల పరిధిలోని కానిపర్తి గ్రామ సర్పంచ్ గా స్నేహ సేవ ఫౌండేషన్ చైర్మన్ నరేడ్ల సీతారాం రెడ్డి శుక్రవారం మొట్టమొదటి నామినేషన్ వేశారు. కానిపర్తి గ్రామంలో స్నేహ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ అనేక సేవలందిస్తున్న యువ నాయకులు నరెడ్ల సీతారామరెడ్డి పేరు తెచ్చుకున్నారు. ప్రజల అభ్యున్నతికి గ్రామ అభివృద్ధికి యువ నాయకులుగా స్వచ్ఛంద సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ప్రజల ఆశీర్వాదం పొందుతూ విజయం సాధించాలని ప్రజలు కోరుకుంటున్నారు. గ్రామ సర్పంచ్ గా విజయం సాధించి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆపదలో ఆదుకుంటూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని నాకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించి నా విజయానికి కృషి చేయాలని ప్రజలకు విన్నవించుకున్నారు..

# అంగరంగ వైభవంగా వరంగల్ నిట్లో స్నాతకోత్సవ వేడుకలు...!





**అక్షర విజేత/ హన్మకొండ :** హనుమకొండ జిల్లా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో శుక్రవారం రోజు 23వ స్నాతకోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారని ఎన్.ఐ.టి డైరెక్టర్ విద్యాధరసుబుద్ధి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మైక్రాన్ ఇండియా ఎం.డి ఆనందమూర్తి గౌరవ అతిథిగా డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ చైర్మన్ సమీర్ వి కామత్ హాజరయ్యారు.ఈ స్నాతకోత్సవంలో మొత్తం 1,913 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. వీరిలో 953 మంది బిటెక్ విద్యార్థులు, 556 మంది ఎంటెక్ విద్యార్థులు, 149 మంది ఎంఎస్సీ విద్యార్థులు, 38 మంది ఎంబీఏ విద్యార్థులు మరియు 56 మంది ఎంసీఏ విద్యార్థులు ఉన్నారు.సాయుధ దళాల కోసం స్వదేశీ వ్యవస్థలు మరియు సాంకేతికతల అభివృద్ధికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా డి. ఆర్. డి. ఓ చైర్మన్ సమీర్ వి కామత్కు ఇన్స్టిట్యూట్ మొదటిసారిగా డాక్టర్ ఆఫ్ సైన్స్ (హానరిస్ కాసా)ను ప్రదానం చేశారు. భారతదేశం యొక్క సురక్షితమైన మరియు స్థిరమైన ఇంధన పరివర్తనకు ఆయన చేసిన కృషికి గుర్తింపుగా హిటాచీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ వేణుకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (హానరిస్ కాసా)ను ప్రదానం చేయనున్నట్లు ఇన్స్టిట్యూట్ తెలిపింది.

# సూర్యాపేట పట్టణంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని ఘనంగా వేడుకలు

బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ భద్ర బోయిన సైదులు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ఘనంగా నిర్వహించడం జరిగినది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త తత్వవేత్త విద్యావేత్త భారతదేశంలో సామాజిక న్యాయం అణగారిన వర్గాల హక్కులు మరియు మహిళా విద్య కోసం పోరాడిన తొలి యోధుడు అని మొట్టమొదటిగా మహాత్మా అనే బిరుదు పొందిన తొలి భారతీయుడు జ్యోతిరావు పూలే సమాజంలో మార్పుకై విద్య అనేది అత్యంత శక్తివంతమైన సాధనం అని వారు గట్టిగా నమ్మారని అంటరానితనం మరియు కుల వ్యవస్థ పై పోరాటానికి విద్య సరైన మార్గం అని వారు నమ్మి తన భార్య అయినటువంటి సావిత్రిబాయి పూలే చదువు నేర్పి ఆమెను దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా తీర్చిదిద్దిన ఘనతగుట వారికే చెందుతుందని మాట్లాడారు సత్యశోధ 1873 సంవత్సరంలో స్థాపించి దీని యొక్క ఉద్దేశం కుల మత వివక్ష లేకుండా అందరికీ సమానత్వం స్వేచ్ఛ మరియు ఐక్యమత్యాన్ని అందించడమే దీని యొక్క ఉద్దేశమని చాటి చెప్పి ఇలా సమాజం పట్ల వారికి ఉన్నటువంటి చిత్తశుద్ధిని తెలియజేస్తూ వారి సేవలను అందించడం జరిగినది అంతేకాకుండా ఇప్పుడు ఉండబడినటువంటి ప్రభుత్వం సెక్రటేరియట్ నందు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ప్రతిష్టించాలని సూర్యాపేట బీసీ జేఏసీ పక్షాన డిమాండ్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా నాయకులు బైరోజు మదనాచారి ముత్యం నాగేంద్రబాబు యోగి కాగితాల కిరణ్ కుమార్ కాకిరేని నాగేంద్రబాబు కూరాకుల శ్యామ్ జనార్ధన్ నాగార్జున దుర్గాప్రసాద్ శివ పోరా మనాధనచారి తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వాములకు 7వ రోజు అల్పాహారం పంపిణీ





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్లోని తాడు బందు హనుమాన్ దేవాలయంలో శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అందిస్తున్న 41 రోజుల అల్పాహార సేవ కార్యక్రమం గురువారం రాత్రి 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సుమారు 500 మంది అయ్యప్ప స్వాములకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే మరియు శ్రీగణేష్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ గణేష్, కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ జంపన ప్రతాప్, స్థానిక భక్తులు, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైద్య విభాగం లో 'మాస్టర్ ఆఫ్ మెడిసన్' (మాస్టర్ డిగ్రీ) సాధించిన లోకేష్ చంద్ర .పి



**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ పట్టణానికి చెందిన ఆర్.ఎం.పీ. ప్రైవేట్ వైద్యుడు,మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పిప్పోజీ మహేందర్ బాబు కుమారుడు పిప్పోజి లోకేష్ చంద్ర వైద్య విభాగం లో మాస్టర్ డిగ్రీ పట్టా సాధించాడు.డా.లోకేష్ చంద్ర రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు,హైదరాబాదులోని నారాయణ కళాశాలలో ఇంటర్ విద్య,అలాగే మెడిసిటీ కళాశాలలో ఎం.బి.బి.ఎస్. సీటు సాధించి చదువు పూర్తి చేసి,అదే కళాశాల నుండి మాస్టర్ డిగ్రీ ఎం.డి. వైద్యునిగా పట్టా సాధించాడు.ప్రస్తుతం లోకేష్ చంద్ర సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎండి వైద్యుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు.కాగా రాయికల్ పట్టణం నుండి వైద్య విభాగంలో మాస్టర్ డిగ్రీ సాధించినందుకు పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, రాయికల్ విశ్వకర్మ సోదరులు,గ్రామీణ వైద్యులు డా.లోకేష్ చంద్రను అభినందించారు

# గల్ఫ్ వలస జీవులకు సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ రియాద్ ఆశాదీపం

**అక్షరవిజేత,రాయికల్ :** సుతారి ధర్మయ్య కుటుంబానికి లక్ష రూపాయల చేయూత గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారు తెలిపారు. రాయికల్ పట్టణానికి చెందిన గల్ఫ్ కార్మికుడు సుతారి ధర్మయ్య 2025 నవంబర్ నెలలో సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (ఎస్.ఏ.టి.ఏ.) రియాద్ ఆధ్వర్యంలో 1లక్ష రూ:ల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా జగిత్యాలలో ధర్మయ్య (భార్య విమలకు) కుటుంబ సభ్యులకు అందజేశారు. జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ తెలుగు గల్ఫ్ కార్మికులకు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన ధర్మయ్య పార్థివ దేహాన్ని స్వస్థలం తెప్పించడంలో కంపెనీ నుండి రావాల్సిన ఆర్థిక సహాయం (ఫైనాన్సియల్ బెనిఫిట్స్) అందించడంలోఇండియన్ ఎంబసీ కార్యాలయంలో మాట్లాడడం సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ రియాద్ యొక్క కృషి



అభినందనీయమని అన్నారు.మానవ సేవే మాధవ సేవ గా భావించి సేవ చేయాలని అన్నారు. తెలంగాణ గల్ఫ్ కార్మికులు గల్ఫ్ దేశాల్లో చనిపోతే వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూ:ల ఎక్స్ గ్రేషియో ఇస్తుందని,గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో,గురుకులాల్లో విద్య అభ్యాసానికై అడ్మిషన్లు ఇస్తుందని, మరియు సంక్షేమ పథకాల అమలు కోసం ఎన్నారై అడ్వైజరీ కమిటీని కూడా ఏర్పాటు చేసిందని గల్ఫ్ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ రియాద్ అధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఎస్.సి.టి. ఏ.రియాద్ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ ను సాటా కోర్ టీం సభ్యులు మల్లేశన్, శర్వాణి విద్యాధరణి, కోకిల ఓత్లూరి, ప్రీతి చౌహాన్, సునీతఅవినాష్, ముదిగొండ శంకర్, మహ్మద్ నూరుద్దీన్, ఖాజా ముజమ్మిల్ ఉద్దీన్, దూడం సంజీవ్, పల్లికొండ సంజీవ్, సింగూ నరేష్ కుమార్, అహ్మద్ అబ్దుల్ కరీం, మహమ్మద్ అబ్దుల్ ఘఫ్ఫార్, మిధున సురేష్, యోగేష్ బాబు, మురళీ క్రిష్ణ బూసి, లోకేష్ తాళ్ల, అబ్దుల్ నయీం ఖయ్యూమ్, అయాజ్, అహ్మద్ మోహియుద్దీన్ రోజ్దార్ సయ్యద్ (అస్లాం), ఫణి కుమార్ అయ్యగారి, పెంటపాటి శ్రీ చరణ్, మహమ్మద్ కమిల్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

# బోయిన్‌పల్లి మార్కెట్ సమస్యల పరిష్కారం పై శ్రీ గణేష్ ఫోకస్







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** బోయిన్ పల్లి మార్కెట్లో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ శుక్రవారం మార్కెట్‌ను సందర్శించారు. మార్కెట్ మొత్తం పరిశీలించిన ఆయన రైతులు, వ్యాపారులు, హమాలీలతో మట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మౌలిక వసతుల కొరత, పాడైపోయిన రహదారులు, శుభ్రత లోపం, ఓపెన్ డ్రైనేజీల వల్ల దోమల బెడద, మరియు ఉపయోగం లేని టాయిలెట్ల కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా, పాత టాయిలెట్లను తొలగించి కొత్తగా నిర్మించాలని, మార్కెట్‌ను ప్రతిరోజూ శుభ్రం చేయాలని, రోడ్లను పునర్నిర్మించాలని హమాలీలు, రైతులు కోరారు. వ్యాపారులు లైసెన్సుల విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలను కూడా వెల్లడించారు. తదుపరి, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్, సెక్రటరీ, డైరెక్టర్లు, కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ సభ్యులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. రాష్ట్రంలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ అయిన బోయిన్‌పల్లి మార్కెట్‌ను ఆదర్శ మార్కెట్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అవసరమైతే రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రివర్యుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి తగిన నిధులు, సహాయాన్ని పొందేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. మార్కెట్ అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు, సెక్రటరీ వెంకన్న, కమిటీ డైరెక్టర్లు, కమీషన్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# క్షణికావేశానికి వెళ్లి కేసుల పాలుకావొద్దు యువత ఆదర్శంగా ఉండాలి







ఎన్నికల సమయంలో కేసు నమోదు అయితే భవిష్యత్తులో సమస్యలు తప్పవు.

ప్రతిఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి.

కె.నరసింహా ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సర్పంచ్ ఎన్నికలు సందర్భంగా ఎన్నికల నియమావళి అమలులో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సమస్యాత్మక గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం రోజున సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్నకుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎమ్మార్వో కృష్ణ, ఎండివో రవి లతో కలిసి యర్కారం గ్రామంలో అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు, ఎన్నికలు సజావుగా సాగేలా ఎన్నికల సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలో ప్రజలతో మాట్లాడి ఎన్నికల నియమావళి పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పౌరులు వారి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి పోలీస్ శాఖ పూర్తి భద్రత, రక్షణ కల్పిస్తుంది, ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి అని తెలిపారు, ఎన్నికల నిర్వహణకు ఐదు అంచల పోలీసు భద్రత ఉంటుంది అన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దని కోరారు, వర్గ విభేదాలకు పోయి గొడవలు పెట్టుకోవద్దని ప్రతి ఒక్కరు కలిసిమెలిసి సమన్వయంతో మెలగాలని అన్నారు. సమస్యాత్మక గ్రామాలుగా ఉన్న గ్రామాల యొక్క చరిత్ర మారాలని భవిష్యత్తులో ప్రశాంత గ్రామాలుగా పోలీస్ రికార్డులలో నమోదు కావాలని కోరారు. ప్రజల ఓట్లను ప్రభావితం చేసేలా డబ్బు, బహుమతులు, మద్యం, ఇతర ఉచితాలు పంపిణీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల రోజు ముందు 44 గంటల నిబంధనలను అమలులోకి వస్తాయని ఈ సమయంలో అనుమానాస్పదంగా ప్రవర్తించకూడదని అన్నారు, ప్రచారాన్ని సమయపాలనతో చేయాలని అన్నారు. ఎన్నికల రోజున ఓటర్లు క్రమబద్ధతిలో ఎన్నికల బూతు వద్ద ఉండి వారి ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఫలితాలు వెలువడిన రోజు ఎవరు కూడా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని అన్నారు. ఎన్నికల నిబంధనలను ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ఎవరైనా అతి ప్రవర్తనకు వెళ్ళినట్లయితే అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అక్రమ రవాణా నిరోధం కోసం 24 గంటలకు తనిఖీలు ఉంటాయి అన్నారు. అంతరాష్ట్ర చెక్ పోస్ట్ లలో పటిష్ట నిఘా ఉంచాం అన్నారు. ఆకస్మిక తనిఖీలకు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేశాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట సూర్యపేట సబ్ డివిజన్ డిఎస్పీ ప్రసన్నకుమార్, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, స్థానిక ఎస్సైలు బాలు నాయక్, శ్రీకాంత్, సిబ్బంది అన్నారు

# రూ.60 లక్షలతో కొత్త బిటి రోడ్ పనులు ప్రారంభం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సికింద్రాబాద్ కంటోన్మెంట్లో మారేడుపల్లి పోలీస్ స్టేషన్%-%పద్మశాలి కాలనీ వరకు రూ.60 లక్షలతో బిటి రోడ్ నిర్మాణ పనులు నామినేటెడ్ మెంబర్ నర్మద మల్లికార్జున్ ప్రారంభించారు. రెండు రోజుల్లో పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఇటీవలి వర్షాలతో దెబ్బతిన్న రోడ్లను వెంటనే సరిచేయాలని ఎంపీ ఈటల రాజేందర్ ఇచ్చిన సూచనల మేరకు పనులు ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో సబ్ రిజిస్ట్రార్,తహసీల్దార్ కార్యాలయాల ఏర్పాటు పరిశీలన

కార్యక్రమానికి హాజరైన డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్..






**అక్షర విజేత,మేడ్చల్-మల్కాజ్గిరి ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని మేడ్చల్‌లో సబ్ రిజిస్ట్రార్ మరియు తహసీల్దార్ కార్యాలయాలను జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో చేపట్టిన పరిశీలన కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ సంబంధిత అధికారులతో సమావేశమై మాట్లాడారు. ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందేలా కార్యాలయాల ఏర్పాటులో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా సాధారణ ప్రజలు ఒకేచోట అన్ని ప్రభుత్వ సేవలు పొందే విధంగా కార్యాలయాల రూపకల్పన అవసరమని తెలిపారు.ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ సభ్యులు,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రమణ రెడ్డి,వర్ధా రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ రమేష్ యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,మాజీ కౌన్సిలర్లు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాసేవ కోసం ఉద్యోగం వదిలి

సర్పంచ్ పోటీలో తిరుపతి నాయక్



**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ మండలం దావన్ పల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు బాణోత్ తిరుపతి తన గ్రామ ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో ఊరి మీద ప్రేమతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేస్తున్నారు. ఎన్నికలనిబంధనల ప్రకారం ఎన్నికలలో పోటీ చేయుటకు ప్రభుత్వం ఉద్యోగం అడ్డు వస్తుందని, తన ప్రభుత్వ ఉద్యోగం అయిన అనస్థీషియా టెక్నీషియన్ కు సైతం రాజీనామా చేసి సర్పంచ్ బరిలో పోటీలో ఉన్నారు. గతంలో కూడా గ్రామ అభివృద్ధి కోసం పోటీ చేసే ఆలోచనతో ఓ ఉద్యోగాన్ని వదులుకున్నట్లు ఆయన తెలిపారు. ఉన్న ఊరు కన్నతల్లి తో సమానమని గ్రామానికి అభిమానంతో సేవ చేయాలని సర్పంచ్ ఎన్నికలలో సర్పంచ్ గా పోటీ చేయుటకు ముందుకు వచ్చినట్లు తిరుపతి తెలిపారు.

# పాపన్నపేట మండలంలో సర్పంచ్ పదవులకు 25- వార్డు సభ్యులకు

22 నామినేషన్లు దాఖలు







**అక్షరవిజేత, పాపన్నపేట :** పాపన్నపేట మండలంలో సర్పంచ్ లకు 25, వార్డు సభ్యులకు 22 నామినేషన్లు శుక్రవారం దాఖలు అయ్యాయి. సర్పంచ్ పదవులకు అబ్లాపూర్ నీరడి పవన్ కుమార్, నీరడి వెంకటేశం, బాచారం పోలీస్ స్వాతి,చిత్రియాల్ బైరి రఘు, షేక్ యాదుల్, ఎన్కేపల్లి బద్రి యాదగిరి, గాంధార్ పల్లి పాశం మాధవరెడ్డి, జయపురం అనుసుజా కొలత,కొంపల్లి జూకంటి పాపయ్య,కొత్తపల్లి బోయిని ప్రవీణ,కుర్తివాడ గోపాల్ రెడ్డి వడ్డేపల్లి, చెట్టుక్రింద శ్రీధర్, లక్ష్మీనగర్ కన్నెగంటి విజయదుర్గ, నాగసానిపల్లి దండెం సుశీల, జక్కన్నపేట మంజుల,నార్సింగి గాండ్ల నాగరాజు,పాపన్నపేట లింగంపేట పావణి నరేందర్ గౌడ్, పొడిచన్ పల్లి కంబాలభూమయ్య, తుడుం భూమయ్య, పొడిచన్ పల్లి తండా తారావత్ మంజుల, శానాయిపల్లి సాయన్నగారి మంగ,యెల్లనోల్ల లావణ్య, ఏల్లాపూర్ బడ్డీగారి అజయ్ కుమార్ గౌడ్, తాడేపు మహిపాల్, యూసుఫ్ పేట ఉప్పరి వినోద లు నామినేషన్లు దాఖలు చేశారు. వివిధ వార్డ్ సభ్యులకు 22 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

# మేడ్చల్ లో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహా వ్యక్తి జ్యోతి బాపూలే..

## జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ..

**అక్షర విజేత, మేడ్చల్- మల్కాజ్గిరి ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడ్చల్లో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒకటే అని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలుపుతూ అందరికీ విద్యను అందించేలాకృషిచేసినమహానీయుడు,తత్వవేత్త,సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ పట్టణ చెక్ పోస్ట్ వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,మేడ్చల్ మున్సిపాలిటీ పుర ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి,వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త,మానవతావాది పూలే.సామాజిక ఉద్యమాల మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే చదువు లేనిదే జ్ఞానం లేదు,జ్ఞానం లేనిదే పురోగతి లేదు అనే సత్యాన్ని గ్రహించి 19వ శతాబ్దపు తొలినాళ్లలో నిమ్న జాతుల కోసం,మహిళల కోసం



దేశంలో మొదటిసారిగా పాఠశాలలను ఏర్పరిచిన మహనీయుడు జ్యోతి రావు పూలే.విద్యావ్యాప్తి ద్వారా కుల వివక్షతను,సాంఘిక దురాచారాలను,మూడనమ్మకాలను నిర్మూలించేందుకు కృషి చేశారు.కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతలకు వివక్షతలకు గురయిన బడుగు,బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కల్పించి,వారి హక్కుల కోసం పోరాడి,సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారామణ,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,గౌడవెల్లి గ్రామ మాజీ వార్డు సభ్యులు మురళీ గౌడ్,సందపురం శివ కుమార్ కురుమ,ఘనపురం మల్లేష్ మేడ్చల్ మండల మాజీ జెడ్పిటిసి శైలజా హరినాథ్,మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు చెర్వుకొమ్ము శ్రీనివాస్ గౌడ్,జాకట ప్రేమ్



దాస్,కానుకంటి వంశీ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ పుర ప్రముఖులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలతో సతమతం అవుతున్న సికెఎం హాస్పిటల్



## స్త్రీ శిశు సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వం

## ఏ ఐ ఎఫ్ డీ డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగాల రాగసుధ

## లిసికెఎం ఆసుపత్రిని సందర్శించిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య (ఏ ఐ ఎఫ్ డీ) బృందం

## తక్షణమే సదుపాయాలు కల్పించాలని డిమాండ్

**అక్షరవిజేత,వరంగల్ ప్రతినిధి:** పేద మధ్యతరగతి ప్రజల కోసం నిర్మించిన సికేఎం ఆసుపత్రిలో సమస్యలు తాండవిస్తున్నాయని, సౌకర్యాల లేమితో, గర్భిణీ స్త్రీలు నానా అవస్థలు పడుతున్నారని



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ( ఏ ఐ ఎఫ్ డీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ, జిల్లా కార్యదర్శి కనకం సంధ్య అన్నారు. శుక్రవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య (ఏ ఐ ఎఫ్ డీ) బృందం సి కె ఎం ఆసుపత్రిని సందర్శించి గర్భిణీలు, బాలింతలు దగ్గరికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ, జిల్లా కార్యదర్శి కనకంసంధ్య మాట్లాడుతూ సి కె ఎం ఆస్పత్రి 60 పడకల నుంచి 100 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ అయినప్పటికీ, సదుపాయాలు, వసతులలో మెరుగైన నిర్వహణ లేదని రోజుకు 300 నుంచి 400 మంది ఓపి పేషన్స్ వస్తున్నారని అలాగే 20 నుంచి 30 డెలివరీలు జరుగుతున్నాయని కానీ సిబ్బంది కొరత సేవల స్థాయి తగ్గిపోవడంతో రోగుల సంరక్షణ ప్రమాదంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సికేఎం ఆస్పత్రిలో సుమారు 26% పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఫలితంగా గర్భిణీలు వైద్య పరీక్షలు ల్యాబ్ టెస్టులు, స్కానింగ్ కోసం ఆసుపత్రిలో సదుపాయాలు లేకపోవడంతో వారు ప్రైవేటు దయాగ్నస్టిక్స్ కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని,ఇది వారి కుటుంబాలకు ఆర్థిక భారాన్ని పెంచుతుందని అన్నారు. అంతే కాదు సికేఎం ఆస్పత్రిలో రోగుల నుండి సిబ్బంది డబ్బులు బాగా వసూలు చేస్తున్నారని డెలివరీ అయిన పేషెంట్ ని బెడ్ మీదకి షిఫ్ట్



చేయాలంటే 500 రూపాయలు, పాప లేక బాబుని శుభ్రం చేయాలంటే 1000 రూపాయల చొప్పున అడుగడు గున డబ్బులు వసూలు చేస్తున్నారని పేషంట్స్ పేరెంట్స్ చెబుతున్నారని అన్నారు. ఆసుపత్రిలో ఈ ఆర్థిక దోపిడీని అరికట్టాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే సికేఎం ఆసుపత్రి పైన దృష్టి పెట్టాలని, ఖాళీగా ఉన్న అన్ని పోస్టులు రేడియాలజీ,,ల్యాబ్ టెక్నీషియన్లు, నర్సులు,శానిటేషన్ పని వర్కర్లను వెంటనే భర్తీ చేయాలని ఆసుపత్రిలో వసతి లోపాలు తీర్చేందుకు తగిన నిధులు కేటాయించాలని, ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లాల్సి వస్తున్న పేద మధ్యతరగతి గర్భిణీల కుటుంబాల కోసం ఉచిత లేదా తక్కువ చార్జీల సేవల పథకం అమల్లోకి తేవాలని, ఆస్పత్రి నిర్వహణలో పేషంట్- ఫస్ట్ విధానం, పారదర్శకత బాధ్యత వహించే ప్రమాణాలను అమలు చేయాలని, ఒక సమగ్ర సమీక్ష, పైలెట్ కమిటీ నియమించి ఆసుపత్రులను వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమైక్య(ఏ ఐ ఆఫ్ డి డబ్ల్యూ) గా డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య జిల్లా కమిటీ సభ్యురాలు ఈక.యమున, పెంద్యాల. లలిత, బెల్లంపల్లి. భారతి, పల్లెపు. మంజుల, జక్కుల జక్కుల కోమల. కోమల తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రత మనందరి బాధ్యత



## మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట పట్టణ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా చేయుటలో ముందుండాలి అని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి తెలిపారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే " కార్యక్రమంలో భాగంగా స్థానిక 4వ వార్డు ఖాసింపేట లో నిర్వహించిన "పర్యావరణ పరిశుభ్రత అందరి బాధ్యత" నినాదంతో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్వయంగా పాల్గొని వీధి పక్కన పెరిగిన కలుపు మొక్కలను తొలగించారు. ప్రజల్లో పరిశుభ్రత పట్ల చైతన్యం కల్పించేందుకు అధికారులందరినీ ప్రజలతో కలిసి పనిచేయాలని ఆయన



సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణం పరి శుభ్రంగా ఉండాలంటే ప్రజలు కూడా చురుకుగా ముందుకు రావాలని, "ప్రతి ఇంటి ముందే పరిశుభ్రత ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వడం ద్వారా పట్టణం అందంగా, ఆరోగ్యవంతంగా ఉంటుంది" అన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో స్వచ్ఛత, పచ్చదనం, నీటి పరిరక్షణ వంటి అంశాలపై మున్సిపల్ శాఖ క్రమం తప్పకుండా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. శ్రమదానం కేవలం ఒక కార్యక్రమం కాదని, అది "స్వచ్ఛ



సూర్యాపేట" లక్ష్యానికి మొదటి అడుగు అని పేర్కొన్నారు. పట్టణం అందంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు కలసి రహదారుల పక్కన ఉన్న చెత్తను, కలుపు మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలోసానిటరీ ఇన్స్పెక్టర్ సార గండ్ల శ్రీనివాస్ ,అజీముద్దీన్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ ,టీఎంసీ శ్వేత ,వార్డ్ అధికార్లు రామకష్ణ , ఎస్ .చంద్ర శేఖర్ ,మున్సిపల్ సిబ్బంది, వార్డు అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు కూడా మున్సిపల్ కమిషనర్ పిలుపుకు స్పందించి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొని శుభ్రతకు తమ వంతు సహకారం అందించారు.


# న్యాచురల్ బ్రహ్మాస్త్రం.. చిన్న ముక్క తిన్నా చాలు.. చింతలేకుండా జీవించొచ్చట..

అల్లంలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో ఔషధ గుణాలు, పోషకాలు దాగున్నాయి.. అందుకే దీనిని సహజ ఔషధంగా పేర్కొంటారు. అల్లం వంట రుచిని పెంచడంతోపాటు.. ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మసాలా దినుసైన అల్లం చిన్న ముక్కను పచ్చిగా నమలి తినొచ్చు.. అల్లంలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో ఔషధ గుణాలు, పోషకాలు దాగున్నాయి.. అందుకే దీనిని సహజ ఔషధంగా పేర్కొంటారు. అల్లం వంట రుచిని పెంచడంతోపాటు.. ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మసాలా దినుసైన అల్లం చిన్న ముక్కను పచ్చిగా నమలి తినొచ్చు.. ఇంకా అల్లం నీటిని త్రాగడం లేదా హెర్బల్ టీ, మామూలు టీతో రెగ్యులర్ గా తీసుకోవచ్చు.. వాస్తవానికి మసాలా దినుసు అల్లం మన వంటగదిలో ఒక ముఖ్యమైన భాగం.. అల్లం సహాయంతో అనేక రకాల వంటకాల రుచిని పెంచవచ్చు.. ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు.. శరీరాన్ని రిపేర్ చేసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు వివరిస్తున్నారు. అల్లం తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు చేకూరుతాయి..? ఆయర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు..? ఈ కథనంలో తెలుసుకోండి..

**అల్లంలో ఎన్నో పోషకాలు..**

అల్లంలో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అల్లంలో జింజెరాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఆరోగ్యానికి చాల మంది.. దీంతోపాటు విటమిన్ బి3, విటమిన్ బి6, విటమిన్ సి, ఐరన్, పొటాషియం, ఫోలేట్, రిబోఫ్లేవిన్, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, నియాసిన్ వంటి పోషకాలు కూడా ఉన్నాయి..

**అల్లం తినడం వల్ల కలిగే ప్రయోజనాలివే..**



1. అల్లంలో ఉండే ఎంజైమ్‌లు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి.. దీని కారణంగా జీర్ణక్రియ ప్రక్రియ సజావుగా సాగడంతోపాటు.. గ్యాస్, మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను నివారిస్తుంది.
2. అల్లం విటమిన్ సి కి మంచి మూలం.. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. ఇది వ్యాధులతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతుంది.
3. అల్లంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే చర్మాన్ని ఆరోగ్యంగా, మెరిసేలా చేస్తాయి.
4. అల్లం క్రమంగా తినడం వల్ల.. ఇది బరువు తగ్గించడంలో సహాయపడుతుంది.
5. అల్లం వేడిని ఉత్పత్తి చేసి.. జలుబు, దగ్గును నివారించడంలో సహాయపడుతుంది.

# కాప్రా సైనిక్పురి చౌరస్తాలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు





**అక్షర విజేత, మేడ్చల్-మల్కాజ్గిరి ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం పరిధిలోని సైనిక్పురి చౌరస్తాలోమహాత్మా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నావారు కొబ్బరినూరి నాగశేషు కాప్రా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడ్చల్ మల్కాజ్గిరి అగ్రికల్చర్ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్ మేడ్చల్ మల్కాజ్గిరి ఎస్సీ సెల్ చైర్మన్ కత్తి కుమార్ ఏ ఎం సి మాజీ డైరెక్టర్ కొబ్బరి నూరి నాగరాజు మల్లారెడ్డి, శ్రీకాంత్ గౌడ్, షాబుద్దీన్, రాకేష్ యాదవ్, నరేందర్ గౌడ్, సోమనాథ్ , నాగరాజు యాదవ్, రిజ్వాన్ ఖాన్,మనోజ్, సంతోష్ , యాదవ్,ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# బీర్, విస్కీ తాగుతూ ఇలాంటి ఫుడ్ తింటున్నారా..? అయితే, మీ ఆరోగ్యానికి యమ డేంజర్..




మద్యం తాగుతూ ఏదో ఒక మంచింగ్ తీసుకోవటం కూడా దాదాపు అందరూ చేస్తుంటారు. అలా తాగుతున్న సమయంలో తినకూడని ఆహారాలు తినడం వల్ల అనేక రకాల ఇబ్బందులు పడుతుంటారు.. అయితే, మద్యం తాగుతూ కొన్ని ఆహారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మద్యం తాగేటప్పుడు మంచింగ్‌లో ఎలాంటి పదార్థాలు తినకూడదో ఇక్కడ తెలుసుకుందాం.. ప్రస్తుత రోజుల్లో మద్యం అలవాటు ఒక స్టేటస్ సింబల్‌గా భావిస్తుతారు చాలా మంది. పార్టీలు, విందు, వినోదం, విషాదం సందర్భం ఏదైనా సరే..ముందు మందు ఉండాల్సిందే. మద్యం అలవాటు అనేది ఇప్పుడు చాలా మందికి ఒక సాధారణ అలవాటుగా మారిపోయింది. అయితే, మద్యం ఆరోగ్యానికి హానికరం అని అందరికీ తెలుసు. అయినా చాలా మంది దీనికి బానిసలుగా మారుతున్నారు. ఇకపోతే, మద్యం తాగుతూ ఏదో ఒక మంచింగ్ తీసుకోవటం కూడా దాదాపు అందరూ చేస్తుంటారు. అలా తాగుతున్న సమయంలో తినకూడని ఆహారాలు తినడం వల్ల అనేక రకాల ఇబ్బందులు పడుతుంటారు.. అయితే, మద్యం తాగుతూ కొన్ని ఆహారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మద్యం తాగేటప్పుడు మంచింగ్‌లో ఎలాంటి పదార్థాలు తినకూడదో ఇక్కడ తెలుసుకుందాం.. మద్యం సేవించే సమయంలో కొందరు పాలు తాగుతూ ఉంటారు. నిజానికి ఇలా చేయడం అంత మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరికొంతమంది పాలతో తయారు చేసిన పదార్థాలను కూడా తింటూ ఉంటారు. ఇలాంటివి తినడం కూడా ఆరోగ్యానికి మంచికాదని నిపుణులు చెబుతున్నారు. మద్యం తాగుతున్న సమయంలో ఇలాంటివి తినటం మానుకోవాలని చెబుతున్నారు. అలాగే, మద్యం తాగేటప్పుడు, ద్రాక్ష పండ్లను కూడా అస్సలు తినవద్దు అని చెబుతున్నారు. మద్యం తాగుతూ ఎట్టి పరిస్థితుల్లో జీడిపప్పుతో తయారుచేసిన ఆహారాలు, వేరుశనగలను తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇలాంటివి తినడం వల్ల గ్యాస్టిక్ సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని చెబుతున్నారు. మరి కొంతమంది అయితే మందు తాగే క్రమంలో వేయించిన ఆహారాలు కూడా తీసుకుంటూ ఉంటారు.. ఇలాంటి ఆహారాల వల్ల మరిన్ని అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకున్నట్టే అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజు మందు తాగే వారు తప్పకుండా వీటిని దృష్టిలో పెట్టుకొని తినకుండా ఉండడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# గులకరాళ్లపై వాకింగ్ చేస్తే ఇన్ని లాభాలా..? ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..



ఒళ్లంతా చెమటలు పట్టేలా కొంత మంది నడిస్తే అసలు ఏ మాత్రం అలిసిపోకుండా ఇంకొందరు నడుస్తుంటారు. మరికొందరు కాళ్లకు చెప్పులు, షూస్ వేసుకుని నడుస్తుంటారు. ఇంకొందరు చెప్పులు లేకుండా నడుస్తుంటారు. ఇలా వాకింగ్ విధానంలో దేని ప్రయోజనాలు దానికే ఉంటాయి. కానీ, గులకరాళ్లపై నడిస్తే ఏమౌతుందో తెలుసా..? ఇటీవలి కాలంలో ప్రజలందరికీ ఆరోగ్యం పట్ల అవగాహన పెరిగింది. మంచి ఆరోగ్యం కోసం సరైన ఆహారంతో పాటుగా వ్యాయామం, ధ్యానం, యోగ వంటివి కూడా అలవాటు చేసుకుంటున్నారు. రోగాల బారిన పడకుండా ఉండేందుకు మరికొందరు వాకింగ్, జిమ్ కి వెళ్లి రకరకాల వర్కౌట్స్ చేస్తున్నారు. కానీ, ఎక్కువ మంది మాత్రం వ్యాయామం కోసం వాకింగ్ చేస్తుంటారు. ఇలా వాకింగ్‌లో కొంత మంది చాలా వేగంగా నడుస్తారు. మరి కొంత మంది చాలా నెమ్మదిగా నడుస్తుంటారు. ఒళ్లంతా చెమటలు పట్టేలా కొంత మంది నడిస్తే అసలు ఏ మాత్రం అలిసిపోకుండా ఇంకొందరు నడుస్తుంటారు. మరికొందరు కాళ్లకు చెప్పులు, షూస్ వేసుకుని నడుస్తుంటారు. ఇంకొందరు చెప్పులు లేకుండా నడుస్తుంటారు. ఇలా వాకింగ్ విధానంలో దేని ప్రయోజనాలు దానికే ఉంటాయి. కానీ, గులకరాళ్లపై నడిస్తే ఏమౌతుందో తెలుసా..? వాకింగ్‌లో అనేక పద్ధతులు ఉన్నాయి. అయితే, గులకరాళ్లపై కాళ్లకు చెప్పులు లేకుండా నడవటం వల్ల మనం ఊహించని లాభాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గులక రాళ్లపై నడక వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఒత్తిడి తగ్గి మనసు ప్రశాంతంగా ఉంటుంది. దీంతో శరీరంలోని విషాలను బయటకు పంపించడంలో సహాయపడుతుంది. ఇది సాధారణంగా వ్యాయామంలా పనిచేస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులలో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రోజువారీ గులకరాళ్ళతో నడవడం వల్ల వృద్ధులలో రక్తపోటు తగ్గుతుంది. గులకరాళ్లపై నడిస్తే బరువు తగ్గే ప్రక్రియ వేగవంతం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. గులకరాళ్లపై ఎలాంటి చెప్పులు, షూస్ లేకుండా నడవడం వల్ల పాదాల్లోని నాడీ ముద్రలను ఉత్తేజితం చేసి రక్త ప్రసరణను పెంచుతుంది. పాదాల నొప్పులు, మోకాళ్ళ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. పేగు కదలికలను మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. రుమాటిక్ వ్యాధులను నివారిస్తుంది. ఇది ఒక విధంగా ఎలాంటి ఖర్చు లేకుండా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ప్రకృతి వైద్యంలా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కాబట్టి, అందుబాటులో ఉన్నవారు ప్రతి రోజు 10 నిమిషాలు గులకరాళ్లపై నడవటం అలవాటు చేసుకోవటం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

# మలిదశ తెలంగాణం ఈ కవనం



తెలంగాణ మలిదశ ఉద్యమ నేపథ్యంగా వచ్చిన సాహిత్య ప్రక్రియలలో కవిత్వం ముఖ్యమైన ప్రక్రియ. స్పష్టమైన సందేశంతో మార్పును తెలిపే 'ఆత్మగౌరవ' ప్రక్రియగా ముందుకుసాగింది. తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని జనానికి అర్థమయ్యే విధంగా, క్లిష్టమైన పదాలను తగ్గించి కవులు, కవయిత్రులు కవిత్వం రాశారు. స్థానిక పదాలకు, నినాదాలకు అధికమైన ప్రాధాన్యం ఇస్తూనే.. ఆగ్రహం, నిరసన చైతన్యం, వ్యంగ్యం ఉద్యమ పిలుపు, సామాజిక, సాంస్కృతిక అవగాహన కలిగించే శబ్దతత్వం ఈ మలిదశ ఉద్యమ కవిత్వంలో వెలుగుచూసింది. ఈ సందర్భంలో తెలంగాణలో ఏ పల్లెను మందలించిన ఓ మాటై, పాటై, కథై, కవితై వెల్లువెత్తింది.

### 'ఇక్కడ పోరాటం మాత్రమే

వారసత్వంగా వస్తున్న ఆస్తి' అన్న పసునూరి రవీందర్ (లడాయి, పుట. 22) మాటలు నిజం చేస్తూ ఈ పోకడ కొత్తగా కలం పట్టిన కవుల కలాలకు సానబెట్టింది. మేటి కవుల కలాల్ని మరింత పదునుపెట్టింది. ఈ కొత్త పాత ల కలయికను ఈ దశలోనే అధికంగా చూస్తాం. ఈ కాలంలో ప్రతి జిల్లా, పట్ట ణ, పల్లె ప్రాంతాల నుంచి ప్రచురించబడిన కవిత సంకలనాలే దీనికి తార్కాణం. ఈ దశలోనే మునుపెన్నడూ చూడని కొత్త నెత్తురు పురుడు పోసుకొని వెచ్చని వాసనతో కవిత్వాన్ని విస్తృతంగా ఎగజల్లింది. తెలంగాణ తన సాంస్కృతిక వారసత్వాన్ని, పోరాటతత్వాన్ని కొత్తగా నిర్మించుకున్న పద్ధతిని ఇది ఆవిష్కరించింది. ఈ మలిదశ ఉద్యమ కవిత్వం 'శిరసు' కవుల ఆత్మస్వరూపం 'నల్లవలస' నుంచి మొదలై అసంఖ్యాకమైన ఉద్యమ కవిత్వానికి జీవం పోసింది. ఈ 'నల్లవలస' వేల మెదళ్లను తట్టిలేపింది. కొత్త నినాదాలతో ఏరులై పారింది. దీని తర్వాత దాదాపుగా 130 పై చిలుకు కవుల కవితలతో జూలూరి గౌరీశంకర్ సంపాదకత్వంలో తెచ్చిన 'పొక్కిలి' తెలంగాణ సాహిత్యంలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. ఇట్లా సుంకిరెడ్డి నారాయణరెడ్డి సంపాదకత్వంలో 'మత్తడి', వేముగంటి మురళీకృష్ణ (సం) 'మునుం', సుంకర రమేశ్ 'తెలంగాణ కవిత', అనిశెట్టి రజిత (సం) 'జిగర్', క్విట్ తెలంగాణ, సుంకిరెడ్డి 'దాలి', అల్లం నారాయణ 'యాది-మనాది', నందిని సిధారెడ్డి 'ఇక్కడి చెట్ల గాలి', 'నది పుట్టువడి', అందెశ్రీ 'నిప్పులవాగు', అన్నవరం దేవేందర్ (సం) 'వల్లుబండ', 'తొవ్వ', తెరవే 'గాయి', ఎనిశెట్టి శంకర్ 'సోయి', వంగా గాలిరెడ్డి 'కదం కదం', డప్పోల్ల రమేష్ 'మెతుకు సీమ', దాసోజు జ్ఞానేశ్వర్ 'రణగీతం', వెంకట్ 'వర్జి', గ్యార యాదయ్య 'ఎర్కోషి', కాసుల ప్రతాపరెడ్డి 'గుక్క', బూర్ల వెంకటేశ్వర్లు 'వాకిలి', కందుకూరి శ్రీరాములు 'తెలంగాణ రథం', వరంగల్ రచయితలు సంఘం 'ధోఖాంధ్రప్రదేశ్', నలిమెల భాస్కర్ 'ఉడాన్' (తె.కవిత్వం హిందీలోకి అనువాదం) మొదలైన కవిత్వం చూడవచ్చు. ఈ ఉద్యమ దశలో భాష ప్రధానమైన భూమిక పోషించింది. అత్యధికంగా తెలంగాణ తెలుగు పదాలు జీవం పోసుకొని కండ్లముందు కదులుతాయి. సామాజిక, సాసంస్కృతిక పునాది గల తెలంగాణలో అత్యధిక సాహితీ సృజన మలిదశ ఉద్యమంలో జరిగిందంటే అతిశయోక్తి కాదు. ప్రపంచంలో మరేయితర ఉద్యమంలో భాగంగా వచ్చిన సాహిత్యాన్ని ఇంతగా చూడలేము. భవిష్యత్తు పరిశోధకులు ఈ ఉద్యమ సాహిత్యాన్ని నిగ్గుతేల్చాలి.

# నవతరానికి ఉద్యమ చరిత్ర చెప్పాలె

2014 జూన్ 2న సంబురాలు జరుపుకొంటూనే పునర్నిర్మాణానికి ముగ్గులు పోసుకుంటూ ముందుకుసాగాం. నీళ్లు, నిధులు, నియామకాలు అన్న నినాదంతో ముందుకుసాగింది తెలంగాణ ఉద్యమం. 'తెలంగాణ నా స్వప్నం- స్వరాష్ట్ర సాధనే ధ్యేయం' అన్న ఏకవాక్య నినాదంతో టీఆర్ఎస్ రాజకీయ ఉద్యమ పార్టీని నెలకొల్పి, మడమతిప్పని పోరుతో 14 ఏండ్లు ఉద్యమించి కేసీఆర్ రాష్ట్రసాధకుడయ్యారు. 2014 నుంచి దశాబ్దకాలం పాటు కేసీఆర్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కరువునేలపై నీళ్లు పారించేందుకు మిషన్ కాకతీయతో చెరువులకు పునరుజ్జీవనం కలిగించారు. కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి కోటి ఎకరాల మాగాణానికి అపర భగీరథుడు కేసీఆర్ నీళ్లందించడంతో తెలంగాణ పచ్చబడింది. గ్రామస్వరాజ్యం తిరిగి ఊపిరిపోసుకుని నిలిచింది. హైదరాబాద్‌ను ఐటీ కేంద్రంగా కేటీఆర్ తీర్చిదిద్దారు. కేసీఆర్ తెలంగాణలో రైతు రాజ్యం నిర్మించారు. దేశానికే తెలంగాణను మోడల్‌గా నిలిపింది కేసీఆర్. దీన్ని చరిత్ర ఎన్నటికీ కాదనలేదు. తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉంటూ తెలంగాణను తల్లి కోడిలా తన రెక్కల కింద కాపాడారు కేసీఆర్. గంగాజమునా తెహజీబ్ సంస్కృతిని చెక్కుచెదరకుండా కాపాడింది బీఆర్ఎస్. కేసీఆర్ హయాంలో ఈ నేలపై ఎన్‌కౌంటర్లు లేవు. తెలంగాణను ఆకలితో అల్లాడే స్థితి నుంచి బయటపడేసిన ఖ్యాతి తెలంగాణ తొలి ప్రభుత్వానికే దక్కుతుంది. జూన్ 2 స్ఫూర్తితో ఇప్పుడు రెండు విషయాలను మనం గుర్తుచేసుకోవాలి. 2014 జూన్ 2కు ముందు తెలంగాణను అన్ని రకాలుగా ధ్వంసం చేసిందెవరు? తెలంగాణ ఏ ఆధిపత్యవాదుల పాదాల కింద నలిగింది? తెలంగాణలో బడులు, విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని దుంపనాశనం చేసిన పార్టీలేవి? కోట్లాది ఎకరాల బంగారు పంటభూములను కరువు నేలగా మార్చిన విలన్లు ఎవరు? ఏ పార్టీలు? నల్లగొండను ఫ్లోరోసిస్ పెనుభూతంలా పట్టిన పెత్తందార్లెవరు? తెలంగాణను ఎన్‌కౌంటర్ల నెత్తురు ముద్దను చేసి వేలాదిమంది ప్రాణాలు పోవటానికి కారకులెవరు? ఏయే పార్టీలన్నది ఈ తరం తెలుసుకోవాలి. మొత్తంగా తెలంగాణ అస్తిత్వాన్ని అణచివేసి ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక వికాసంపై పెత్తనాలు చేస్తూ, తొక్కేసిన పార్టీలెవరివి? ఆ పార్టీల పెద్దలెవరు? 1969 స్వరాష్ట్ర ఉద్యమానికి, 1997 నుంచి మొదలైన అస్తిత్వ పోరు 2001 ఏప్రిల్ 27న టీఆర్ఎస్‌గా ఏర్పడటానికి ఏయే పార్టీలు కారణం? ఏ పార్టీల పెద్దలు కారకులు? 14 ఏండ్ల మలిదశ తెలంగాణ ఉద్యమంపై విషం కక్కిన పార్టీలు, ఆధిపత్య పెత్తందార్లెవరు? స్వరాష్ట్రం వచ్చాక కూడా పునర్నిర్మాణానికి అడుగడుగునా అడ్డంకులు సృష్టించిందెవరు? నాటి వీర తెలంగాణ సాయుధ పోరాటాన్ని, నేటి తొలి, మలి దశల స్వరాష్ట్ర ఉద్యమాలను నిర్దాక్షిణ్యంగా అణచివేసి తెలంగాణను తల్లడిల్లేలా చేసిన పెత్తందార్లెవరు? ఆనాడు, ఈనాడు తెలంగాణకు విలన్ ఎవరు? విధ్వంసకారులెవరు? తెలంగాణ



వలసపోయి వలవల ఏడ్వటానికి కారకులెవరు? 60 ఏండ్లు తెలంగాణ ప్రగతిని, సాంస్కృతిక వికాసాన్ని అణగదొక్కినవాళ్లే ఇపుడు స్వరాలు మార్చి మాట్లాడుతుండటాన్ని కొత్త తరం గమనించాలి. తెలంగాణ అస్తిత్వంపై దాడి చేసినవాళ్లే తెలంగాణ విముక్తి ప్రదాతలమని చెప్పడాన్ని ఈ నేల ఎప్పటికీ జీర్ణించుకోలేదు. మన తాతల, తండ్రుల ఏడు తరాలను యమగోసలు పెట్టినవాళ్లే ఇప్పుడు తెలంగాణ ప్రదాతలుగా మాట్లాడుతున్న విషయాన్ని నవతరం, యువతరం సంపూర్ణంగా అర్థం చేసుకోకపోతే తెలంగాణకది తీరని నష్టంగానే మిగిలిపోతుంది. జూన్ 2ను సంపూర్ణంగా అవలోకనం చేసుకుంటే తెలంగాణకు కాపలాదారులెవరో? కుట్రదారులెవరో? తెలిసిపోతుంది. తెచ్చుకున్న తెలంగాణ తెర్లుకాకుండా చూసే బాధ్యతను భుజానికి వేసుకున్నవాడే నేటి హీరో. ఆ పాత్ర పోషించగలిగిన దమ్మున్న మొనగాడు కేసీఆర్. అందుకే ఆయనను ఉటంకిస్తూనే 'దటీజ్ కేసీఆర్' అని తెలంగాణ నేల చెప్పుకొన్నది. ఆ బక్క మనిషే బడుగుల తెలంగాణకు అండగా నిలువగల మహాశక్తి. 2014 జూన్ 2కు ముందు తెలంగాణను విధ్వంసం చేసిందెవరో? 2014 తర్వాత మా నడిగూడెం చివరి భూములదాకా నీళ్లందించిన చరిత్ర ఎవరిదో ఏ ఊరినడిగినా చెప్పుద్ది. నలుగురు కూర్చునే చావళ్ల కాడ చర్చించండి. ఊరుకు కావాల్సిన అన్ని వసతులు ఎప్పుడొచ్చాయో ప్రతి తల్లి, ప్రతి తండ్రి, ప్రతి ఇంటా చర్చించుకోవడమే స్వరాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి స్ఫూర్తిగా నిలుస్తుంది. ఇది నేను బీఆర్ఎస్‌ను సమర్థిస్తూ మాత్రమే రాయటం లేదు, యావత్ తెలంగాణ సమాజంలో అతితక్కువ సమయంలో వేగవంతంగా జరిగిన పునర్నిర్మాణాన్ని నిరంతరంగా రాసిన రచయితగానే రాస్తున్నాను. ఇంద్రవెల్లిని నెత్తురుటేర్లలో ముంచిందెవరో ఇంద్రవెల్లి స్థూపం సాక్షిగా చెప్పకపోతే తెలంగాణ అర్థం కాదు. తాగు, సాగు నీళ్లు లేని తెలంగాణ తెలియకపోతే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ అర్థం కావు. 'బోలో స్వతంత్ర భారత్‌కి జై', జైజై తెలంగాణ.. జై వీర తెలంగాణ' అంటూ చిన్నప్పుడు నడిగూడెం వీధుల్లో తిరిగిన నాడు, ఆ రెండింటి గురించి తరగతి గదిలో సార్లు మాకు పాఠంలాగా చెప్పారు. తెలంగాణను ధ్వంసం చేసిందెవరు? సిరిసిల్ల, జగిత్యాల జాతరలు జరగటానికి కారకులెవరు? వీరతెలంగాణ సాయుధ పోరు ను నెత్తురుటేర్లలో ముంచిందెవరు? 1969 ఉద్యమంపై తూటాలెక్కుపెట్టి వందలాది మంది ని చంపిన పాలకులెవరు? మలిదశ ఉద్యమం మొదలవుతుంటే తెలంగాణ అస్తిత్వంపై దాడి చేసిన పార్టీలు, పాలకులెవరు? 2001 ఏప్రిల్ 27 నుంచి 14 ఏండ్ల సుదీర్ఘ పోరును రాజకీయ ప్రక్రియ ద్వారా నడిపిందెవరు? ఆ బక్క మనిషి ఒక్కడే పిడికిలి బిగించి 'జై తెలంగాణ' అని దిక్కులు పిక్కటిల్లేలా అరుసుకుంటూ పోతుంటే స్వరాష్ట్ర ఉద్యమాన్ని అణచివేసిన దొరలెవరు? 14 ఏండ్ల పోరులో తెలంగాణ బిడ్డలు ఆత్మబలిదానాలు చేసుకునేందుకు కారకులెవరు? ఆ పార్టీలేవి? అసెంబ్లీలో తెలంగాణ పదం ఉచ్ఛరిస్తే అడ్డుపడ్డదెవరు? అసలు తెలంగాణకు విలన్లు ఎవరు? హీరోలు ఎవరు? ఈ తరం పిల్లలు అడిగే ప్రశ్నలకు గత చరిత్ర సమాధానం చెప్పాలి. స్వరాష్ట్రం కోసం జరిగిన సమర చరిత్రను పిల్లలకు తరగతి గదుల్లో చెప్పాలి.

# డాలస్‌లో విజయ గర్జన




డాలస్‌లో జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు ప్రతీ తెలంగాణ బిడ్డకు గర్వకారణం. ఈ ఉత్సవాలకు తెలంగాణ అభివృద్ధి ప్రదాత, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరుకానుండటం దీని ప్రాధాన్యతను మరింత ఇనుమడింపజేయనున్నది. ప్రపంచం నలుమూలల నుంచి తెలంగాణ బిడ్డలు ఎంతో ఉత్సాహంతో డాలస్‌కు చేరుకుంటున్నారు. ఇది ఒక వేడుక కాదు, తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్షల సాఫల్యానికి, బీఆర్ఎస్ పార్టీ అలుపెరుగని ప్రస్థానంలో ఒక సువర్ణాధ్యాయానికి ప్రతీక. ఆరు దశాబ్దాల పాటు సాగిన అకుంఠిత పోరాటానికి, అమరవీరుల త్యాగాలకు, విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు, రైతులు, కార్మికులు, సకల జనుల ఆకాంక్షలకు దక్కిన ప్రతిఫలమే తెలంగాణ. ఈ మహోద్యమానికి ఊపిరులూది, దాన్ని ఒక తార్కిక ముగింపునకు తీసుకువచ్చిన ఘనత నిస్సందేహంగా కేసీఆర్‌కే దక్కుతుంది. సమైక్య పాలకుల నిర్లక్ష్యానికి, వివక్షకు గురవుతున్న తెలంగాణ గోసను చూడలేక పదవులను తృణప్రాయంగా వదిలి, 2001 ఏప్రిల్ 27న టీఆర్ఎస్ పార్టీని స్థాపించిన కేసీఆర్ తెలంగాణ సాధనే ఏకైక లక్ష్యంగా ఉద్యమ శంఖారావం పూరించారు. పద్నాలుగేండ్ల పాటు ఆయన చేసిన పోరాట ఫలితంగా తెలంగాణ స్వప్నం సాకారమైంది. రాష్ట్రంగా ఆవిర్భవించే నాటికి తెలంగాణ అనేక సమస్యలతో సతమతమవుతున్నది. ఈ తరుణంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఒక స్పష్టమైన, దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకుసాగారు. వ్యవసాయం, సాగునీటిపారుదల, విద్యుత్తు, పరిశ్రమలు, విద్య, వైద్యం, సంక్షేమం వంటి కీలక రంగాల్లోనూ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. ఉద్యమ నినాదమైన నీళ్లు, నిధులు, నియామకాలను సాకారం చేశారు. ఈ ప్రగతి ప్రస్థానాన్ని 'ది ఎకానమిస్ట్' వంటి అంతర్జాతీయ పత్రికలు కొనియాడాయి. అయితే, మార్పు పేరిట మాయమాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ, హామీల అమల్లో విఫలమైన కాంగ్రెస్ పట్ల అతి తక్కువ కాలంలోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. బీఆర్ఎస్ పాలనలోని సుస్థిరతను, కేసీఆర్ నాయకత్వంలోని దార్శనికతను ప్రజలు ఇప్పుడు మళ్లీ గుర్తుచేసుకుంటున్నారు. తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం బీఆర్ఎస్‌తోనే సురక్షితం. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, సమగ్రాభివృద్ధి బీఆర్ఎస్‌తోనే ముడిపడి ఉన్నాయనేది చారిత్రక సత్యం. బీఆర్ఎస్ రాజకీయ పార్టీ మాత్రమే కాదు, అదొక ఉద్యమం. తెలంగాణ ప్రజల ఆకాంక్షల ప్రతిరూపం, వారి గుండె చప్పుడు. ఉద్యమంలోనూ, ఆ తర్వాత నవ తెలంగాణ పునర్నిర్మాణంలోనూ, ఇప్పుడూ.. ప్రవాస తెలంగాణ బిడ్డలు పోషించిన, పోషిస్తున్న పాత్ర ఎనలేనిది. మాతృభూమి అభివృద్ధికి ఎన్నారైలు అందిస్తున్న చేయూత, బీఆర్ఎస్ పార్టీకి వారు ఇస్తున్న నైతిక మద్దతు వెలకట్టలేనివి. డాలస్ వేడుకలు వారి అచంచలమైన అభిమానానికి, తెలంగాణ పట్ల వారికున్న ప్రేమకు నిదర్శనం. భవిష్యత్తులోనూ మహేష్ బిగాల సారథ్యంలో ఎన్నారైలు బీఆర్ఎస్‌ను బలోపేతం చేసేందుకు భాగస్వాములు కావాలని, వారి మేధస్సును, వనరులను తెలంగాణ అభివృద్ధి కోసం అందించాలని ఆకాంక్షిస్తున్నా. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం తథ్యం. కేసీఆర్ దార్శనిక నాయకత్వంలో, కేటీఆర్ సారథ్యంలో, హరీశ్‌రావు కార్యదక్షతతో మరోసారి అధికార పగ్గాలు చేపట్టి, ప్రజాసేవకు పునరంకితమవుతుంది. ఈ లక్ష్య సాధనకు మనమందరం సైనికుల్లా పనిచేయాలి.

# అతనొక్కడే తెలంగాణకు రక్ష!



నికార్సయిన తెలంగాణ బిడ్డలు రాజకీయ పార్టీలకు అతీతంగా తమ ఉద్యమ వారసత్వాన్ని గుర్తుచేసుకుంటూ చెప్పుకొనే అంశాలు ఎన్నెన్నో! నెహ్రూ చేసిన అన్యాయపు విలీనం, తుంగలో తొక్కిన ముల్కీ నిబంధనలు, పెద్ద మనుషుల ఒప్పందాలు, పాల్వంచ కేటీపీఎస్‌లో రాజుకున్న తొలిదశ ఉద్యమం, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ దాష్టీకం, ఉద్యమకారులపై కాల్పులు, అమరుల త్యాగాలు, డిక్లరేషన్‌లు, ఐక్య కార్యాచరణలు! 1969 ఉద్యమాన్ని రాజేసి తెలంగాణ అంతటికీ వ్యాపింపజేసిన ఘనత కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్)లోని తెలంగాణ నాయకులు, వారికి మార్గదర్శకత్వం వహించిన టీఎన్‌జీవో పాల్వంచ అధ్యక్షుడు వీఎల్ నరసింహారావు, ఇల్లందుకు చెందిన కొంశెట్టి రామదాసు, ఉపాధ్యాయ సంఘం నేత రామసుధాకర్ రాజులకు దక్కుతుంది. కాంగ్రెస్ పార్టీ చేసిన బాసలు, తప్పిన హామీలు, చేసిన మోసాలకు తెలంగాణ మూడున్నర దశాబ్దాలు తల్లడిల్లింది, కేసీఆర్ ఎంట్రీ దాకా! తెలంగాణ చరిత్రను, గోసను పూర్తిగా అర్థం చేసుకున్న కల్వకుంట్ల చంద్రశేఖరరావు రాష్ట్రం సాధించేదాకా నిదురలేదు అంటూ మలిదశ భేరీ మోగించిన్రు, కాంగ్రెస్-బీజేపీల మెడ మీద కత్తిపెట్టి తెలంగాణ సాధించిన్రు. అంతటి ఘన చరిత్ర కలిగిన తెలంగాణను మలిదశ స్ఫూర్తి నుంచి మలినదశకు చేరుస్తున్న ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి, ఆజన్మ తెలంగాణ వ్యతిరేకి ఎనుముల రేవంత్ రెడ్డి! అమరుల త్యాగాల ఫలంగా, సకలజనుల స్వప్నాల వరంగా, కేసీఆర్ నాయకత్వ పటిమ కారణంగా సాకారమైన తెలంగాణ పదేండ్ల స్వపరిపాలనతో అభివృద్ధి సంక్షేమ సూచీలలో దేశంలోనే సమున్నతంగా నిలబడింది. అట్లాంటి తెలంగాణ గత ఏడాదిన్నర కాంగ్రెస్ నిర్వాకంలో భర్తృహరి చెప్పిన గంగానదిలా సర్వభ్రష్టత పొందింది. దేశ అత్యున్నత న్యాయస్థానం సహా సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ కూడా దురన్యాయాలపై గళం ఎత్తకుండా ఉండలేకపోతున్నరు. ఊర్లల్లో కరెంట్ పోతే 'జై కాంగ్రెస్' అంటూ వ్యంగ్య నినాదాలు ప్రజలనుంచే వస్తున్నయి. 'మూడు రంగుల జెండా పట్టి' అంటూ సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డిలపై తమదైన రీతిలో తిరగబడుతున్నరు ప్రజానీకం. 'యాడ ఉన్నవు కేసీఆర్ సారు%ొ% తొందరగా రా!, కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌ల రూపంలో మీ ఆశీర్వచనాల కోసంబీ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయిన బాలింతలు మేనమామ వలె మీరు ఇచ్చే కిట్స్ కోసం ఎంతోమంది వెయ్యికళ్లతో ఎదురుచూస్తున్నరు' అంటూ వలపోస్తున్నరు నెటిజన్ రాఘవ శ్రీని. అకాల వర్షాలు, ముందస్తు వర్షాల వల్ల కురిసిన నీటి కంటే, పంట నీళ్ళపాలై రైతు కంట ఒలికిన నీరే ఎక్కువ! 'కేసీఆర్‌ను మిస్ అయితున్నం. కొద్దిలో మోసపోయినం, ఆయనను పోగొట్టుకున్నం. కుటుంబాన్ని సాదే పెద్ద కొడుకును ఇప్పుడు సరిగా తెలుసుకుంటున్నం. నాటి పాలన మరలా రావాలి' అంటూ రైతులు, మహిళలు కన్నీళు పెట్టుకుంటున్నరు. రేవంత్‌ను శాపనార్థాలు పెడుతున్నరు. కేసీఆర్ జన హృదయాల్లో చెరగని ముద్ర వేసింది అభివృద్ధి, సంక్షేమం, ఆత్మగౌరవ ప్రదాతగా. ఆయనే ఎన్నోసార్లు చెప్పినట్టు రాజకీయం ఆయనకు క్రీడ కాదు, మహత్తరమైన టాస్క్! కాబట్టే ఆయన పబ్లిక్‌లో నూ, ప్రైవేట్‌లోనూ ఒకలాగనే ఉంటరు, ఆలోచిస్తరు, అమలుపరుస్తరు! ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా పార్టీ నాయకుల మీటింగ్‌లో కేసీఆర్ మాకు చెప్పిన విషయాలివి. 'తెలంగాణ సాధించుకొని మనం అధికారంలోకి వచ్చినప్పుడు ఈ రాష్ట్రాన్ని మేటి శక్తిగా ఎట్ల నిలపాలనే అంశంపై ఎంతో మేధోమథనం జరిగింది. ఎందరెందరో నిష్ణాతులను పిలిపించినం. డాక్టర్ జి.ఆర్.రెడ్డితో కూడా మాట్లాడిన. ఆయన ఆర్థికరంగంలో, ముఖ్యంగా పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్, కేంద్ర-రాష్ట్ర ఆర్థిక సంబంధాలు, ఆర్థిక ప్రణాళికలలో దేశంలోనే అత్యుత్తమ అనుభవం కలిగినవారు. 'రెడ్డి సాబ్, కొత్త రాష్ట్రానికి మీ సేవలు కావాలి. మిమ్మల్ని సమున్నత రీతిలో గౌరవించుకుంటం, దయచేసి రండి' అని అడిగిన. ఆయన నా మాట మన్నించి వచ్చిన్రు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సలహాదారుగా నియమించినం, కేబినెట్ హోదా ఇచ్చినం. ఆయన సలహాలు, సూచనలతో అనతి కాలంలోనే ఆర్థికంగా నిలదొక్కుకున్నం. ఇట్ల అన్నిరంగాల నిపుణులను రప్పించినం. తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపి, రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం గణనీయంగా పెంచినం. దుబారా ఖర్చులు చేయలేదు. కడుపు కట్టుకొని పనిచేసినం. ఒక ఉదాహరణ చెప్తా.. అంతకుముందు ఉమ్మడి రాష్ట్ర సీఎం కాన్వాయ్‌లో మొత్తం నల్లరంగు కార్లు ఉండేవి. నాకు ఆ రంగు నచ్చదు. కొత్త కార్లు కొందాం అన్నరు అధికారులు. నేను వద్దన్న. కార్ల కలర్ మొత్తం గీకించి తెల్ల పేయింట్ వేయించి వాడుకున్న. సీఎం సాబ్ మీరు ఇంత పిసినారా? అని అప్పటి గవర్నర్ నరసింహన్ అన్నరు. అట్లా తిప్పలు పడ్డం రాష్ట్రం కోసం.' 'ఇంటా బయటా మనను ఎవరూ నమ్మడం లేదు, గుడి దగ్గర చెప్పులు ఎత్తుకుపోయే దొం గల్లా చూస్తున్నరు' అంటూ ఏడాదిన్నర తన పాలనాలేమి ఫలితాలను పూసగుచ్చినట్టు చెప్తున్నారు రేవంత్‌రెడ్డి. కాగల కార్యం గంధర్వులు తీరుస్తున్నరన్న సంబురం తెలంగాణ ద్రోహ బీజేపీది. ఈ రెండు పార్టీల ఏకైక శత్రువు బీఆర్ఎస్! జాతీయ పార్టీల హ్రస్వదృష్టికీ, బీఆర్ఎస్ సువిశాలత్వానికీ జరుగుతున్న సమర సందర్భం ఇది. గతపు అవలోకనం చేస్తూ లోతుగా, స్థిరంగా భవిష్యత్తు దృష్టితో మాట్లాడుతరు. చెన్నారెడ్డి సాబ్, అంజయ్య సాబ్ అంటూ గౌరవంగా మాట్లాడుతరు. ఎవరు చూస్తున్నా, చూడకపోయినా ఆయనది ఒకే తీరు. సందర్భశుద్ధి, వాక్శుద్ధి, చిత్తశుద్ధి మూర్తీభవించిన అరుదైన నాయకులాయన! ఇప్పుడు కంపేర్ చేయండి మీరే. 'అప్పులు పుడుతలేవు, మౌలిక సదుపాయాల కోసం 500 కోట్లు కూడా ఖర్చు చేయలేకపోతున్న. ఉద్యోగులారా%ొ% మీరు నడిపి చూపండి ప్రభుత్వాన్ని, నన్ను కోసినా పైసా రాదు' అంటూ కాడి కిందపారేసే ప్రస్తుత ముఖ్యమంత్రి! ఆయన అసమర్థత వల్ల, భవిష్యత్తు దృష్టి లేకపోవడం వల్ల, వీధి రౌడీ లాంటి దుందుడుకు ఆగడాల వల్ల రాష్ట్ర ప్రతిష్ట అడుగంటిపోయింది. రాష్ట్ర పాలకుడికి ఉండాల్సిన ఏ ఒక్క లక్షణమూ లేదాయనకు. ఇంకా తాను మిడ్జిల్ జెడ్పీటీసీనే అనుకుంటున్నరు. నోరు పెగులుతున్నదీ కానీ స్థాయి పెరగడం లేదు. నేడు తెలంగాణ ఒక విఫల రాష్ట్రం. పదేండ్ల కేసీఆర్ పాలన నాటి పురోగతిని మట్టిపాలు చేసిండు రేవంత్ రెడ్డి. కోర్టుల జోక్యం లేకుండా ప్రజా ప్రయోజనాలు నెరవేరడం లేదు. మంత్రులు, అధికారులు ఎవరూ ఎవరినీ లెక్కచేయడం లేదు. హోటళ్లలో మెనూ లాగ మంత్రుల చాంబర్లలో అలిఖిత కమిషన్ టారిఫ్ నడుస్తున్నది. రేవంత్ రెడ్డిని కంటికి రెప్పలా కాపాడుతున్నరు నరేంద్ర మోదీ %-% రాహుల్ గాంధీ ద్వయం! రాహుల్‌గాంధీకి మూట, నరేంద్ర మోదీకి మాట ఇచ్చిన్రు రేవంత్ రెడ్డి. కాబట్టే, కాలజ్ఞాని వీరబ్రహ్మం చెప్పిన ఆకు, రాయిలా ఒకరికొకరు తోడు ఉన్నరు! గాలికి కొట్టుకుపోకుండా ఆకును రాయి, వానకు తడవకుండా రాయిని ఆకు కాపాడుతున్నయి. రెండు జాతీయ పార్టీలు కలిసి ముంచుతున్నయి తెలంగాణను. 'ఇంటా బయటా మనను ఎవరూ నమ్మడం లేదు, గుడి దగ్గర చెప్పులు ఎత్తుకుపోయే దొం గల్లా చూస్తున్నరు' అంటూ ఏడాదిన్నర తన పాలనాలేమి ఫలితాలను పూసగుచ్చినట్టు చెప్తున్నారు రేవంత్‌రెడ్డి. కాగల కార్యం గంధర్వులు తీరుస్తున్నరన్న సంబురం తెలంగాణ ద్రోహ బీజేపీది. ఈ రెండు పార్టీల ఏకైక శత్రువు బీఆర్ఎస్! జాతీయ పార్టీల హ్రస్వదృష్టికీ, బీఆర్ఎస్ సువిశాలత్వానికీ జరుగుతున్న సమర సందర్భం ఇది. తెలంగాణ క్షేమం కోరేవారు ఒక్క గొంతుతో, మొక్కవోని చిత్తశుద్ధితో ఉండాల్సిన తరుణం ఇది. ఇదేదో వ్యాసాలు రాసుకునేవారి, వేసుకునేవారి గోల కాదు, ఒక క్షేత్రస్థాయి ఉదాహరణ చెప్తా, వినండి! "ఈ మధ్య స్నేహితులతో కలిసి పాలమూరు జిల్లాలో ప్రయాణం చేస్తున్న. ఒకచోట విరామం కోసం చెట్టునీడన ఆగిన. పక్కనే ఉన్న రైతు వచ్చి మాటలు కలిపిండు. 'పెద్దయ్యా బాగున్నరా?' అనడిగిన. కోపంగా నిప్పులు కక్కుతూ 'ఏం బాగుండేది? దరిద్రం పట్టించిండ్లు కాంగ్రెసోల్లు' అన్నడు. 'మీరే గదయ్యా ఎన్నుకున్నరు' అన్న. 'తప్పయింది, కేసీఆర్ సారు కంచం నిండా అన్నము, చేతిలో లడ్డు పెట్టి చూసుకున్నడు. వీడు ఇంకో లడ్డుపెడతా, అన్నం పక్కల అప్పడాలు ఇస్తా అంటే ఆశ పడ్డం. కానీ కంచంలో అన్నం, చేతిలో ఉన్న లడ్డు లాక్కుంటడని అనుకోలే. భ్రష్టుపట్టించిండు. తప్పయింది సారు. మల్ల కేసీఆర్ సారే రావాలి. వీళ్లు ఆశబెట్టి మోసం జేసిన్రు' అన్నడు. ఆ రైతు మాటలకి బాధపడుతూ అక్కడి నుంచి కదిలినం" అంటూ తన అనుభవం పంచుకున్నరు టాటా సంస్థ విశ్రాంత సీనియర్ అధికారి, ప్రయోగాత్మక రైతు పాశం వెంకటేశ్వరరెడ్డి! ప్రజలు ఒక్కటైతున్నరు మిత్రులారా. కష్టాలు వారిని ఏకం చేస్తున్నవి. వారితో మమేకం కావాల్సింది ఇపుడు బుద్ధిజీవులే. జనం బతుకుల బాగు కోసం, పూర్వవైభవం కోసం కేసీఆర్‌కు దన్నుగా నిలబడాలి మనమంతా. అతనొక్కడే రక్ష. ఇదే, రాష్ట్రావతరణ సందర్భంగా ప్రతి తెలంగాణ బిడ్డా పూనాల్సిన దీక్ష! జై తెలంగాణ!!

# విముక్తి రాగమై!



మా నీళ్లు మా నిధులు మా కొలువులు మాకే దక్కాలంటు అరవై ఏండ్ల మా కల నిజం కావాలంటు విముక్తి రాగాలను ఆలపిస్తూ.. కొట్లాడి సాధించిన ఈ తెలంగాణ కోట్లాది ప్రజలున్న నా తెలంగాణ అమరవీరులను గన్న ఈ తెలంగాణ ఆకుపచ్చని ఆకాంక్షల నా తెలంగాణ సంస్కృతీ సంపదా విరిసింది ఇక్కడ సహనమూ సమరమూ కలిసుండు ఇక్కడ కవి గాయక హృదయాలు ఉప్పొంగునీనేల కమనీయ కావ్యాలు ఒలికేటిదీనేల యాసభాషల తెలుగు పలికేటి చోటు ఉద్యమాలు ఊపిరిగ ఉరికేటి ఈ చోటు కాకతి రుద్రమ్మ నడయాడిన ఈ నేల కాళోజీ ధిక్కార ధార పారిన నేల సమ్మక్క సారక్క తిరగాడిన ఈ చోటు చిట్యాల ఐలమ్మ గళమెత్తిన చోటు పసిడి నవ్వుల తంగేళ్ళు పూసేటి నేల పాలపిట్ట పరుగుల్లు తీసేటి ఈ నేల మన ఆశ మన శ్వాస మరవద్దు మనమంత! మమత సమత మనదంటు సాగుదాము మనమంత! ఆశయాల బాటలో నడుద్దాము మనమంత ఆత్మగౌరవం తోటి బతుకుదాము మనమంతా!

# గుడ్ న్యూస్.. తగ్గిన ఎల్‌పీజీ గ్యాస్ ధర.. ఏ నగరాల్లో ఎంత ఉందంటే..

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ , హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వంటి ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు ప్రతి నెల మొదటి రోజున ఏవియేషన్ టర్బైన్ ఇంధనం మరియు వంట గ్యాస్ ధరలను సవరిస్తాయి. ఈ సవరణలు అంతర్జాతీయ మార్కెట్లో ఇంధన ధరలు మరియు విదేశీ మారకపు రేట్లలో హెచ్చుతగ్గుల ఆధారంగా ఉంటాయి. వాణిజ్య అవసరాల కోసం ఉపయోగించే ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ల ధరలను చమురు కంపెనీలు తగ్గించాయి. 19 కిలోల సిలిండర్ ధరను రూ.24మేర తగ్గించినట్టుగా దేశీయ చమురు కంపెనీలు ప్రకటించాయి. రోజువారీ కార్యకలాపాలకు 19 కిలోల సిలిండర్లపై ఆధారపడే రెస్టారెంట్లు, హొటళ్ళు, ఇతర వాణిజ్య సంస్థలకు ఇది పెద్ద ఉపశమనంగా చెప్పాలి. తగ్గిన ధరలు వెంటనే అమల్లోకి వస్తాయని వెల్లడించాయి. దీంతో ఢిల్లీలో రూ. 1,723.50లు కాగా, కోల్‌కతాలో రూ. 1,826, ముంబైలో రూ. 1,674.50, చెన్నైలో రూ. 1,881, హైదరాబాద్?లో రూ. 1969, విజయవాడలో రూ.1880.50లగా ఉంది. ఇకపోతే,ఈ ధరలు ఆయా నగరాలను బట్టి మారుతుంటాయి. ఎందుకంటే, స్థానిక పన్నులు, రవాణా ఖర్చులు రాష్ట్రాలను బట్టి మారుతాయి. వాణిజ్య ధరలు వరుసగా మూడవ నెల కూడా తగ్గుతున్నాయి. మే ప్రారంభంలో, చమురు కంపెనీలు 19 కిలోల వాణిజ్య %ాూ+% సిలిండర్ ధరను రూ.14.50 తగ్గించాయి. అంతకు ముందు, ఏప్రిల్ 1న కూడా రూ.41 తగ్గించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ,



భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ , హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వంటి ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు ప్రతి నెల మొదటి రోజున ఏవియేషన్ టర్బైన్ ఇంధనం మరియు వంట గ్యాస్ ధరలను సవరిస్తాయి. ఈ సవరణలు అంతర్జాతీయ మార్కెట్లో ఇంధన ధరలు మరియు విదేశీ మారకపు రేట్లలో హెచ్చుతగ్గుల ఆధారంగా ఉంటాయి.

# మీ భార్య పేరు మీద ఇల్లు కొంటున్నారా? ఇలా రిజిస్టర్ చేసుకోండి.. లక్షల రూపాయలు ఆదా!



ఇల్లు కొనుగోలు చేసేటప్పుడు అమ్మకపు ధరలో కొంత శాతంగా స్టాంప్ డ్యూటీ చెల్లించబడుతుంది. మహారాష్ట్రలో ఈ రేటు సాధారణంగా పురుషులకు 6 శాతం వరకు ఉంటుంది. అయితే ఇల్లు ఒక మహిళ పేరు మీద రిజిస్టర్ చేయబడితే వారికి రేటు.. ప్రస్తుత ద్రవ్యోల్బణ యుగంలో ఇల్లు కొనడం అనేది ఒక సాధారణ వ్యక్తి జీవితంలో అతిపెద్ద ఆర్థిక అడుగు. అటువంటి పరిస్థితిలో మీరు కొన్ని ప్రభుత్వ ప్రోత్సాహకాలను సరిగ్గా ఉపయోగించుకుంటే ఇల్లు కొనేటప్పుడు లక్షల రూపాయలు ఆదా చేయవచ్చు. ముఖ్యమైన మార్గాలలో ఒకటి ఇంటిని నేరుగా భార్య లేదా ఏదైనా స్త్రీ పేరు మీద నమోదు చేయడం మహిళలను ప్రోత్సహించడానికి, వారి ఆర్థిక భాగస్వామ్యాన్ని పెంచడానికి మహారాష్ట్ర ప్రభుత్వంతో సహా అనేక రాష్ట్ర ప్రభుత్వాలు గృహ కొనుగోళ్లపై స్టాంప్ డ్యూటీలో ప్రత్యేక ఉపశమనం కల్పించాయి. ముఖ్యంగా మహారాష్ట్రలో మహిళా కొనుగోలుదారులకు స్టాంప్ డ్యూటీపై 1 శాతం తగ్గింపు అందిస్తోంది. ఈ మొత్తం చిన్నదిగా అనిపించినప్పటికీ, కోట్ల విలువైన లావాదేవీలలో లక్షల రూపాయలు ఆదా చేయవచ్చు.

### స్టాంప్ డ్యూటీ మినహాయింపు అంటే ఏమిటి?

ఇల్లు కొనుగోలు చేసేటప్పుడు అమ్మకపు ధరలో కొంత శాతంగా స్టాంప్ డ్యూటీ చెల్లించబడుతుంది. మహారాష్ట్రలో ఈ రేటు సాధారణంగా పురుషులకు 6 శాతం వరకు ఉంటుంది. అయితే ఇల్లు ఒక మహిళ పేరు మీద రిజిస్టర్ చేయబడితే వారికి రేటు 5 శాతం మాత్రమే. ఉదాహరణకు ఒక ఇంటి విలువ రూ.50 లక్షలు అయితే పురుష కొనుగోలుదారుడు రూ.3 లక్షలు స్టాంప్ డ్యూటీ (6%) గా చెల్లించాలి. కానీ అదే ఇంటిని ఒక మహిళ పేరు మీద కొనుగోలు చేస్తే, అప్పుడు సుంకం రూ. 2.5 లక్షలు (5%) మాత్రమే. అంటే రూ.50 వేలు ఆదా అవుతుంది.

### ఈ ప్రయోజనాలను పొందడానికి కొన్ని షరతులు:

ఇల్లు పూర్తిగా స్త్రీ పేరు మీద రిజిస్టర్ అయి ఉండాలి.

కొన్ని రాష్ట్రాల్లో ఉమ్మడి యాజమాన్యం విషయంలో కూడా పాక్షిక మినహాయింపు లభిస్తుంది.

ఒక మహిళ పేరు మీద ఇల్లు కొనుగోలు చేసి కొన్ని సంవత్సరాల తర్వాత మరొకరి పేరు మీదకు బదిలీ చేసినట్లయితే మినహాయింపును రద్దు చేయవచ్చు.

### ఇతర ప్రయోజనాలు:

చాలా బ్యాంకులు మహిళా గృహ కొనుగోలుదారులకు తక్కువ వడ్డీ రేట్లకు గృహ రుణాలను అందిస్తున్నాయి.

ఇంటిపై స్త్రీ పేరు ఉండటం వల్ల భవిష్యత్తులో ఆదాయం ఆధారంగా పన్ను ఉపశమనం పొందడంలో కూడా సహాయపడుతుంది.

మహిళా సాధికారత ప్రోత్సహించబడుతుంది. అలాగే ఇంట్లో వారి హక్కులు పెరుగుతాయి.

### ఇలా రిజిస్టర్ చేసుకోండి:

ఇల్లు కొనే ముందు రిజిస్ట్రేషన్ కి వెళ్ళే ముందు ఎవరి పేరు మీద యాజమాన్యం కావాలో నిర్ణయించుకోండి. డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సమయంలో మీరు మహిళా కొనుగోలుదారు అని పేర్కొనండి. అలాగే సంబంధిత డాక్యుమెంట్లతో పాటు డిస్కౌంట్ కోసం దరఖాస్తు చేసుకోండి.

# ఏసీని స్లీప్ మోడ్‌లో పెడితే విద్యుత్ బిల్లులు తగ్గుతుందా?

మరోవైపు, మీరు ని స్లీప్ మోడ్‌లో నడుపుతున్నప్పుడు, థర్మోస్టాట్ ఉష్ణోగ్రత స్వయంచాలకంగా గరిష్టంగా 2 కి పెరుగుతుంది. అయితే, రాత్రిపూట బయట ఉష్ణోగ్రత కూడా తగ్గుతుంది. అందుకే ఇది మిమ్మల్ని ప్రభావితం చేయదు. ఈ మోడ్‌లను బాగా అర్థం చేసుకోవడానికి, మీరు రెండింటినీ.. ఎయిర్ కండిషనర్లు ప్రధానంగా 6 మోడ్‌లను కలిగి ఉంటాయని మీకు తెలిసి ఉండవచ్చు. ఇందులో స్లీప్ మోడ్, ఎనర్జీ సేవర్ మోడ్ కూడా ఉన్నాయి. అందుకే స్లీప్ మోడ్ నిజంగా విద్యుత్తును ఆదా చేస్తుందా? అలాగే, స్లీప్ మోడ్ ఎనర్జీ సేవర్ మోడ్ కంటే ఎలా భిన్నంగా ఉంటుందో తెలుసుకుందాం. స్లీప్ మోడ్, ఎనర్జీ సేవర్ మోడ్ మధ్య తేడాను గుర్తించలేకపోవడం వల్ల, రాత్రిపూట ఏసీని ఏ మోడ్‌లో నడపాలో ప్రజలకు అర్థం కాదు. మీకు కూడా అలాంటి గందరగోళం ఉంటే ఏసీలో ఈ రెండు లక్షణాల మధ్య వ్యత్యాసాన్ని తెలుసుకుందాం. స్లీపింగ్ మోడ్ అనేది రాత్రిపూట ఉపయోగించేది. ఈ సెట్టింగ్‌లో థర్మోస్టాట్ ఉష్ణోగ్రత గరిష్టంగా 2 గంటల పాటు ప్రతి గంటకు 0.5 లేదా 1 డిగ్రీ పెరుగుతుంది. అదే సమయంలో ఎనర్జీ సేవర్ మోడ్ విద్యుత్తును ఆదా చేయడం కోసం. ఎందుకంటే ఏసీ అనేది ఎక్కువ విద్యుత్తును వినియోగించే ఎలక్ట్రానిక్ పరికరం. దీని కారణంగా వేసవిలో విద్యుత్ బిల్లు ఎక్కువగా వస్తుంటుంది. అందువల్ల బిల్లును తగ్గించడానికి, తయారీ కంపెనీలు లలో ఈ మోడ్‌ను అందిస్తున్నాయి. ఏసీ ఎనర్జీ సేవర్ మోడ్‌లో నడుస్తున్నప్పుడు విద్యుత్తును ఆదా చేయడానికి కంప్రెసర్ తరచుగా ఆఫ్ అవుతుంది. మరోవైపు స్లీప్ మోడ్‌లో థర్మోస్టాట్ ఉష్ణోగ్రత ఎక్కువగా సెట్ చేస్తే విద్యుత్ వినియోగం తగ్గుతుంది. థర్మోస్టాట్ ఉష్ణోగ్రత తక్కువగా ఉంటే, విద్యుత్ వినియోగం అంత ఎక్కువగా ఉంటుంది. థర్మోస్టాట్ ఉష్ణోగ్రత అంటే మీరు మీ ని నడిపే ఉష్ణోగ్రత. ఉదాహరణకు.. మీరు




18? వద్ద %ాూజ% నడిపితే విద్యుత్ బిల్లు ఎక్కువగా ఉంటుంది. మీరు 24? వద్ద ఏసీ నడిపితే బిల్లు తక్కువగా ఉంటుంది. ఎనర్జీ సేవర్ మోడ్, స్లీప్ మోడ్ రెండూ విద్యుత్తును ఆదా చేస్తాయి. స్లీప్ మోడ్ రాత్రిపూట మాత్రమే ఉపయోగించబడుతుంది. అయితే ఎనర్జీ సేవర్ మోడ్‌ను ఎప్పుడైనా ఉపయోగించవచ్చు. ఎనర్జీ సేవర్ మోడ్‌లో ని నడపడం ద్వారా, కంప్రెసర్ తరచుగా ఆపివేయబడటం ద్వారా ఇది కూలింగ్‌ను తగ్గిస్తుంది. అందువల్ల, మీరు ఏసీ పూర్తి ఆనందాన్ని పొందలేరు. మరోవైపు, మీరు ఏసీని స్లీప్ మోడ్‌లో నడుపుతున్నప్పుడు, థర్మోస్టాట్ ఉష్ణోగ్రత స్వయంచాలకంగా గరిష్టంగా 2ిీకి పెరుగుతుంది. అయితే, రాత్రిపూట బయట ఉష్ణోగ్రత కూడా తగ్గుతుంది. కాబట్టి ఇది మిమ్మల్ని ప్రభావితం చేయదు. ఈ మోడ్‌లను బాగా అర్థం చేసుకోవడానికి, మీరు రెండింటినీ ఒక్కొక్కటిగా పరీక్షించి, మీకు బాగా సరిపోయే దానిపై రాత్రిపూట మీ మోడ్‌ను అమలు చేయవచ్చు.

# ప్రపంచంలోనే మొట్ట మొదటి డాల్బీ అట్మాస్‌తో మహీంద్రా థార్




ప్రసిద్ధ లలో ఒకటైన మహీంద్రా థార్ కొత్త ఫీచర్లతో అప్‌డేట్ చేసింది. దీని వేరియంట్ డాల్బీ అట్మాస్‌తో అప్‌డేట్ చేసింది కంపెనీ. దీనితో ఇది 4-ఛానల్ ఇమ్మర్సివ్ ఆడియో సిస్టమ్‌తో డాల్బీ అట్మాస్‌ను ఉపయోగించిన ప్రపంచంలోనే మొట్టమొదటి గా నిలిచింది. ఇది వాహనదారుల ప్రయాణాన్ని గతంలో కంటే మెరుగ్గా చేస్తుంది. థార్ రాక్స్‌లో డాల్బీ ఆటమ్స్ జోడించిన తర్వాత డ్రైవింగ్ మునుపటి కంటే ఎలా మెరుగ్గా మారుతుంది.ఈ ఎస్‌యూవీ

థార్ రాక్స్ భారత మార్కెట్‌లో చాలా ప్రజాదరణ పొందిన మోడల్. ఈ అద్భుతమైన ఫీచర్‌ను థార్ రాక్స్ ఏఎక్స్7ఎల్ వేరియంట్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చింది. కారు లోపల వినియోగదారులకు వ్యక్తిగత కచేరీ హాల్ అనుభూతిని ఇచ్చేలా ఆడియో సిస్టమ్‌ను డిజైన్ చేశారు.. మహీంద్రా థార్ రాక్స్ ఎస్‌యూవీ ఆటోమోటివ్ ప్రపంచంలో ఒక కొత్త అధ్యాయం ప్రారంభించింది. డాల్బీ అట్మాస్ సౌండ్ టెక్నాలజీని పొందిన ప్రపంచంలోని తొలి ఎస్‌యూవీగా ఇది నిలిచింది. భారతదేశంలోని ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టంలో గానా యాప్ అనుసంధానం చేశారు. దీని ద్వారా ప్రయాణికులు సాంగ్స్‌ను వినే అవకాశం ఉంటుంది. ప్రీమియం 9-స్పీకర్ హర్మాన్ కార్డాన్ ఆడియో సిస్టంతో నాలుగు ఛానెళ్ల లీనమయ్యే ఆడియో డాల్బీ అట్మాస్ సమకూర్చింది.

### డాల్బీ అట్మాస్‌తో థార్

మహీంద్రా థార్ దాని బలమైన నిర్మాణం, ఆఫ్-రోడింగ్‌కు ప్రసిద్ధి చెందింది. కానీ ఇప్పుడు ఇది సంగీత ప్రియులకు కూడా మొదటి ఎంపిక కానుంది. డాల్బీ అట్మాస్‌ను జోడించిన తర్వాత కారులో సంగీత అనుభవం మీరు కచేరీ హాలులో కూర్చున్నట్లుగా ఉంటుంది. మీరు నగరంలో ఉన్నా లేదా అటవీ మార్గంలో ప్రయాణం చేస్తున్నా దీనిలో అందుబాటులో ఉన్న 9-స్పీకర్ల హర్మాన్ కార్డాన్ ఆడియో సిస్టమ్ మీ ప్రతి ప్రయాణాన్ని చిరస్మరణీయంగా మారుస్తుంది. ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ పాటల స్ట్రీమింగ్‌కు కూడా మద్దతు ఇస్తుంది. అలాగే మీరు డాల్బీ అట్మాస్ అద్భుతమైన సౌండ్ క్వాలిటీలో ఎప్పుడైనా మీరు ఇష్టమైన పాటలను వినవచ్చు.

### డాల్బీ అట్మాస్ ఫీచర్స్:

ఇది సంగీతం, సినిమాలు, గేమింగ్‌లకు పూర్తిగా కొత్త అనుభవాన్ని అందించే టెక్నాలజీ. ఇందులో ఏదైనా వింటే మీరు ఆ వాతావరణంలో ఒక భాగమైనట్లు అనిపిస్తుంది. డాల్బీ అట్మాస్ మీ చుట్టూ ఉన్న ప్రతి బీట్‌ను తీసుకురావడం ద్వారా లీనమయ్యే అనుభవాన్ని అందిస్తుందని కంపెనీ చెబుతోంది. దీనికి సంబంధించి మహీంద్రా ఆటో, డాల్బీ అట్మోస్ మధ్య భాగస్వామ్యం ఉంది. దీని గురించి డాల్బీ లాబొరేటరీస్ సీనియర్ డైరెక్టర్ కరణ్ గ్రోవర్ మాట్లాడుతూ.. ఈ భాగస్వామ్యం పట్ల తాము చాలా ఉత్సాహంగా ఉన్నామని అన్నారు. థార్ లోని డాల్బీ అట్మోస్‌తో తాము డ్రైవింగ్ ను పూర్తిగా కొత్త స్థాయికి తీసుకెళ్తున్నాము. ఈ వాహనం మీ క్యాబిన్‌ను వ్యక్తిగతీకరించిన కచేరీ హాల్‌గా మారుస్తుంది. థార్ సాహసోపేత స్ఫూర్తిని మరింత పెంచుతుంది. మహీంద్రా, డాల్బీ కలిసి ప్రపంచ భారతీయ వినియోగదారుల అవసరాలను తీర్చే ఇన్-క్యాబిన్ టెక్నాలజీలో కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పాయి.

# లీచీ ఇలా తిన్నారంటే అసలుకే ఎసరు ఖాయం..! ఖాళీ కడుపుతో అస్సలొద్దు..



అందరికీ ఇష్టమైన వేసవి పండు లిచీ. తియ్యగా, జ్యూసీగా ఉండే ఈ పండు దాదాపు అందరికీ ఇష్టమైనదే. అందుకే లిచీకి డిమాండ్ కూడా ఎక్కువగా ఉంటుంది. లిచీ తినడానికి మాత్రమే మంచిది కాదు. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కానీ లిచీ ప్రయోజనాలు దానిని ఎప్పుడు, ఎలా తింటారనే దానిపై ఆధారపడి ఉంటుంది.. అందరికీ ఇష్టమైన వేసవి పండు లిచీ. తియ్యగా, జ్యూసీగా ఉండే ఈ పండు దాదాపు అందరికీ ఇష్టమైనదే. అందుకే లిచీకి డిమాండ్ కూడా ఎక్కువగా ఉంటుంది. లిచీ తినడానికి మాత్రమే మంచిది కాదు. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కానీ లిచీ ప్రయోజనాలు దానిని ఎప్పుడు, ఎలా తింటారనే దానిపై ఆధారపడి ఉంటుంది. అందరికీ ఇష్టమైన వేసవి పండు లిచీ. తియ్యగా, జ్యూసీగా ఉండే ఈ పండు దాదాపు అందరికీ ఇష్టమైనదే. అందుకే లిచీకి డిమాండ్ కూడా ఎక్కువగా ఉంటుంది. లిచీ తినడానికి మాత్రమే మంచిది కాదు. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కానీ లిచీ ప్రయోజనాలు దానిని ఎప్పుడు, ఎలా తింటారనే దానిపై ఆధారపడి ఉంటుంది.

1 / 5

లిచీలో 82 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. వేసవిలో దీన్ని తినడం వల్ల ఆరోగ్యానికి, చర్మానికి కూడా అనేక ప్రయోజనకరంగా ఉంటుంది. లిచీలో మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ సి, ప్రోటీన్, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. లిచీలో 82 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. వేసవిలో దీన్ని తినడం వల్ల ఆరోగ్యానికి, చర్మానికి కూడా అనేక ప్రయోజనకరంగా ఉంటుంది. లిచీలో మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ సి, ప్రోటీన్, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.

2 / 5

లిచీ తినడం వల్ల చర్మం మెరుపు సంతరించుకుంటుంది. ఇది చర్మానికి కూడా మేలు చేసే ముఖ్యమైన పోషకాలను కలిగి ఉంటుంది. అయితే దీనిని సరైన సమయంలో తీసుకుంటేనే ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. లేకపోతే అది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. లిచీ తినడం వల్ల చర్మం మెరుపు సంతరించుకుంటుంది. ఇది చర్మానికి కూడా మేలు చేసే ముఖ్యమైన పోషకాలను కలిగి ఉంటుంది. అయితే దీనిని సరైన సమయంలో తీసుకుంటేనే ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. లేకపోతే అది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు.

3 / 5

చాలా మంది ఖాళీ కడుపుతో లిచీ తింటారు. కానీ ఖాళీ కడుపుతో తినడం వల్ల శరీరానికి పూర్తి పోషకాలు లభించవు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. లిచీని అల్పాహారం తర్వాత 1 గంట లేదా భోజనానికి 1-2 గంటల ముందు తినాలి. ఇలా లిచీ తినడం వల్ల కలిగే ప్రయోజనాలను రెట్టింపు చేస్తుంది. ఇది ఆరోగ్యంపై ఎటువంటి ప్రతికూల ప్రభావాలను చూపదు. చాలా మంది ఖాళీ కడుపుతో లిచీ తింటారు. కానీ ఖాళీ కడుపుతో తినడం వల్ల శరీరానికి పూర్తి పోషకాలు లభించవు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. లిచీని అల్పాహారం తర్వాత 1 గంట లేదా భోజనానికి 1-2 గంటల ముందు తినాలి. ఇలా లిచీ తినడం వల్ల కలిగే ప్రయోజనాలను రెట్టింపు చేస్తుంది. ఇది ఆరోగ్యంపై ఎటువంటి ప్రతికూల ప్రభావాలను చూపదు.

4 / 5

లీచీలు తీపిగా, జ్యూసీగా, ఎరుపు రంగులో భలే రుచికరంగా ఉంటాయి. అందుకే కొంతమంది ఒకేసారి ఎక్కువ లీచీలను తింటారు. కానీ ఆ తర్వాత మలబద్ధకం, ఆమ్లత్వం, అజీర్ణం వంటి కడుపు సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. అందువల్ల రోజుకు 10-15 లిచీల కంటే ఎక్కువ తినకూడదు. లీచీలు తీపిగా, జ్యూసీగా, ఎరుపు రంగులో భలే రుచికరంగా ఉంటాయి. అందుకే కొంతమంది ఒకేసారి ఎక్కువ లీచీలను తింటారు. కానీ ఆ తర్వాత మలబద్ధకం, ఆమ్లత్వం, అజీర్ణం వంటి కడుపు సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. అందువల్ల రోజుకు 10-15 లిచీల కంటే ఎక్కువ తినకూడదు.

# బంగారం కొనాలనుకుంటున్నారా..? తెలుగు రాష్ట్రాల్లో తులం ఎంత ఉందంటే..



ప్రపంచవ్యాప్తంగా పసిడికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి తగ్గితే.. మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవల కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి ధరలు భారీగా పెరిగాయి.. ఏప్రిల్ నెలలో లక్ష దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇటీవల 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే 98వేల వరకు చేరుకున్నాయి.. తాజాగా, బంగారం, వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి.. జూన్ 1 2025 ఆదివారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 24 క్యారెట్ల గోల్డ్ పది గ్రాముల ధర 97,310 ఉండగా.. 22 క్యారెట్ల ధర 89,200 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.99,900లుగా ఉంది.

### ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు..

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,310గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.89,200లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,10,900లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.97,310, 22 క్యారెట్ల ధర రూ.89,200లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,10,900 లుగా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.97,460, 22 క్యారెట్ల ధర రూ.89,350 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.99,900లుగా ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.97,310, 22 క్యారెట్ల ధర రూ.89,200 గా ఉంది. వెండి ధర కిలో రూ.99,900లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.97,310, 22 క్యారెట్ల ధర రూ.89,200 లుగా ఉంది. వెండి ధర కిలో రూ.1,10,900లుగా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.97,310, 22 క్యారెట్ల ధర రూ.89,200 గా ఉంది. వెండి ధర కిలో రూ.99,900లుగా ఉంది.

ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు.. ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# పతంజలి కేవలం రూ. 14,000కే ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేస్తుందా? నిజమెంత?




ఇది భారతదేశంలో అత్యంత పొడవైన రేంజ్ కలిగిన ఎలక్ట్రిక్ స్కూటర్ అని చెబుతారు. దీని పరిధి 440 కి.మీ అని చెబుతారు. కానీ ఇప్పటివరకు భారతదేశంలో ఎక్కువ మైలేజీని అందించే ఎలక్ట్రిక్ స్కూటర్ సింపుల్ వన్. ఇది.. రాబోయే రోజుల్లో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల మార్కెట్ వేగంగా వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు . గత కొన్ని సంవత్సరాలుగా ఎలక్ట్రిక్ స్కూటర్ల అమ్మకాలు కూడా వేగంగా పెరిగాయి. ఈ కారణంగా అనేక కొత్త కంపెనీలు ఈ విభాగంలోకి ప్రవేశించి వారి స్వంత ఎలక్ట్రిక్ స్కూటర్లను విడుదల చేశాయి. యోగా గురువు బాబా రామ్‌దేవ్ కంపెనీ పతంజలి త్వరలో తన ఎలక్ట్రిక్ స్కూటర్‌ను మార్కెట్లోకి విడుదల చేయనుందని చాలా రోజులుగా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ నెల ప్రారంభంలో కొన్ని వెబ్‌సైట్‌లు, సామాజిక వినియోగదారులు పతంజలి నుండి వచ్చిన ఈ ఇ-స్కూటర్ గురించి కొంత సమాచారాన్ని ప్రచురించారు. పతంజలి ఈ-స్కూటర్ గురించి అనేక ప్రకటనలు వైరల్ అవుతున్నాయి. ఈ స్కూటర్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 440 కి.మీ ప్రయాణించగలదని చెబుతున్నారు. అంతే కాదు, ఆ స్కూటర్ ధర కేవలం రూ. 14,000తో ప్రారంభమవుతుందని కూడా వైరల్ అవుతోంది. ఈ ప్రకటనలతో పాటు, ఎలక్ట్రిక్ స్కూటర్ ఫోటో కూడా ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. ఈ ప్రకటన చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. మరి మరి నిజంగానే పతంజలి ఎలక్ట్రిక్ స్కూటర్‌ను తీసుకువస్తోందా? ఇందులో నిజమెంతో తెలుసుకుందాం.

# నెయ్యితో ఇలా ఫేస్ ప్యాక్ ట్రై చేయండి బంగారు వర్ణంలో మెరిసిపోవడం పక్కా







ఆహారంలో నూనె కంటే నెయ్యి ఎల్లప్పుడూ మంచిదని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. ఎందుకంటే ఆయుర్వేదంలో కూడా నెయ్యి మంచి ఆరోగ్యకరమైన పదార్థం పిలుస్తారు. నెయ్యి తీసుకోవడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. నెయ్యితో ఆరోగ్యం మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన, ప్రకాశించే, మచ్చలేని చర్మాన్ని అందించడంలో కూడా సహాయపడుతుంది. నెయ్యిలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు అలాగే విటమిన్లు %ూ, ఇ, జు, ఖ ఉంటాయి. నెయ్యిని ఆహారంలో భాగంగా మాత్రమే కాకుండా.. చర్మానికి అప్లై చేయటం వల్ల కూడా మీరు ఊహించని లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం... ఇంట్లో ఉండే సాధారణ పదార్థలను నెయ్యితో కలిపి ఫేస్ ప్యాక్‌గా ఉపయోగించుకోవచ్చు. దీనిలో శనగపిండి, నెయ్యి ఫేస్ ప్యాక్ మీ చర్మాన్ని మృదువుగా, తాజాగా మార్చేస్తుంది. రెండు చెంచాల శనగపిండిని రెండు చెంచాల నెయ్యితో కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై అప్లై చేసి దాదాపు 30 నిమిషాలు అలాగే ఉంచండి. దీని తరువాత చేతులతో స్మూత్‌గా మసాజ్ చేసుకోవాలి. అరగంట ఆరిన తరువాత ముఖాన్ని శుభ్రమైన నీటితో కడగాలి. క్రమంగా మీ ముఖంలో యవ్వనపు కాంతి పెరుగుతుంది. ఇంట్లో ఉండే సాధారణ పదార్థలను నెయ్యితో కలిపి ఫేస్ ప్యాక్‌గా ఉపయోగించుకోవచ్చు. దీనిలో శనగపిండి, నెయ్యి ఫేస్ ప్యాక్ మీ చర్మాన్ని మృదువుగా, తాజాగా మార్చేస్తుంది. రెండు చెంచాల శనగపిండిని రెండు చెంచాల నెయ్యితో కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై అప్లై చేసి దాదాపు 30 నిమిషాలు అలాగే ఉంచండి. దీని తరువాత చేతులతో స్మూత్‌గా మసాజ్ చేసుకోవాలి. అరగంట ఆరిన తరువాత ముఖాన్ని శుభ్రమైన నీటితో కడగాలి. క్రమంగా మీ ముఖంలో యవ్వనపు కాంతి పెరుగుతుంది.

1 / 5

నెయ్యి ఉపయోగించి ఫేస్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. దీనికి మన ఇంట్లో ఉండే పదార్థాలు చాలు. దీనికోసం ఒక గిన్నెలో 2 చెంచాల నెయ్యి, అర చెంచా తేనె కలుపుకోవాలి. ఈ పేస్ట్‌లో చిటికెడు పసుపు కలిపి, ముఖానికి అప్లై చేయండి. ఓ అరగంట బాగా ఆరనివ్వాలి ఆ తర్వాత ఫేస్ వాష్ చేయండి. నెయ్యి ఉపయోగించి ఫేస్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. దీనికి మన ఇంట్లో ఉండే పదార్థాలు చాలు. దీనికోసం ఒక గిన్నెలో 2 చెంచాల నెయ్యి, అర చెంచా తేనె కలుపుకోవాలి. ఈ పేస్ట్‌లో చిటికెడు పసుపు కలిపి, ముఖానికి అప్లై చేయండి. ఓ అరగంట బాగా ఆరనివ్వాలి ఆ తర్వాత ఫేస్ వాష్ చేయండి.



2 / 5

మెరిసే, మచ్చలేని చర్మాన్ని పొందడానికి మీరు మీ ముఖానికి పాలతో నెయ్యిని కలిపి అప్లై చేసుకోవచ్చు. దీని కోసం అర టీస్పూన్ నెయ్యి, కొద్దిగా పచ్చి పాలు, 2 టీస్పూన్ల శనగపిండి కలిపి మందపాటి పేస్ట్‌ను తయారు చేసుకోవాలి. మీ ముఖం, మెడకు పూర్తిగా అప్లై చేసుకోవాలి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. అది ఆరిన తర్వాత మసాజ్ చేసి చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగాలి. మీ ముఖంలోని మచ్చలను తొలగించడానికి, ఈ ప్యాక్‌ను వారానికి 1-2 సార్లు అప్లై చేయండి. మెరిసే, మచ్చలేని చర్మాన్ని పొందడానికి మీరు మీ ముఖానికి పాలతో నెయ్యిని కలిపి అప్లై చేసుకోవచ్చు. దీని కోసం అర టీస్పూన్ నెయ్యి, కొద్దిగా పచ్చి పాలు, 2 టీస్పూన్ల శనగపిండి కలిపి మందపాటి పేస్ట్‌ను తయారు చేసుకోవాలి. మీ ముఖం, మెడకు పూర్తిగా అప్లై చేసుకోవాలి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. అది ఆరిన తర్వాత మసాజ్ చేసి చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగాలి. మీ ముఖంలోని మచ్చలను తొలగించడానికి, ఈ ప్యాక్‌ను వారానికి 1-2 సార్లు అప్లై చేయండి.

3 / 5

ముఖంలో ట్యాన్ పూర్తిగా తొలగించి మెరిసే చర్మాన్ని పొందడానికి, నెయ్యి, పసుపు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. నెయ్యి, పసుపు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి చక్కటి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. దాదాపు 15 నిమిషాల పాటు పూర్తిగా ఆరనివ్వండి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడగాలి. ముఖంలో ట్యాన్ పూర్తిగా తొలగించి మెరిసే చర్మాన్ని పొందడానికి, నెయ్యి, పసుపు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. నెయ్యి, పసుపు



కలిపిన మిశ్రమాన్ని ముఖానికి చక్కటి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. దాదాపు 15 నిమిషాల పాటు పూర్తిగా ఆరనివ్వండి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడగాలి.

4 / 5

ముఖం మీద మొటిమలు, నల్లటి వలయాలు ఉంటే.. ప్రతిరోజూ నెయ్యితో మీ ముఖాన్ని మసాజ్ చేయడం ప్రారంభించండి. నెయ్యి ఒక సహజ యాంటీఆక్సిడెంట్, ఇది చర్మ సమస్యలను మూలం నుండి తొలగిస్తుంది. కళ్ళ కింద నల్లటి వలయాలు, నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. నెయ్యితో తయారు చేసుకునే ఈ ఫేస్ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ ను మీ ముఖం మీద ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా ఈ సమయంలో మీ కళ్ల ప్రాంతంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ముఖం మీద మొటిమలు, నల్లటి వలయాలు ఉంటే.. ప్రతిరోజూ నెయ్యితో మీ ముఖాన్ని మసాజ్ చేయడం ప్రారంభించండి. నెయ్యి ఒక సహజ యాంటీఆక్సిడెంట్, ఇది చర్మ సమస్యలను మూలం నుండి తొలగిస్తుంది. కళ్ళ కింద నల్లటి వలయాలు, నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. నెయ్యితో తయారు చేసుకునే ఈ ఫేస్ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ ను మీ ముఖం మీద ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా ఈ సమయంలో మీ కళ్ల ప్రాంతంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

## ప్రొటీన్ బార్లు ఆరోగ్యానికి మంచివేనా..

# వీటి వల్ల కలిగే బెనిఫిట్స్.. సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసా?



ఒకప్పుడు కుటుంబ సభ్యులతో కలిసి, ప్రశాంతంగా భోజన బల్లపై కూర్చుని అల్పాహారాన్ని ఆస్వాదించే సంప్రదాయం ఉండేది. కానీ, నేటి జీవితంలో వేగం పెరగడంతో అల్పాహారం యొక్క నిర్వచనమే మారిపోయింది. ప్రస్తుతం చాలా మందికి ఉదయం ఈమెయిల్స్ చూస్తూనే ఓ టోస్ట్‌ను త్వరగా తినేయడం, లేదా ఒక చెంచా సీరియల్‌ను మింగేయడం మామూలైపోయింది. మరికొందరు అయితే, అల్పాహారాన్ని పూర్తిగా దాటవేస్తున్నారు. ప్రొటీన్ బార్లు ఆరోగ్యానికి మంచివేనా.. వీటి వల్ల కలిగే బెనిఫిట్స్.. సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసా?నేటి ఆధునిక జీవనశైలిలో ఉరుకుల పరుగుల మధ్య బ్రేక్‌ఫాస్ట్ త్వరగా ముగించడం సాధారణమైపోయింది. సమయంతో పరుగులు తీస్తున్న మనకు, ప్రొటీన్ బార్‌లు ఎంతో సౌకర్యవంతమైన ఎంపికగా మారాయి. మరి, ఇవి నిజంగా ఆరోగ్యకరమైనవేనా? ఇవి పోషకాహార లోపాలకు దారి తీయగలవా? నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం..

### ప్రొటీన్ బార్ల ప్రాబల్యం ఆరోగ్య ప్రదాతలా?

ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపే యువతలో ప్రొటీన్ బార్‌లు ఇప్పుడు ఒక ప్రముఖ అల్పాహార ఎంపికగా నిలుస్తున్నాయి. సౌకర్యవంతంగా ఉండటంలో వీటికి తిరుగులేదు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు, మెట్రోలో లేదా క్యాబ్‌లో వెళ్తున్నప్పుడు, ప్రొటీన్ బార్ తినడం సులభమైన ఎంపిక. దీనికి తోడు, "ఆరోగ్యకరమైనది" అనే భావనతో, అల్పాహారంగా 10-15 గ్రాముల ప్రొటీన్‌ను తీసుకున్నామనే సంతృప్తి లభిస్తుంది.

### ప్రొటీన్ బార్‌లు: అథ్లెట్ల నుంచి సామాన్యుల వరకు

గతంలో, ప్రొటీన్ బార్‌లు లేదా హై-ప్రొటీన్ స్నాక్ బార్‌లు అథ్లెట్లను లక్ష్యంగా చేసుకుని తయారు చేయబడ్డాయి. సుమారు 1980ల సమయంలో, ఇవి కండరాలను బలోపేతం చేయడానికి, ముఖ్యంగా వ్యాయామం తర్వాత, త్వరిత, సులభమైన ప్రొటీన్ బూస్ట్‌లను అందించాయి. కాలక్రమేణా, 20వ శతాబ్దం చివరలో, అవి విస్తృత ఫిట్‌నెస్ మార్కెట్‌లో స్థానం సంపాదించుకున్నాయి. పెరుగుతున్న ఫిట్‌నెస్ పోకడలు, సోషల్ మీడియా వాటి విస్తృత వినియోగానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. అయితే, ఉదయాన్నే భోజనం వండుకోవడానికి సమయం లేని నేటి తొందరపాటు జీవనశైలిలో, ఈ బార్‌లు ఆఫీసు బ్యాగుల్లోకి దూసుకుపోయాయి. కానీ, ప్రొటీన్ బార్‌లు మీ అల్పాహారాన్ని భర్తీ చేయగలవా? నిపుణులు దీన్ని 'ఘోరమైన ఆలోచన'గా పరిగణిస్తున్నారు. ప్రొటీన్ బార్‌లు, ప్రొటీన్ పౌడర్ల మాదిరిగానే, సప్లిమెంట్ (అనుబంధ ఆహారం) కేటగిరీ కిందకు వస్తాయి.

### ప్రొటీన్ బార్‌లను ఎంత మోతాదులో తీసుకోవాలి?

కొన్ని ప్రొటీన్ బార్‌లలో 10 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది, అయితే 20 గ్రాముల ప్రొటీన్, 10 గ్రాముల ఫైబర్, చక్కెర లేని, మరియు జీర్ణ సమస్యలను కలిగించని స్వీటెనర్లు లేని బార్‌ను ఎంచుకోవాలని సిఫార్సు చేయబడింది. రోజుకు ఒకటి లేదా రెండు ప్రొటీన్ బార్‌లను అనుబంధంగా, రోజంతా సమతుల్య ఆహారంతో పాటు తీసుకోవడం ఆమోదయోగ్యంగా పరిగణించబడుతుంది.

### లాభాలు:

క్రీడాకారులకు, ముఖ్యంగా వ్యాయామం ముందు, తరువాత తక్షణ ప్రొటీన్, శక్తి అవసరాలను తీర్చడానికి ప్రొటీన్ బార్‌లు సహాయపడతాయి. ఇవి కండరాల పెరుగుదల, మరమ్మతుకు మద్దతు ఇస్తాయి. త్వరిత పోషకాహార అవసరాలకు ఇవి మంచి ఎంపిక కాగలవు. ప్రొటీన్ బార్‌లు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నిర్వహించడానికి, సంతృప్తికరమైన అనుభూతిని అందించడానికి సహాయపడతాయి. విటమిన్లు, ఖనిజాలు కలిపిన ఫోర్టిఫైడ్ ప్రొటీన్ బార్‌లలో అదనపు ప్రయోజనాలు ఉంటాయి.

### నష్టాలు:


ప్రొటీన్ బార్‌లలో తరచుగా అధిక కొవ్వు, చక్కెర, కృత్రిమ స్వీటెనర్లు ఉంటాయి. ఇవి అధికంగా ప్రాసెస్ చేయబడినవి. ఇవి పూర్తిగా సమతుల్యమైన భోజనం కాదు, దీర్ఘకాలికంగా భోజన ప్రత్యామ్నాయంగా ఉపయోగించకూడదు. అధిక ప్రొటీన్ తీసుకోవడం వల్ల కండరాలు ఎక్కువగా అభివృద్ధి చెందవు. బదులుగా, ఇది కాలేయం, మూత్రపిండాలపై ఒత్తిడిని కలిగించవచ్చు, నిర్జలీకరణ ప్రమాదాన్ని పెంచుతుంది. పిల్లలకు వీటిని రికమెండ్ చేయరు.

# భారత్‌కు కొత్త సవాల్.. పిల్లల్లో చాపకింద నీరులా ఆ వ్యాధి.. నగరాల్లోని చిన్నారులపైనే పంజా

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.2 మిలియన్ల మంది (0-19 ఏళ్లలోపు) టైప్ 1 మధుమేహంతో సతమతమవుతుండగా, ఇందులో భారత్ వాటా గణనీయంగా ఉంది. దేశంలో ఈ పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. చిన్నపిల్లల్లో టైప్ 1 మధుమేహం కేసుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, దీనిపై అవగాహన, అందుబాటులో ఉన్న వనరులు ఇప్పటికీ పరిమితంగానే ఉన్నాయి. టైప్ 1 మధుమేహం అనేది ఒక స్వయం ప్రతిరక్షక వ్యాధి. దీనిలో ప్యాంక్రియాస్ చాలా తక్కువ లేదా అసలు ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయదు. ఇది టైప్ 2 మధుమేహంలా జీవనశైలి కారకాలతో ముడిపడి ఉండదు. తరచుగా పిల్లలు, టీనేజర్స్‌లో ఇది బయటపడుతుంది. అంతర్జాతీయ డయాబెటిస్ ఫెడరేషన్ (ఐడీఎఫ్) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 0-19 సంవత్సరాల వయస్సు గల దాదాపు 1.2 మిలియన్ల మంది దీని బారిన పడ్డారు. ఇందులో భారతదేశం గణనీయమైన వాటాను కలిగి ఉంది. భారతదేశంలో సుమారు లక్ష మందికి పైగా పిల్లలు టైప్ 1 మధుమేహంతో జీవిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో దీని ప్రాబల్యం గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణాల్లో ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఉదాహరణకు, హర్యానాలోని కర్నాల్‌లో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి లక్ష మందికి 26.6 మందికి ఈ వ్యాధి ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఇది 4.27 మందిగా ఉంది.

### లక్షణాలు ఇలా ఉంటున్నాయి..

ముంబైకి చెందిన 16 ఏళ్ల విద్యార్థి ఆరవ్ మెహతా మాట్లాడుతూ, టైప్ 1 మధుమేహంతో జీవించడం అనేది ఎప్పుడూ సిద్ధంగా ఉండటమే అని తెలిపారు. "నా ఫోన్ మాదిరిగానే నా ఇన్సులిన్ కిట్‌ను కూడా ఎప్పుడూ నా వెంట తీసుకెళ్తాను. ఇది నా జీవితంలో ఒక భాగమైపోయింది" అని ఆరవ్ పేర్కొన్నారు. అహ్మదాబాద్‌లోని బీజే మెడికల్ కాలేజ్ అధ్యయనం ప్రకారం, టైప్ 1 మధుమేహం ఉన్న పిల్లల్లో 81.4% కేసులలో అధిక మూత్రవిసర్జన (పాలియూరియా), అధిక దాహం (పాలిడిప్సియా) లక్షణాలు కనిపించాయి. "టైప్ 1 మధుమేహం యొక్క ప్రారంభ నిర్ధారణ ప్రాణాలను కాపాడుతుంది. వివరించలేని బరువు తగ్గడం లేదా అధిక దాహం వంటి సంకేతాలను తల్లిదండ్రులు ఎప్పుడూ విస్మరించకూడదు" అని డయాబెటాలజిస్ట్ డాక్టర్ సమీర్ మల్హోత్రా అన్నారు.



### చికిత్స, క్యూర్ ఎలా ఉంటుంది..

ప్రతిరోజూ అనేక ఇంజెక్షన్లు తీసుకోవడం లేదా ఇన్సులిన్ పంపులను ఉపయోగించడం. సరైన స్థాయిలను నిర్వహించడానికి క్రమం తప్పకుండా రక్తంలో చక్కెర స్థాయిలను తనిఖీ చేసుకోవడం. కార్బోహైడ్రేట్లు నియంత్రించబడిన సమతుల్య భోజనం తీసుకోవడం. ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటివి చేయాలి.

### భారత్ ఎదుర్కొంటున్న సవాళ్లు

పిల్లలకు మధుమేహం వస్తుందని చాలా మందికి తెలియదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, ఇన్సులిన్, పర్యవేక్షణ పరికరాలు, శిక్షణ పొందిన ఆరోగ్య నిపుణుల అందుబాటు సరిగా లేదు. జీవితకాల ఇన్సులిన్ థెరపీ, పర్యవేక్షణ ఖర్చు చాలా కుటుంబాలకు భరించలేని భారంగా మారుతోంది. పిల్లలు సామాజిక వివక్షను ఎదుర్కొని, భావోద్వేగ, మానసిక ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉంది.

పరిష్కార మార్గాలు

టైప్ 1 మధుమేహం లక్షణాలు, దానిని ఎలా నిర్వహించాలో ప్రజలకు అర్థం చేసుకోవడానికి అవగాహన ప్రచారాలు సహాయపడతాయి. దేశవ్యాప్తంగా ఆరోగ్య సేవలను మెరుగుపరచాలి, తద్వారా ఇన్సులిన్, రక్తంలో చక్కెర పర్యవేక్షణ సాధనాలు సులభంగా అందుబాటులో ఉంటాయి. పిల్లలలో మధుమేహాన్ని త్వరగా గుర్తించి, చికిత్స చేయడానికి వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. కుటుంబాలకు అవసరమైన సహాయం లభించేలా చూసుకోవడానికి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో టైప్ 1 మధుమేహాన్ని చేర్చాలని నిపుణులు సూచిస్తున్నారు.

# విటమిన్ బి 12 లోపంతో బాధపడుతున్నారా ఈ ఒక్క వస్తువును పెరుగుతో కలిపి తినండి..



మన ఆరోగ్యానికి విటమిన్లు, మినరల్స్ అవసరం తప్పనిసరి. విటమిన్ల లోపం కారణంగా తీవ్ర అనారోగ్యాల బారినపడాల్సి వస్తుంది. శరీరానికి అత్యంత అవసరమైన సూక్ష్మ పోషకాల్లో విటమిన్ బి12 ఒకటి. విటమిన్ బి 12 మన శరీరానికి చాలా ముఖ్యమైనది. ఇది నీటిలో కరిగే విటమిన్. రక్తహీనత నుంచి మతిమరుపు వరకు.. నరాల బలహీనత నుంచి డిప్రెషన్ వరకు ఎన్నో రకాలుగా ఇది మనల్ని ప్రభావితం చేస్తుంది. మన శరీరంలో విటమిన్ బి 12 తగినంత లేకపోతే అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా అరికాళ్లు, అరచేతుల తిమ్మిర్లు ఎక్కువగా వస్తుంటాయి. అయితే, దీనిని భర్తీ చేసేందుకు తగిన ఆహారాన్ని తీసుకోవచ్చు. అయితే దీన్ని పెంచుకోవడానికి ఆహారంలో ఏయే అంశాలు చేర్చుకోవాలో చాలా మందికి తెలియదు. కాబట్టి, అందుకు అవసరమైన ఆహారాలేంటో తప్పనిసరిగా తెలుసుకోవాల్సి ఉంటుంది. పెరుగులో కొంత మొత్తంలో విటమిన్ బి 12 ఉంటుంది. కానీ మీరు దానికి పోషక ఈస్ట్ జోడించినప్పుడు, ఇందులోని బి 12 మరింత ఎక్కువ అవుతుంది. ముఖ్యంగా శాకాహారులకు ఇది ఎంతో మేలు చేస్తుంది. పోషక ఈస్ట్ అనేది ప్రత్యేక ఆహార-గ్రేడ్ ఈస్ట్ నుండి తయారైన పసుపురంగు పొడి. దీనికి కృత్రిమంగా విటమిన్ బి12 కలుపుతారు. ఇది జున్ను వలె రుచిగా ఉంటుంది. మరియు మార్కెట్లో సులభంగా లభిస్తుంది. మీరు 1 కప్పు పెరుగులో 1 టీస్పూన్ పోషక ఈస్ట్ తీసుకోవచ్చు. దీన్ని బ్రేక్ ఫాస్ట్ లేదా లంచ్ తో తీసుకోవచ్చు. రుచిని పెంచడానికి మీరు కొద్దిగా నల్ల ఉప్పు లేదా కాల్చిన జీలకర్రను జోడించవచ్చు. రోజూ పెరుగులో 1-2 టీస్పూన్ల న్యూట్రీషియస్ ఈస్ట్ కలిపి తీసుకుంటే సరిపోతుంది. ఇది మీ రోజువారీ విటమిన్ బి 12 అవసరాన్ని చాలావరకు నెరవేరుస్తుంది.

### బహిరంగంగా ధూమపానం చేస్తే రూ.13,000 ఫైన్ కట్టాల్సిందే...!

మేకప్ లేకుండా చూసుడు కష్టమే..! ఎయిర్‌పోర్టులో మహిళకు వింత అనుభవం

అలాంటి మెసేజ్‌లతో జర భద్రం..! హైదరాబాద్ జలమండలి అలెర్ట్..

అమెరికా స్పెల్లింగ్ బీ పోటీల్లో భారత సంతతి బాలుడి ఘన విజయం..

అయితే, ఇది ప్రత్యేకించి మీరు మాంసం, చేపలు తినకపోతే. ఈ మిశ్రమం విటమిన్ బి 12 లోపాన్ని తొలగిస్తుంది. ఇది అలసట, బలహీనత మరియు మతిమరుపు వంటి సమస్యలను తగ్గిస్తుంది. పెరుగు ప్రోబయోటిక్ కాబట్టి ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మీకు ఈస్ట్ అలెర్జీ ఉంటే లేదా మీరు ఏదైనా ప్రత్యేక మందులు తీసుకుంటుంటే, వైద్యుడిని అడిగిన తర్వాత మాత్రమే తీసుకోండి. పెరుగులో లాక్టోస్ ఉంటుంది, కాబట్టి లాక్టోస్ అసహనం ఉన్నవారు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతిరోజూ పెరుగు మరియు పోషక విలువలు తీసుకోవడం ద్వారా, మీ శరీరంలో విటమిన్ బి 12 స్థాయి క్రమంగా మెరుగుపడుతుంది. శాకాహారులు బి 12 పొందడానికి ఇది సరళమైన, చౌకైన మరియు ప్రభావవంతమైన మార్గం.

## ఉలవలు తింటే ఇన్ని లాభాలా..?


# ఈ అనారోగ్యాలన్నీ పరార్..!



ఉలవలు జీర్ణ ప్రక్రియను మెరుగుచేస్తాయి. మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణవ్యవస్థ సమస్యలను నివరిస్తుంది. కిడ్నీల్లో రాళ్ల సమస్యతో బాధపడేవారికి ఉలవలు ఎంతో బాగా ఉపయోగపడతాయి. బరువు తగ్గాలనుకునే వారికి చక్కటి ఔషదంలా ఉపయోగపడతాయి. కఫం సమస్యలు కూడా రావు.దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉలవలు ఆకలిని పెంచుతాయి. పిల్లలకు ఉలవులు పెడితే మంచిది. ఉలవలు ఎంతో ఆరోగ్యకరం. వీటిని క్రమంగా తీసుకోవటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. ఉలవల్లో ప్రోటీన్లు, ఐరన్, క్యాల్షియం, ఫాస్పరస్, ఫైబర్ అధికంగా ఉంటాయి. వీటిని తీసుకోవటం వల్ల పోషకాహార లోపం సమస్యను అధిగమించవచ్చు. శరీరంలోని చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. ఇవి డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతాయి. ఉలవలు తీసుకోవడం వల్ల అధిక ఫైబర్ కంటెంట్ లభిస్తుంది. ఫలితంగా మలబద్దకం, గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం దొరుకుతుంది. మన ఆరోగ్యానికి అవసరమైన అనేక పోషకాలు ఉలవలలో పుష్కలంగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఫైబర్ ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఐరన్, పాస్పరస్, జింక్, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉన్నాయి. దీనిలో యాంటీ-అడిపోజెనిక్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ-హైపర్గ్లైసీమిక్, యాంటీ-హైపర్ కొలెస్ట్రాలెమిక్ లక్షణాలు ఉన్నాయి. చలికాలంలో ఉలువలు తీసుకుంటే%ూ% శ్వాస సమస్యలు తగ్గుతాయి. కఫం సమస్యలు కూడా రావు.దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉలవలు ఆకలిని పెంచుతాయి. పిల్లలకు ఉలవులు పెడితే మంచిది. ఉలువలను డైట్ లో చేర్చుకోవటం వల్ల మూత్రాశయ సమస్యలు తగ్గుతాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉలవల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. వీటిని డైట్ లో చేర్చుకోవటం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. ఉలవలు జీర్ణ ప్రక్రియను మెరుగుచేస్తాయి. మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణవ్యవస్థ సమస్యలను నివరిస్తుంది. కిడ్నీల్లో రాళ్ల సమస్యతో బాధపడేవారికి ఉలవలు ఎంతో బాగా ఉపయోగపడతాయి. బరువు తగ్గాలనుకునే వారికి చక్కటి ఔషదంలా ఉపయోగపడతాయి.

## ఈ రెండు అలవాట్లతో

# శరీరం షెడ్డుకే.. మానకపోతే మరణమే..



సిగరెట్ పొగ అయినా, గుట్కా వ్యసనం అయినా.. ప్రతి రకమైన పొగాకు శరీరానికి విషం కంటే తక్కువేం కాదు.. కానీ ధూమపానం మరింత ప్రమాదకరమా లేదా పొగలేని పొగాకు నమలడం కొంత బెటరేమో.. అనే ప్రశ్న చాలా మంది ప్రజల మనస్సులో తలెత్తుతుంటుంది.. అయితే.. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రెండు అలవాట్లు ప్రాణాంతకమే.. గరెట్ పొగ అయినా, గుట్కా వ్యసనం అయినా.. ప్రతి రకమైన పొగాకు శరీరానికి విషం కంటే తక్కువేం కాదు.. కానీ ధూమపానం మరింత ప్రమాదకరమా లేదా పొగలేని పొగాకు నమలడం కొంత బెటరేమో.. అనే ప్రశ్న చాలా మంది ప్రజల మనస్సులో తలెత్తుతుంటుంది.. అయితే.. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రెండు అలవాట్లు ప్రాణాంతకమే.. కానీ వాటి ప్రమాదాలు శరీరానికి వివిధ మార్గాల్లో హాని కలిగిస్తాయి. వివిధ రూపాల్లో దొరుకుతున్న పొగాకు.. శరీరాన్ని ఎలా అనారోగ్యానికి గురి చేస్తుంది..? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం.. ప్రపంచవ్యాప్తంగా నేడు (మే 31) ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని (%ఔశీతీశ్రీ‌స చీశీ-ుశీఋఎఎశీ ఋఎ%) జరుపుకుంటున్నారు. దీని ద్వారా పొగాకు వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తారు. పొగాకు ఆరోగ్యానికి ఎలా ప్రమాదకరం.. అనేది ఈ కథనంలో తెలుసుకోండి.. సిగరెట్లు, బీడీలు, హుక్కా వంటి పొగాకు ఉత్పత్తులలో ఉండే పొగ ఊపిరితిత్తులకు ప్రత్యక్ష నష్టం కలిగిస్తుంది. ఇందులో ఉండే టార్, నికోటిన్ కార్బన్ మోనాక్సైడ్ వంటి విషపూరిత అంశాలు ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు మాత్రమే కాకుండా గుండె జబ్బులు, స్ట్రోక్, వంటి ప్రాణాంతక వ్యాధులకు కూడా కారణమవుతాయి. పొగాకు పొగలో 7,000 కంటే ఎక్కువ రసాయనాలు ఉంటాయి.. వాటిలో చాలా విషపూరితమైనవి.. కనీసం 70 క్యాన్సర్‌కు కారణమవుతాయి.

### పొగాకు పొగ శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది?

పొగాకు పొగలో ఉండే తారు ఊపిరితిత్తుల పొరను దెబ్బతీస్తుందని, దీని కారణంగా శ్లేష్మం.. ధూళి బయటకు రాలేవని.. ఇన్ఫెక్షన్ ప్రమాదం పెరుగుతుందని ఆంకాలజిస్ట్ డాక్టర్ డాక్టర్ పునీత్ గుప్తా వివరించారు. గుట్కా, పాన్ మసాలా, ఖైనీ వంటి పొగాకు ఉత్పత్తులను నమలడం వల్ల నోరు, నాలుక, గొంతు క్యాన్సర్ వస్తుంది. వాటిలో ఉండే నైట్రోసమైన్‌లు %-% పాలీసైక్లిక్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్‌లు వంటి క్యాన్సర్ కారక అంశాలు ను దెబ్బతీయడం ద్వారా కణాలలో ఉత్పరివర్తనాలకు కారణమవుతాయి. భారతదేశంలో దాదాపు 90 శాతం నోటి క్యాన్సర్ కేసులు పొగలేని పొగాకు వల్ల సంభవిస్తున్నాయి. దీనితో పాటు, ఇది అన్నవాహిక, గొంతు, క్లోమ క్యాన్సర్‌కు కూడా ప్రధాన కారణం.

### సెకండ్‌హ్యాండ్ పొగ కుటుంబ సభ్యులకు ప్రమాదం

సెకండ్ హ్యాండ్ పొగ అంటే పొగాకును పీల్చడం ద్వారా వచ్చే పొగను ఇతరులు పీల్చడం. దీనిని పాసివ్ స్మోకింగ్ అని కూడా అంటారు. ధూమపానం.. ధూమపానం చేసేవారిని మాత్రమే కాకుండా అతని చుట్టూ ఉన్నవారిని కూడా ప్రమాదంలో పడేస్తుంది. ఇంట్లో వృద్ధులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలలో సెకండ్‌హ్యాండ్ పొగ క్యాన్సర్, ఉబ్బసం, ఊపిరితిత్తుల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది.

### పొగాకు ధూమపానం వల్ల కలిగే ప్రమాదాలు ఏమిటి (ఉదా: బీడీ, సిగరెట్, హుక్కా, సిగార్)..

ఊపిరితిత్తుల క్యాన్సర్ (90% కేసులు)

క్రానిక్ బ్రోన్కైటిస్, ఎంఫిసెమా, జుగాణ

గుండె జబ్బులు (గుండెపోటు, స్ట్రోక్)

సెకండ్‌హ్యాండ్ పొగ ఇతరులకు కూడా హాని కలిగిస్తుంది.

పొగ శరీరంలోని దాదాపు ప్రతి భాగాన్ని ప్రభావితం చేస్తుంది.

ఎవరికి ఎక్కువ ప్రమాదకరం?

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. సిగరెట్ తాగడం.. పొగాకు నమలడం.. రెండు రూపాలు సమానంగా ప్రాణాంతకం. ఒకే తేడా ఏమిటంటే ధూమపానం ప్రభావాలు మొత్తం శరీరంపై త్వరగా కనిపిస్తాయి.. అయితే పొగలేని పొగాకు నోరు %-% గొంతు నుండి ప్రారంభించి శరీరాన్ని నెమ్మదిగా నాశనం చేస్తుంది. పొగాకు ఏ రూపంలో వినియోగించినా, అది గుండె, ఊపిరితిత్తులు.. శరీరంలోని ప్రతి కణాన్ని ప్రభావితం చేస్తుంది. దానిని వదిలివేయడమే ఉత్తమ పరిష్కారమని నిపుణులు చెబుతున్నారు.

విజేత
శనివారం-29-నవంబర్- 2025



# ఎన్టీఆర్- నీల్.. అసలు డౌట్ తీరేదెప్పుడు?



టాలీవుడ్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్, టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో హై యాక్షన్ యాక్షన్ ఎంటర్టైనర్ రూపొందుతున్న విషయం తెలిసిందే. పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్ తో తెరకెక్కుతున్న ఆ సినిమా.. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. జూన్ లో రెగ్యులర్ షూటింగ్ మొదలు కాగా.. అప్పటి నుంచి గ్యాప్ లేకుండా చిత్రీకరణను నిర్వహిస్తున్నారు మేకర్స్. ఆ మధ్యకు ఎన్టీఆర్ కు చిన్న గాయవ్వడం వల్ల బ్రేక్ ఇచ్చారు. ఇప్పుడు మళ్లీ షూటింగ్ ను జరుపుతున్నారు. కొత్త షెడ్యూల్ కోసం ఆఫ్రికా వెళ్లేందుకు రెడీ అవుతున్నారు. అక్కడ భారీ సీన్స్ ను షూట్ చేయనున్నారట. అయితే ఇప్పటికే సినిమాపై ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. ప్రశాంత్ నీల్- ఎన్టీఆర్ కాంబినేషన్ లో అదిరిపోయే అవుట్ పుట్ వస్తుందని అంతా ఎక్స్పెక్ట్ చేస్తున్నారు. కచ్చితంగా బ్లాక్ బస్టర్ హిట్ గా మూవీ నిలుస్తుందని అంచనా వేస్తున్నారు. సినిమా అప్డేట్స్ కోసం కూడా ఈగర్ గా ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. అందులో ముఖ్యంగా టైటిల్ కోసం. ఎందుకంటే డ్రాగన్ అనే పేరును మేకర్స్ ఫిక్స్ చేశారని ఇప్పటికే అంతా ఫిక్స్ అయ్యారు. తొలుత సినీ వర్గాల్లో టాక్ వినిపించినా.. ఆ తర్వాత ఓ కార్యక్రమంలో రాజమౌళి డ్రాగన్ పేరు చెబుతూనే మూవీ కోసం మాట్లాడారు. దీంతో అంతా అదే ఫిక్స్ అయిందని కంప్లీట్ గా డిసైడ్ అయిపోయారు. దానికి తోడు టైటిల్ పవర్ ఫుల్ గా ఉండడంతో.. ఆడియన్స్ అందరినీ ఆకట్టుకుంది. మంచి బజ్ కూడా క్రియేట్ చేసింది. కానీ ఇప్పుడు డ్రాగన్ టైటిల్ ఫిక్స్ చేయలేదని ఆ నిర్మాత రవిశంకర్ తెలిపారు. చాలా పేర్లు తమ పరిశీలనలో ఉన్నాయని, తాము పరిశీలిస్తున్న కొన్ని టైటిల్స్ లో డ్రాగన్ ఒకటి మాత్రమే అని ఆయన వెల్లడించారు. మరికొద్ది రోజుల్లో ఓ ఈవెంట్ ను నిర్వహించి టైటిల్ ను రివీల్ చేస్తామని తెలిపారు. దీంతో ఇప్పుడు తారక్- నీల్ మూవీ టైటిల్ డ్రాగన్ ఫిక్స్ కాకపోవడంతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ కాస్త డిస్సపాయింట్ అవుతున్నారు. అయితే కొత్త టైటిల్ ఏంటో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు ఆగాల్సిందే. ఇప్పుడు ఎలాంటి పవర్ ఫుల్ టైటిల్ ను పెడుతున్నారో మేకర్స్ కే తెలియాలి. ముఖ్యంగా ఇప్పుడు డ్రాగన్ కాకుండా వేరే పేరు ఫిక్స్ చేస్తే.. ఆడియన్స్ లో అంతే రేంజ్ లో హీట్ క్రియేట్ అవుతుందో లేదో చూడాలి.

# తలైవాతో 'న్యాచురల్ బ్యూటీ'.. ఆమె ఒప్పుకుందంటే..

సూపర్ స్టార్ రజినీకాంత్ స్పీడ్ చూస్తుంటే కుర్ర హీరోలు కూడా ఆశ్చర్యపోవాల్సిందే. కూలీ, జైలర్ 2 సినిమాలు లైన్లో ఉండగానే మరో భారీ సినిమాను పట్టాలెక్కిస్తున్నారు. అయితే ఈసారి రజినీ సినిమా అనగానే డైరెక్టర్ ఎవరు అనే దానికంటే, అందులో నటిస్తున్న ఒక నటి పేరు ఇప్పుడు ఇండస్ట్రీలో మార్మోగిపోతోంది. ఆమె ఎంట్రీతో ఈ ప్రాజెక్ట్ వేల్యూ అమాంతం పెరిగిపోయింది. కేవలం గ్లామర్ కోసం కాకుండా, నటనకు ఆస్కారం ఉంటే తప్ప ఒకే చెప్పని ఆ భామ, తలైవా సినిమాకు సై అనడం ఇప్పుడు హాట్ టాపిక్. %ూశ్రీంశీ =ముఎ% - ఫ్రీగా 'రాజు వెడ్స్ రాంబాయి' టికెట్స్.. మేకర్స్ సూపర్ ప్లాన్! సాధారణంగా స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్లకు పెద్దగా ప్రాధాన్యత ఉండదు. అందుకే మన 'న్యాచురల్ బ్యూటీ' సాయి పల్లవి పెద్ద హీరోల సినిమాలను చాలాసార్లు సున్నితంగా తిరస్కరించారు. గతంలో ఒక పెద్ద హీరో ఆఫర్ ను కూడా ఆమె వద్దన్న విషయం తెలిసిందే. అలాంటిది ఇప్పుడు రజినీకాంత్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందంటే.. అందులో కంటెంట్ ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. అసలు విషయానికొస్తే.. రజినీకాంత్ 173వ సినిమాకు 'పార్కింగ్' సినిమాతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న రామ్‌కుమార్ బాలకృష్ణన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పుడు అఫీషియల్ గా కన్ఫర్మ్ అయిన విషయం ఏంటంటే.. ఈ క్రేజీ ప్రాజెక్ట్ లో సాయి పల్లవి ఒక కీలక పాత్రలో నటించబోతోంది. చాలా కాలం తర్వాత ఒక బిగ్ స్టార్ సినిమాలో ఆమె కనిపించబోతుండటం విశేషం. ఆమెతో పాటు వెర్సటైల్ యాక్టర్ కదిర్ కూడా ఈ సినిమాలో భాగం కానున్నాడు. పవర్ స్టార్ తో 'విక్రమ్' లాంటి బొమ్మ పడితే..? ఈ సినిమా కథపై కూడా ఇండస్ట్రీలో ఒక క్లారిటీ వచ్చింది. గతంలో డైరెక్టర్ శింబుకు చెప్పిన కథతోనే రజినీతో తీస్తున్నారని రూమర్స్ వచ్చాయి. కానీ అది నిజం కాదని, తలైవా ఇమేజ్ కు తగ్గట్టుగా ఇది పూర్తిగా కొత్త కథ అని తెలిసింది. ఇక ఈ సినిమాకు మ్యూజికల్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. రజినీ అనిరుధ్ కాంబో అంటే బాక్సాఫీస్ షేక్ అవ్వాల్సిందే. సాయి పల్లవి ఈ ప్రాజెక్ట్ ఒప్పుకుందంటే, కచ్చితంగా ఆమె పాత్రకు కథలో ఎంతో బలం ఉండి ఉంటుంది. కేవలం పాటలు, డ్యాన్సుల కోసమే అయితే ఆమె ఎప్పుడో స్టార్ హీరోల పక్కన కమర్షియల్ సినిమాలు చేసేది. కానీ కంటెంట్ ను బలంగా నమ్మే ఆమె, రజినీ సినిమాలో ఉందంటే.. దర్శకుడు రామ్‌కుమార్ ఏదో కొత్త మ్యాజిక్ ప్లాన్ చేశాడని, ఆమె పాత్ర చాలా పవర్ ఫుల్ గా ఉంటుందని ఫ్యాన్స్ ఫిక్స్ అవుతున్నారు. మొత్తానికి 'తలైవా 173' ఇప్పుడు సౌత్ ఇండియాలోనే మోస్ట్ హైప్డ్ ప్రాజెక్ట్ గా మారింది. ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా మొదలైపోయాయి. ఒకవైపు రజినీ మాస్, మరోవైపు సాయి పల్లవి క్లాస్ పెర్ఫార్మెన్స్, దానికి అనిరుధ్ బీట్స్.. ఈ కాంబినేషన్ ఊహించుకుంటేనే గూస్ బంప్స్ వస్తున్నాయి. మరి సాయి

# ఫ్రీగా 'రాజు వెడ్స్ రాంబాయి' టికెట్స్..

**మేకర్స్ సూపర్ ప్లాన్! చిన్న సినిమాగా విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి మూవీ పెద్ద విజయం సాధించిన విషయం తెలిసిందే.**




చిన్న సినిమాగా విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి మూవీ పెద్ద విజయం సాధించిన విషయం తెలిసిందే. కంప్లీట్ లవ్ స్టోరీతో రూపొందిన ఆ సినిమా.. అందరినీ ఆకట్టుకుని దూసుకుపోతోంది. రిలీజ్ అయిన అన్ని సెంటర్స్ లో మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. బాక్సాఫీస్ వద్ద సాలిడ్ వసూళ్లు రాబడుతూ అదరగొడుతుందని చెప్పాలి. ఇప్పటికే రూ.10 కోట్లకు పైగా వసూళ్లు రాగా.. ఆడియన్స్ కు సినిమా మరింత చేరువయ్యేలా మేకర్స్ సూపర్ ప్లాన్ తో సిద్ధమయ్యారు. సినిమాను ఉచితంగా చూసే అవకాశాన్ని కల్పించారు. ఆంధ్రప్రదేశ్ లోని కొన్ని థియేటర్స్ లో సినిమాను ఫ్రీగా చూసేలా ఛాన్స్ ఇస్తున్నారు. అయితే ఆ అవకాశం మహిళలకు మాత్రమే ఇవ్వడం విశేషం. తలైవాతో 'న్యాచురల్ బ్యూటీ'.. ఆమె ఒప్పుకుందంటే.. అందుకు సంబంధించిన పూర్తి వివరాలు సోషల్ మీడియాలో వెల్లడించారు మేకర్స్. ఆంధ్రప్రదేశ్, సీడెడ్ ప్రాంతాల్లో ఎంపిక చేసిన కొన్ని ఫేమస్ థియేటర్లలో సినిమా ఫ్రీగా చూసే అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు. థియేటర్స్ వద్దకు వెళ్లి మహిళలు ఉచితంగా టికెట్లు తీసుకోవాలని కోరారు. నవంబర్ 27 వరకు మహిళలకు ఉచిత టికెట్ ఆఫర్ ఉంటుందని తెలిపారు. అయితే టికెట్స్ ఉచితంగా లభించే థియేటర్ల వివరాలు ఇవే! విశాఖపట్నం- శ్రీ కన్య విశాఖపట్నం- జగదాంబ పవర్ స్టార్ తో 'విక్రమ్' లాంటి బొమ్మ పడితే..? విజయనగరం- కృష్ణ శ్రీకాకుళం- సూర్య మహల్ రాజమండ్రి- ఊర్వశి కాంప్లెక్స్ కాకినాడ- పద్మ ప్రియ కాంప్లెక్స్ ఏలూరు- అంబికా కాంప్లెక్స్ తణుకు- శ్రీ వెంకటేశ్వర విజయవాడ- స్వర్ణ కాంప్లెక్స్ మచిలీపట్నం- సిరి కృష్ణ గుంటూరు- బాలీవుడ్ ఒంగోలు- గోపి నెల్లూరు- సిరి మల్టీప్లెక్స్ కావలి- లత (రెండు షోలు) కావలి- మానస (రెండు షోలు) చిత్తూరు- గురునాథ్ తిరుపతి- జయశ్యామ్ నంద్యాల- నిధి కర్నూలు- ఆనంద్ కడప- రవి రాయచోటి- సాయి అనంతపురం- ఎస్వీ సినీ మ్యాక్స్ %ూశ్రీంశీ =ముఎ% - ఆ ద్వయానికి ఛాన్స్ ఇచ్చింది రామ్! హిందూపురం- గురునాథ్ ఇక సినిమా విషయానికొస్తే.. అఖిల్ రాజ్, తేజస్వి ప్రధాన పాత్రల్లో నటించారు. శివాజీ రాజా, చైతు జొన్నలగడ్డ, అనిత చౌదరి కీలక పాత్రలు పోషించారు. సాయిలు కంభంపాటి దర్శకత్వం వహించారు. డెబ్యూ మూవీతోనే అందరినీ అలరించారు. తన మేకింగ్ తో మెప్పించారు. నాగేశ్వర్ పూజారి సమర్పణలో ఈటీవీ విన్ ఒరిజినల్స్, దోలాముఖి సబాల్టర్న్ ఫిల్మ్స్, మాన్సూన్ టేల్స్ బ్యానర్లపై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మించారు. వాజిద్ సినిమాటోగ్రాఫర్ గా వర్క్ చేయగా, నరేష్ అడపా ఎడిటింగ్, ప్రదీప్ జి సౌండ్ డిజైన్, దేవి కృష్ణ కడియాల డాల్బీ అట్మోస్ మిక్సింగ్ బాధ్యతలు చేపట్టారు.

# అఖండ 2.. హైప్ ఎక్కించే పనుల్లో థమన్..!

**తెర మీద బాలయ్య భారీ ఎలివేషన్స్ కు థమన్ మ్యూజిక్ విధ్వంసం ఫ్యాన్స్ కి గూస్ బంప్స్ అందిస్తుంది.**



బాలకృష్ణ సినిమాలకు థమన్ మ్యూజిక్ అది రిపీటెడ్ గా కొనసాగుతుంది. తెర మీద బాలయ్య భారీ ఎలివేషన్స్ కు థమన్ మ్యూజిక్ విధ్వంసం ఫ్యాన్స్ కి గూస్ బంప్స్ అందిస్తుంది. ఈమధ్య కాలంలో బాలయ్య చేస్తున్న ప్రతి సినిమాకు థమనే మ్యూజిక్ ఇవ్వడం అది కూడా ది బెస్ట్ ఇవ్వడం లాంటివి జరుగుతున్నాయి. ఐతే అఖండ సినిమాతో ఈ ఇద్దరి కాంబినేషన్ కి ఒక క్రేజ్ ఏర్పడింది. ఆ సినిమాలో బిజిఎం కి ఏకంగా స్పీకర్లు బ్లాస్ట్ అయ్యాయని ఫ్యాన్స్ తెగ సంతోషపడ్డారు. తలైవాతో 'న్యాచురల్ బ్యూటీ'.. ఆమె ఒప్పుకుందంటే.. థమన్ లీక్స్ ఫ్యాన్స్ కి ఫీస్ట్.. మేకర్స్ సూపర్ ప్లాన్! అఘోరాగా బాలయ్య పూనకాలు.. బాలకృష్ణ అఖండ 2 సినిమాలో సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తుంది. బాలయ్య డ్యుయల్ రోల్ తో మరోసారి ఫ్యాన్స్ కి పూనకాలు తెప్పించబోతున్నాడు. ముఖ్యంగా అఘోరాగా బాలయ్య చేసే బీభత్సం ఒక రేంజ్ లో ఉండబోతుందని తెలుస్తుంది. బాలకృష్ణ సినిమా అంటే చాలు థమన్ కూడా ఊగిపోయే రేంజ్ లో మ్యూజిక్ ఇవ్వడం అలవాటు చేసుకున్నాడు. అఖండ 2 ఇంటర్వెల్ గురించి ఏం హైప్ రా బాబు అంటూ థమన్ చేసిన ఎక్స్ లో కామెంట్ నందమూరి ఫ్యాన్స్ కి సూపర్ హై ఇచ్చింది. మరి సినిమాపై థమన్ ఎక్కిస్తున్న ఈ హైప్ అంతా డబుల్ జోష్ ఇచ్చేలా సినిమా ఉంటుందేమో చూడాలి. బాలయ్య బాబు అఖండ 2 తర్వాత తన 111వ సినిమాను గోపీచంద్ మలినేని డైరెక్షన్ లో చేస్తున్నాడు. ఈ సినిమా కూడా పాన్ ఇండియా రిలీజ్ ఉంటుందని తెలుస్తుంది.

# ధనుష్‌తో 'అమరన్' రిపీట్...!



గత ఏడాది కోలీవుడ్ నుంచి వచ్చిన 'అమరన్' సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆర్మీ మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన అమరన్ సినిమాను కమల్ హాసన్ నిర్మించాడు. ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించాడు. ఒక బయోపిక్ ను అది కూడా ఒక ఆర్మీ ఆఫీసర్ బయో పిక్ ను ఇంత చక్కగా, కమర్షియల్ ఎలిమెంట్స్ మరీ ఎక్కువ కాకుండా నేచురల్‌గా తీశాడు అంటూ దర్శకుడిపై ప్రశంసలు కురిపించారు. కేవలం తమిళ్, తెలుగు భాషల్లోనూ కాకుండా అమరన్ సినిమా అన్ని భాషల్లోనూ మంచి విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో దర్శకుడు రాజ్ కుమార్ పెరియ సామి కి వరుస ఆఫర్లు వచ్చినట్లు తమిళ మీడియాలో కథనాలు వచ్చాయి. కానీ ఆయన మాత్రం ఆచితూచి తన తదుపరి సినిమా విషయంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. %ూశ్రీంశీ =ముఎ% - తలైవాతో 'న్యాచురల్ బ్యూటీ'.. ఆమె ఒప్పుకుందంటే.. సాయి పల్లవి హీరోయిన్‌గా.. 2017లో రంగూన్ సినిమాను తీసిన రాజ్ కుమార్ పెరియసామి దాదాపు ఏడు ఏళ్ల గ్యాప్ తర్వాత 'అమరన్' సినిమాతో వచ్చాడు. తదుపరి సినిమా వెంటనే ఉంటుందని అనుకున్నప్పటికి ఆలస్యం అయింది. అమరన్ సినిమా వచ్చి ఏడాది దాటింది. అయినా ఇప్పటి వరకు ఈ దర్శకుడు కొత్త సినిమాను ప్రకటించలేదు. ఎట్టకేలకు ఈయనకు ధనుష్ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించిందనే వార్తలు వస్తున్నాయి. ధనుష్ హీరోగా రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో ఒక సినిమాకు ఏర్పాట్లు జరుగుతున్నట్లుగా గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా ఈ సినిమాలో హీరోయిన్‌గా సాయి పల్లవిని ఎంపిక చేశారని తెలుస్తోంది. అమరన్ సినిమా కోసం రాజ్ కుమార్ పెరియసామి, సాయి పల్లవి కలిసి వర్క్ చేసిన విషయం తెల్సిందే. అందుకే వీరిద్దరిది హిట్ పెయిర్‌గా ఇప్పటికే మంచి పేరు దక్కిన విషయం తెల్సిందే. ఫ్రీగా 'రాజు వెడ్స్ రాంబాయి' టికెట్స్.. మేకర్స్ సూపర్ ప్లాన్! ధనుష్ హీరోగా రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో... అమరన్ సినిమా హిట్ నేపథ్యంలో ఆ కాంబో రిపీట్ కాబోతున్న నేపథ్యంలో సహజంగానే అంచనాలు భారీగా ఉంటాయి. పైగా అమరన్ కాంబోతో హీరో ధనుష్ కలిస్తే మరింత గొప్పగా సినిమా ఉంటుంది అనేది సినీ విశ్లేషకుల అభిప్రాయం. విభిన్న చిత్రాలను తీస్తున్న దర్శకుడు రాజ్ కుమార్ మరోసారి ధనుష్ కోసం ఏకంగా ఏడాది పాటు వెయిట్ చేసి మరీ ఒక మంచి కథను రెడీ చేసినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. త్వరలోనే సినిమాను అధికారికంగా ప్రకటించి, వచ్చే ఏడాది ఆరంభంలోనే షూటింగ్ ప్రారంభించే విధంగా ప్లాన్ చేస్తున్నట్లుగా కోలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ధనుష్ ఉన్న బిజీ షెడ్యూల్ కారణంగా ఈ సినిమా కాస్త ఆలస్యం అయ్యే అవకాశాలు లేకపోలేదు అని ఇండస్ట్రీ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పవర్ స్టార్ తో 'విక్రమ్' లాంటి బొమ్మ పడితే..? మరోసారి రౌడీ బేబీ సాంగ్ కావాలి ఒక వైపు అమరన్ సినిమా కోసం రాజ్ కుమార్, సాయి పల్లవి కలిసి వర్క్ చేయగా, మరో వైపు మారి 2 సినిమా కోసం ధనుష్ తో కలిసి సాయి పల్లవి వర్క్ చేసిన విషయం తెల్సిందే. మారి 2 సినిమా ఫలితంతో సంబంధం లేకుండా ఆ సినిమాలోని రౌడీ బేబీ పాట ఏ స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకుందో తెలిసిందే. 2018లో వచ్చిన ఆ సినిమాలోని పాట ఇప్పటికీ యూట్యూబ్‌తో పాటు అన్ని చోట్ల మారుమ్రోగుతూనే ఉంది. ఆ పాటలో సాయి పల్లవి డాన్స్, ధనుష్ లుక్, అన్ని కూడా భలే సెట్ కావడంతో పాట సూపర్ హిట్ అయింది. ఇప్పుడు అలాంటిదే మరోటి పాట పడితే బాగుంటుందని అభిమానులు కోరుకుంటున్నారు. మరి దర్శకుడు రాజ్ కుమార్ పెరియాసామి ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడు అనేది చూడాలి. ధనుష్ నేడు తేరే ఇష్క్ మే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. మరిన్ని సినిమాలు ఆయన నుంచి రాబోతున్నాయి. 2026 చివరి వరకు రాజ్ కుమార్ దర్శకత్వంలో ధనుష్, సాయి పల్లవిల మూవీ పూర్తి అయ్యి ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.



# పవర్ స్టార్ తో 'విక్రమ్' లాంటి బొమ్మ పడితే..?

**ఇంతకీ ఆ స్టార్ ఎవరంటే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. ఉస్తాద్ భగత్ సింగ్ తర్వాత పవన్ కళ్యాణ్ అసలైతే డైరెక్టర్ సురేందర్ రెడ్డితో ఒక సినిమా చేయాల్సి ఉంది.**



కూలీ ముందు వరకు లోకేష్ కనకరాజ్ ని ఒక రేంజ్ లో ఎలివేషన్స్ ఇస్తూ వచ్చిన కోలీవుడ్ మీడియా ఆ సినిమా ఆశించిన స్థాయిలో లేకపోవడంతో డిజప్పాయింట్ అయ్యారు. ఈ క్రమంలో లోకేష్ నెక్స్ట్ ఎవరితో చేస్తున్నాడన్న డిస్కషన్ పై కూడా రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. లోకేష్ కనకరాజ్ నెక్స్ట్ సినిమాకు ఛాన్స్ ఇచ్చే స్టార్ హీరో లేడంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఐతే ఈలోగా తమిళ్ నుంచి కాదు తెలుగు నుంచి ఒక స్టార్ హీరో లోకేష్ కనకరాజ్ కు ఛాన్స్ ఇస్తున్నాడన్న న్యూస్ వచ్చింది. తలైవాతో 'న్యాచురల్ బ్యూటీ'.. ఆమె ఒప్పుకుందంటే.. లోకేష్ కనకరాజ్ తో పవన్ కళ్యాణ్ సినిమా.. ఇంతకీ ఆ స్టార్ ఎవరంటే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. ఉస్తాద్ భగత్ సింగ్ తర్వాత పవన్ కళ్యాణ్ అసలైతే డైరెక్టర్ సురేందర్ రెడ్డితో ఒక సినిమా చేయాల్సి ఉంది. ఎస్.ఆర్.టి ఎంటర్టైన్మెంట్స్ ఆ మూవీ నిర్మిస్తారని తెలుస్తుంది. ఐతే ఆ ప్రాజెక్ట్ ఏమో కానీ లోకేష్ కనకరాజ్ తో పవన్ కళ్యాణ్ సినిమా అంటూ ఒక ప్రచారం జరుగుతుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ పవన్ కళ్యాణ్, లోకేష్ కాంబో సినిమాకు ప్రయత్నాలు చేస్తున్నారట. ఫ్రీగా 'రాజు వెడ్స్ రాంబాయి' టికెట్స్.. మేకర్స్ సూపర్ ప్లాన్! లోకేష్ చెప్పిన కథ నచ్చడంతో కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ ప్రొసీడ్ అవ్వమని అన్నారట. ఇక పవర్ స్టార్ కి వినిపించడం ఆయన నుంచి గ్రీన్ సిగ్నల్ తీసుకోవడం ఒక్కటే మిగిలింది. పాలిటిక్స్, సినిమాలు రెండిటినీ బ్యాలెన్స్ చేస్తూ పవన్ కళ్యాణ్ బిజీ బిజీగా ఉంటున్నారు. ఉస్తాద్ తర్వాత స్టార్ డైరెక్టర్ తోనే పవన్ సినిమా ఉంటుందని తెలుస్తుండగా అది లోకేష్ కనకరాజ్ తోనే అని కొందరు అంటున్నారు. ఎన్టీఆర్, చరణ్ తో కూడా ఛాన్స్.. లోకేష్ అంతకుముందు ప్రభాస్ తో సినిమా చేయడం ఇంట్రెస్ట్ గా ఉందని అన్నాడు. అంతేకాదు ఎన్టీఆర్, చరణ్ తో కూడా ఛాన్స్ వస్తే సినిమా చేస్తా అన్నాడు. ఐతే ఇప్పుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సినిమాకు రెడీ అవుతున్నాడట. పవన్ కళ్యాణ్, లోకేష్ ఈ కాంబినేషన్ కుదిరితే మాత్రం తప్పకుండా ఫ్యాన్స్ కి మరో విక్రం లాంటి సినిమా ఎక్స్ పెక్ట్ చేస్తారని చెప్పొచ్చు. ఆ ద్వయానికి ఛాన్స్ ఇచ్చింది రామ్! సుజీత్ ఓజీతో పవర్ స్టార్ ఫ్యాన్స్ సూపర్ హ్యాపీగా ఉండగా లోకేష్ కి పవర్ స్టార్ ఛాన్స్ ఇస్తే మరో విక్రం సినిమా ఈసారి దానికి మించి సినిమా చేసే ప్లాన్ ఉంటుందని అంటున్నారు. మరి నిజంగానే ఈ కాంబో సెట్ అవుతుందా లేదా అన్నది చూడాలి. కూలీ తర్వాత అమీర్ ఖాన్ తో సినిమా చేయాల్సిన లోకేష్ ఆ ప్రాజెక్ట్ క్యాన్సిల్ అవ్వడంతో నెక్స్ట్ సినిమా హీరో వేటలో ఉన్నాడు. ఇక మరోపక్క అతను లీడ్ రోల్ లో ఒక సినిమా చేస్తున్నాడు లోకేష్. ఆ సినిమా షూటింగ్ పూర్తయ్యాక తన డైరెక్షన్ లో సినిమా మొదలు పెట్టే ఛాన్స్ ఉందని తెలుస్తుంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com